వారాంతపు పత్రిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం · fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 356 పేజీలు: 8+16 వెల: 6.50

హత్యనిజమే! మృతదేహం ఏమైంది? మిస్టరీ వీడని కేసు 3

కోర్బా గ్యాంగ్‌రేప్ కేసులో ఐదుగురికి మరణ శిక్ష 5

# రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ



## తెలంగాణ పసుపునకు జిఐ ట్యాగ్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతంలో పండే పసుపునకు జీఐ ట్యాగ్ (భౌగోళిక గుర్తింపు) రానున్నది. దశాబ్దాలుగా ఈ ప్రాంత రైతులు ప్రధాన పంటగా పసుపును సాగు చేస్తున్నారు. విశిష్టత కలిగిన ఈ పసుపు రకానికి జీఐ ట్యాగ్ కోసం జాతీయ వ్యవసాయ, గ్రామీణాభి వృద్ధి బ్యాంక్ (నాబార్డు) సహకారంతో శాస్త్రవేత్తలు పసుపు పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ప్రాంతంలోని వాతావరణ >>2

### అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.1,78,950 కోట్లు రాక

### దావోస్‌లో సిఎం రేవంత్ జరిపిన చర్చలతో రాష్ట్రానికి భారీ ప్రాజెక్టులు

### కొత్త ఒప్పందాలతో 49,500 ఉద్యోగాలు

### 20 సంస్థలతో ఎంఒయులు కుదుర్చుకున్న ప్రభుత్వం

### రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే సరికొత్త రికార్డు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటివరకు రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లకు మించి పెట్టుబడులు రావటం విశేషం. దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్ లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన >>2




అమేజాన్ వెబ్ సర్వీస్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ మైకేల్ పంచ్‌తో భేటీ అయిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

### అమెజాన్ నుంచి అనూహ్యంగా రూ. 60 వేల కోట్ల పెట్టుబడులు 7

## హైదరాబాద్‌లో విప్రో, ఇన్ఫోసిస్ విస్తరణ

### వేలల్లో కొత్త ఉద్యోగాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి23:** విప్రో కంపెనీ హైదరాబాద్లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లి లో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ తో సమావేశమయ్యారు. అనంతరం ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఐటీరంగం వృద్ధిలో విప్రో కీలక భాగస్వామి. విప్రో క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత >>2



గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులతో జూమ్ మీటింగ్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## 26 నుంచే రేషన్ కార్డుల జారీ

### ప్రజలు తినలేని దొడ్డుబియ్యానికి యేటా ఏడు వేల కోట్లు ఖర్చు చేసిన గత ప్రభుత్వం: మంత్రి ఉత్తమ్

**హైదరబాద్,జనవరి 23,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రేషన్ బియ్యానికి ఏటా 7 వేలు కోట్ల రూపాయలు వ్యయం చేసి పేదలకు దొడ్డుబియ్యం సరఫరా చేయడంతో ఎవరు వాటిని తినకపోయేవారని రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేవారు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు బయట అమ్ముకునేవారని ఇక నాణ్యత కలిగిన బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ప్రజా ప్రతిని ధులు, అధికారులతో గురువారంనీటి పారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ జూమ్ సమావేశం ఏర్పాటు చేశారు. రేషన్‌కార్డుల ప్రక్రియ అర్హులైన వారికి అందరికి అందజేస్తాం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామాలలో గ్రామ సభలు, రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ అంశాలపై జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న ఉన్నతాధికారులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యే లు, ఎంపీలను అడిగితెలుసుకున్నారు. రేషన్ కార్డులు దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుంది ఆయనతెలిపారు. సోసియా ఎకనమిక్ సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వ కార్యాలయాలలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులను గుర్తించడం జరిగింది. గత పదేళ్లుగా బి.ఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డు >>2

## మరో వైరస్ ముప్పు!

### జంతువులనుంచి మనుషులకు సోకుతున్న బర్డ్‌ఫ్లూ

### హెచ్ 5 ఎన్1గా గుర్తింపు




**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రపంచాన్ని ఏటికేడాది భిన్నరకాల వైరసలు వెంటాడుతున్నాయి. కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నామనుకుంటే అంతర్జాతీయంగా ఇప్పటికీ హెచ్ఎంపివి వైరస్ వెంటాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు పెరిగినవేళ జనవరినుంచి ఈ వైరస్ కొంతమేర తగ్గిందనేఅందరూ భావించారు. వైరస్‌నుంచి బయటపడేలోపే మరోవైరస్ వస్తోంది అనేక దేశాల్లో హెచ్5ఎన్1 కేసులు పెరుగుతున్నాయని ఆందోళనలు వ్యక్తం అవుతునానయి. హెచ్ంపివితోప్రపంచం భయపడుతుంటే మరోవైరస్ హెచ్ఒఎన్1 వైరస్‌జాతుల్లో తొమ్మిదికంటే ఎక్కువ ఉత్పరివర్తనాలున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొత్తవేరియంట్లు వైరస్ వ్యాప్తిచేయడంతోపాటు కొత్తసమస్యలను పెంచే అవకాశంఉందని నిపుణుల అంచనా. బర్డ్‌ఫ్లూకారణంగా అమెరికాలో ఈనెలలో >>2



## ఇక రీజనల్ రింగ్‌రైలు!

### రైల్వే బోర్డుకు జూన్‌లోగా డిపిఆర్ సమర్పణ

### రూ.14వేల కోట్లతో ప్రాథమిక అంచనావ్యయాలు

### దక్షిణ భాగం ట్రిపుల్‌ఆర్ ఖరారుకాగానే లైడార్‌తో సిద్ధం చేయనున్న అలైన్‌మెంట్

**హైదరాబాద్,జనవరి 23,ప్రభాతవార్త:** తెలంగాణ గేమ్‌చేంజర్ ట్రిపుల్ ఆర్ రోడ్డును ఆనుకొని రీజినల్ రింగ్‌రైలు మార్గం నిర్మించేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నది. రీజినల్‌రింగ్ రోడ్డు అవతలి వైపు రెండు నుంచి నాలుగు కి.మిదూరం నుంచి ఈ రైలు మార్గం నిర్మించేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుతం నిర్మిస్తున్న రీజినల్ రింగ్‌రోడ్డు ఆరు ప్రదేశాలలలో రైల్వేమార్గలను క్రాస్‌చేస్తున్నది. రీజినల్‌రింగ్‌రోడ్డు వెంట రైల్వేలైన్ వేయడంతో ఆరు మార్గలను అనుసంధానం చేయడానికి మార్గం సుగమం అవడమేకాకుండా హైదరాబాద్‌ను తాకుండా సరుకులు రవాణా చేసే గూడ్స్ బండ్లు బెంగూళూరు, మద్రాస్, డిల్లీ, ముంబాయి, విశాఖపట్టణం, భువనేశ్వర్‌కు నేరుగా వెళ్ళడానికి వీలుకల్పించడా నికి వీలవుతోంది. రీజినల్ రింగ్ రోడ్‌తోపాటే రైల్వేలైను నిర్మాణం ప్రతిపాదన పురుడుపోసుకున్నది. రీజినల్‌రింగ్‌తో రైలు మార్గం నిర్మాణం ఆలోచనను ఎందుకో ఏమో కానీ మధ్యలో అటుకెక్కించారు. రీజినల్‌రైలు ఆలోచన ఇక ఉట్టిమాటే అని భావించారు. రైల్వేశాఖ ఆర్ఆర్ఆర్ వెంట హైదరాబాద్‌కు 70కి.మిదూరం నుంచి కొత్తరైలు మార్గం ఏర్పాటుకు తుది మార్గనిర్ధేశనం సర్వే పూర్తి చేసేందుకు రైల్వేశాఖ సమగ్ర నివేదిక తయారించడానికి పూనుకోవడంతో మళ్ళీఆశలు చిగురిస్తున్నాయి. జూన్‌లోగా డిపిఆర్‌ను ఖరారుచేసి పార్లమెంట్ రైల్వేస్థాయి సంఘం ముందు ఉంచడానికి రైల్వేబోర్డుకు నివేదించే ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్రాజెక్టుకు రూ.14వేల కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. రీజినల్‌రింగ్‌రోడు ప్రస్తుతం వలిగొండ వద్ద గుంటూరు-సికిందరాబాద్ రైల్వేలైన్‌ను, వంగపల్లి వద్ద వరంగల్ -సికిందరాబాద్ లైనును, గజ్వేల్ వద్ద సిద్దిపేట-సికిందరాబాద్ ట్రాక్‌ను, గుల్లగూడ వద్ద తాండూరు-సికిందరాబాద్ రైల్‌మార్గంను, మాసాయిపేట వద్ద నిజామాబాద్-సికిందరాబాద్‌రైలు మార్గంను, బాలానగర్ వదనద కాచిగూడ- మహబూబ్‌నగర్‌లైను తాకుతూ పోతుంది. ఈ రైల్వే ట్రాక్స్ వద్ద ఆర్ఓబి నిర్మాణం చేయబోతున్నారు. ఆరు ఇంటర్ చేంజ్ ఆర్‌వోఆర్ వంతెనలతోపాటు నదులపై ఐదు వంతెనలు, రోడ్లను కాలువలను దాటేందుకు 407 చిన్నవంతెనలు నిర్మించాల్సి ఉంటుందని అధికారులు నిర్ధారించారు. రైల్వే రోడ్డు నిర్మాణం కోసం పెట్టిన పెట్టుబడి ఖర్చులు పోను పదిశాతం ఆదాయం సృష్టించే ఈ మార్గం ఉంటేనే రూపకల్పనచేయడానికి వీలవుతుందని భావిస్తున్నారు. తొలి ఇంజనీరింగ్ అండ్ ట్రాఫిక్ సర్వే ఫలితాలు రేటాఫ్ రిటర్న్‌పదిశాతంపైగా ఉంటుందని ఫలితాలు రావడంతో డిటైల్డ్ ట్రాఫిక్ సర్వే నిర్వహించడానికి సన్నాహాలు చేయబోతున్నారు. అందులో కూడా తొలి అంచనాకు అనుగుణంగా >>2

## భారీ వరదలతో 2022లోనే దెబ్బతిన్న సుందిళ్ల బ్యారేజి

### ఘోష్ విచారణలో ఒప్పుకున్న నవయుగ డైరెక్టర్ రమేష్

**హైదరబాద్, జనవరి 23,ప్రభాతవార్త:** సుందిళ్ళ బ్యారేజి 2022లో సంభవించిన భారీ వరదల కారణంగానే దెబ్బతిన్నదని బ్యారేజి నిర్మాణ కాంట్రాక్టు సంస్థ డైరెక్టర్ రమేష్ వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నిధుల అవకతవకలపై గురువారం పిసిఘోష్ విచారణకు కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు హాజరైనారు. మొత్తం నలుగురు ప్రతినిధులు హాజరుకాగా, వారు గతంలో ఇచ్చిన అఫిడవిట్ ఆధారంగా క్రాస్‌ఎగ్జామినేషన్ జస్టిస్‌చేశారు. వాటర్ ఫ్లో షూటింగ్ వెలాసీటిలో ఉన్న పొరపాట్లు డ్యామేజికి కారణం అని వారు తెలిపారు. వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ పొందిన విధానంపై జస్టిస్ వారిని ప్రశ్నించారు. షూటింగ్ వెలాసీటిని తగ్గించామని వారు తెలిపారు. బ్యారేజి నిర్మాణ ప్రణాళికలు రివైజ్‌చేశారా డ్రాయింగ్‌లలో కాంపోనెంట్స్ ఎంపిక వంటి అంశాలపై వారిని జస్టిస్ ప్రశ్నించారు. నలుగురి అఫిడవిట్లు ఒకే విధంగా ఉండటంతో కాపి పేస్ట్‌చేసి ఒకే తరహాలో అందించారని జస్టిస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ కోసం జస్టిస్ వేసిన ప్రశ్నలకు నవయుగ ప్రతినిధులు నేరుగా సమాధానం ఇవ్వకపోవడంతో జస్టిస్‌అసహనం వ్యక్తం చేశారు. విచారణ సమయంలో పలు ప్రశ్నలకు ఒకే తరహా జవాబులు చెప్పారు. సుందిళ్ళ డ్యామేజి ఎప్పుడు >>2



## పాలమూరు ఎత్తిపోతలకు జైపాల్‌రెడ్డి పేరు

### -ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్,జనవరి 23,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పేరును ఎస్.జైపాల్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం జివోనెం1 విడుదల చేశారు. సింగూర్ ప్రాజెక్టు కాలువలకు సిలారపు రాజనర్సింహా పేరుగా నామకరణం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాహుల్ బొజ్జ జివో 2ను జారీచేశారు.

## ప్రొఫెసర్లు లేని వర్సిటీలు!

### కాకతీయ సహా ఏడు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు నిల్

### అసోసియేట్లు సైతం 15 శాతమే

### 11 వర్సిటీలకు 390 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు.. పనిచేస్తున్న వారు 174 మంది

### అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా 30 శాతమే భర్తీ



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెండవ పురాతన విశ్వవిద్యాలయంగా కొనసాగుతున్న కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం ఒక్క ప్రొఫెసర్ కూడా లేరు. 1976లో ఏర్పాటైన యూనివర్సిటీకి 55 మంది ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం ఒక్క ప్రొఫెసర్ కూడా లేరు. అసోసియేట్ ప్రొఫెసర్ల విషయంలోనూ అదే పరిస్థితి నెలకొంది. వర్సిటీకి 96 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు మంజూరు చేయగా.. ఇప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే కొనసాగుతుండగా.. మిగిలిన 94 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న కేయూలోనే కాకుండా మరో 6 యూనివర్సిటీల్లో కూడా ఒక్క ప్రొఫెసర్ కూడా లేనిపరిస్థితి ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతోంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 7 యూనివర్సిటీల్లో ఒక్క ప్రొఫెసర్ కూడా లేకుండా కొనసాగుతున్నాయి. కాకతీయ యూనివర్సిటీ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీతోపాటు బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ)లో మంజూరైన ప్రొఫెసర్ పోస్టుల్లో ప్రస్తుతం ఒక్క ప్రొఫెసర్ కూడాలేరు. ప్రొఫెసర్ పోస్టులతో పాటు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు సైతం ఖాళీగానే ఉంటున్నాయి. రాష్ట్రంలోని యూనివర్సిటీలకి మంజూరైన అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల్లో కేవలం 15 శాతం మందే కొనసాగుతుండగా.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల విషయంలో ఇది కాస్త 35 శాతం వరకే ఉంది. రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో 390 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం 174 మంది పనిచేస్తుండగా.. మరో 216 పోస్లులు ఖాళీగా ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 903 మంజూరు కాగా.. వాటిలో కేవలం 120 మంది కొనసాగుతుండగా.. 783 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1524 శాంక్షన్డ్ కాగా అందులో 463 మంది పనిచేస్తుంటే.. మరో 1061 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 2817 పోస్టులు మంజూరు కాగా వాటిలో ప్రస్తుతం మొత్తంగా 757 మంది మాత్రమే కొనసాగుతుండగా.. 2060పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూనివర్సిటీల్లోని అధ్యాపక పోస్టుల నియామకాన్ని కూడా జాబ్ క్యాలెండర్‌లో చేర్చితే బాగుంటుందనే అభిప్రాయం ఉన్నత విద్యా మండలి వ్యక్తం చేస్తోంది. జాబ్ క్యాలెండర్‌లో గనుక చేర్చితే >>2



కొండాపూర్‌లో దగ్ధమవుతున్న మహీంద్రా షోరూం

## మహీంద్రా కార్ల షో రూంలో భారీ అగ్నిప్రమాదం

### షాపు మూసి ఉండడంతో తప్పిన ప్రాణనష్టం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి23:** కొండాపూర్ వివిసి మోటార్స్ మహీంద్రా కార్ల షో రూంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో మహేంద్ర షోరూం లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. రోజు మాదిరిగానే రాత్రి 9 గంటల ప్రాంతంలో ఉద్యోగులు షోరూమ్ ను మూసివేసి వెళ్లగా 9:30 ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. స్థానికుల సమాచారంతో వెంటనే స్పందించిన మాదాపూర్ అగ్రిమాపక శాఖ సిబ్బంది నాలుగు ఫైరింజన్లతో సంఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. మంటలు భారీ ఎత్తున షో రూమ్‌ను చుట్టుపట్టడంతో అధ్యాధునిక బ్రాన్ >>2



గురువారం దావోస్‌లో విప్రో ప్రతినిధులతో సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

# విప్రో, ఇన్ఫోసిస్ విస్తరణ

>> వృద్ధి చెందనుంది. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి.కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేండ్లలో పూర్తవుతుంది. ప్రభుత్వంతో విప్రో చేసుకున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుంది.విప్రో విస్తరణ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం తమకు ఉత్సాహంగా ఉందని ఈ సందర్భంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు విప్రో కంపెనీని ఆహ్వానించారు. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్ లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రణాళికను సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేష్ సంగ్రాజ్కా... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. అనంతరం ఈ ప్రకటన విడుదల చేశారు.ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు మూడేండ్ల లో ఈ నిర్మాణం పూర్తవుతుంది, ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది.ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్ లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంగ్రాజ్కా అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## డిటెన్షన్ కేంద్రాల్లో విదేశీయులెందుకున్నారు?

### వారిని స్వదేశాలకు ఎందుకు పంపించలేదు?

### అసోం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సుప్రీం హెచ్చరిక

**న్యూఢిల్లీ, జనవరి 23:** విదేశీయులను ఎందుకుడిటెన్షన్ కేంద్రాల్లో ఉంచారో కారణాలు తెలియజేయక పోవడం, వారివారి దేశాలకు ఎందుకు పంపించలేకపోయిందో కూడా స్పష్టంచేయలేకపోవడంపై సుప్రీం కోర్టు అస్సాం ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వర్చువల్‌మోడీలో వచ్చే వాయిదాకు విడిగా హాజరుకావాలని ఆదేశించింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన బెంచ్ కేవలంపౌరులకు మాత్రమే కాదని అందరికీ కూడా జీవించే ప్రాథమిక హక్కు ఉంటుందని వారిలో విదేశీయులు కూడా ఉన్నారని బెంచ్ స్పష్టంచేసింది. డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న వారిని వెంటనే వారివారి దేశాలకు పంపించాలనిఆదేశించింది. సుమారు 270 మందికిపైగా డిటెన్షన్ సెంటర్లలో ఉన్నారన్న పిటిషన్‌పై బెంచ్ విచారణచేసింది. ఇందుకోసం ఆరువారాలు గడువు ఇస్తూవెంటనే వివరణ ఇవ్వాలని అఫిడవిట్ దాఖలుచేయాలని ఆదేశించింది. 270మంది విదేశీయులను ట్రాన్సిట్ క్యాంప్‌ల్లో ఎందుకు ఉంచారని వారికోసం తీసుకున్న చర్యలు కూడా వివరించాలనికోరింది. వీరిలో కొందరు పదేళ్లకు మించి కూడా ఈ శిబిరాల్లోనే కొనసాగుతున్నారని అలా ఎందుకు చేయాల్సి వచినచందని ప్రభుత్వాన్ని వివరణ కోరింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనని వారిని ఆదేశానికి ఎందుకు అప్పగించడంలేదని ప్రశ్నించింది.

వివరణ ఇవ్వకపోవడం, చర్యలు తీసుకోకపోవడంపై వర్చువల్‌మోడ్‌లో విచారణఖు హాజరయి వివరణ ఇవ్వాలని టాప్‌కోర్టు సూచించింది. అక్రమ చొరబాటుదారులను వారి దేశాలకు పంపించడం లనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని, మొత్తం అక్రమ వలసదారులు, వారి చిరునామాలు వంటివి విదేశాంగశాఖకు పంపించామని దౌత్యపరమైన మార్గాల్లో వారి చిరునామాలను ధృవీకరించేందుకు విదేశాంగశాఖకు పంపించినట్లు చెప్పారు. అంతకుముందు సుప్రీంకోర్టు అస్సాం న్యాయసేవల అథారిటీని మాటియా ట్రాన్సిట్‌క్యాంప్‌ను సందర్శించి విదేశీయులను కలవాలని ఆరోగ్యకర వాతావరణం ఉందా ఆరోగ్యకరమైన ఆహారం నాణ్యత పాటిస్తున్నదీ లేనిదీ నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## తెలంగాణ పసుపునకు జిఐ ట్యాగ్

>> పరిస్థితులు, భూమి లక్షణాలు, ఇక్కడి పసుపులో ఉండే ప్రత్యేక లక్షణాలు, సాగు చరిత్ర, డాక్యుమెంటరీ ఆధారాలపై వివరాలను సేకరించారు. స్వయంగా పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు, సాగుచేస్తున్న పసుపు రకాల విశిష్టతను రైతులను అడిగి తెలుసుకున్నారు. జీఐ ట్యాగ్ కోసం చెన్నైలోని మేధోసంపత్తి హక్కుల కేంద్రానికి నాలుగు నెలల్లో దరఖాస్తు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్, ప్రధాన పరిశోధకుడు డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఆర్మూర్ పసుపునకు భౌగోళిక గుర్తింపు వస్తే ఎగుమతులు పెరిగి, దేశవ్యాప్తంగా అధిక ధర పలుకుతుందని పేర్కొన్నారు. త్వరలోనే పసుపు డీఎన్ఏ ప్రొఫైలింగ్, నమూనాలను పరిశీలించి అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు.

## మరో వైరస్ ముప్పు!

>> తొలిమరణం నమోదయింది. బర్డ్ ఫ్లూ, ఏవియేషన్ ఇన్‌ఫ్లుయేంజాపేరుతో హెచ్‌ఒఎన్1 వైరస్‌ను పిలుస్తారు. అయితే పక్షులు, జంతువుల్లో ఎక్కువ ఉంటే ఈ వైరస్ మనుషులకు కూడా సోకుతోంది. వైరస్ ఎక్కువగా కోళ్లపక్షలులు ఆవులు ఇతర జంతువులకుసైతం సోకడం ఆందోళన తెస్తోంది. కొన్నేళ్లుగా ఈవైరస్ మనుషులుకూడా సోకుతోంది. కానీ మరణాల రేటు తక్కువగానే ఉందని వైద్యనిపుణులు చెపుతున్నారు. ఇజ్రాయెల్‌లో బర్డ్‌ఫ్లూ కేసులు పెరిగాయిజార్జియాలోనూ అనేక కోళ్లఫామ్‌లలో వైరస్‌ను గుర్తించారు. జార్జియా వ్యవసాయ శాఖ వైరస్‌వ్యాప్తిపై సమాచారం ఇచ్చింది. అందరూ జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించింది. అమెరికాలోకూడా ఇపుడు కొన్ని ప్రాంతాల్లో హెచ్‌ఒఎన్1 కొత్తవేరియంట్ వచ్చినట్లు తెలుస్తోంది. వేగంగా విస్తరించడం, వ్యాప్తిచెందే అవకాశాలున్న ఈవైరస్ కారణంగా పెద్దఎత్తున మరణాలు సంభవించేప్రమాదం లేకపోలేదంటున్నారు. కొవిడ్‌కంటే వందరెట్లు వేగంగా సోకుతుందని ప్రమాదకరమైనదని బర్డ్‌ఫ్లూ కొత్త ఉత్పరివర్తనాలపై ఒక సదస్సులో నిపుణులు ఆందోళన వ్యక్తంచేసి హెచ్చరించారుకూడా. వైరస్‌ప్రపంచ వ్యాప్తంగా అంటువ్యాధి విస్తరించే స్థాయికి చేరుతున్నదన్నారు. పిట్స్‌బర్గ్‌లోని ప్రముఖ బర్‌నడ ఫ్లూ నిపుణుడు డాక్టర్‌సురేష్ కూచిపూడి మాట్లాడుతూ హెచ్5ఎన్1 ప్రస్తుతం మనుషుల్లోకూడా ప్రమాదఘంటికలు మోగిస్తోందన్నారు. టెక్సాస్ బయోమెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని పరిశోధకులు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న బర్డ్‌ఫ్లూ సంక్రమణ ప్రమాదంకారణాలపై పరిశోధనలుచేసారు. బర్డ్‌ఫ్లూ ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమిస్తోందని, ఆందోళనకరమని పరిశోధకులు కూడా హెచ్చరించారు. వైరస్‌లోని వేరియంట్లు మానవకణాల్లోకూడా వేగంగాపెరుగుతాయని గుర్తించారు. గడచిన కొన్ని నెలల్లోపశువులు, పచ్చిపాలలో వైరస్‌ను గుర్తించడం అందరినీ షాక్‌కు గురిచేస్తోంది.

## ఫిబ్రవరి 15 తర్వాత ఎండలు మండుతాయ్: వాతావరణ శాఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** రాష్ట్రంలో రాగల మూడు, నాలుగు రోజుల పాటు పొగమంచు ప్రభావం అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తూర్పు, ఈశాన్య జిల్లాలతో పాటు హైదరాబాద్ పరిసర జిల్లాల్లో పొగమంచు కురుస్తుందని వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. తూర్పు, ఆగ్నేయ గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అన్నారు.ఫిబ్రవరి 15 తర్వాత వేడి తీవ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని చెప్పారు. ఒక్కొక్కప్పుడు చల్లగాలులు, మరొక్కప్పుడు వేడిగాలులు వీస్తాయని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆస్తులు జప్తు చేస్తామని బ్యాంక్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** బిఆర్ఎస్ పార్టీ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బ్యాంకు నోటీసులు జారీ చేసింది,. గతంలో షకీల్ ఎస్‌బిఐకు రూ.19 కోట్లు అప్పు ఉన్నాడు. ఈ అప్పుకు సంబంధించిన బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో ఆ బ్యాంక్ నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసుల్లో రూ.19 కోట్ల బకాయి గడువులోగా చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తామని తెలిపింది. అయితే ఎస్‌బిఐ నోటీసులపై షకీల్ ఇంత వరకు స్పందించలేదు.

## నేడు సిఎం రేవంత్ బృందం దావోస్ నుంచి రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం దావోస్ పర్యటన ముగిసింది. శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు. ఆయన వెంట శ్రీదర్‌బాబు, అధికారులు ఉన్నారు. విదేశీ పర్యటనలో భాగంగా సింగపూర్,దావోస్‌లో పర్యటించారు. కాగా, దావోస్ పర్యటనలో తెలంగాణ బృందం సరికొత్త రికార్డులు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడులు సాధించింది.

## ఇక రీజనల్ రింగ్‌రైలు!

>> ఈ మార్గం లాభదాయకం అయితే ప్రాజెక్టును పట్టాలు ఎక్కించడానికి పూనుకొంటారు. రైల్వేమార్గంను పూర్తిగా విద్యుదీకరణతోనే పూర్తిచేసే అవకాశంఉంది. అంతేకాదు వ్యాపారం వ్యవసాయ పారిశ్రామిక ప్రాంతాలలో గూడ్స్ రైల్‌లో సరుకులు సరఫరాచేసేందుకు వీలుగా సరుకులరవాణా యార్డులు ఒక మెయిన్ లైన రెండు లూప్‌లైన్లు కూడా వేస్తారు. భవిష్యత్ విస్తరణకుఅనుగుణంగా భూసేకరణ చేయాలని నిర్ణయించారు.ఈ మార్గంలో సుమారు 24 నుంచి 27 వరకు రైల్వేస్టేషన్లు కూడా నిర్మించాల్సి వస్తుందని రైల్వేవర్గాల నివేదికలు వెల్లడిస్తున్నాయి. రీజినల్‌రింగ్‌రైలు మార్గం 421కి.మి లోపు ఉంటుందని ఉజ్జాయింపుగా లెక్క కట్టారు. దక్షిణభాగంలో రీజినల్‌రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ ఖరారైతే గానీ ఖచ్చితంగా రైలు మార్గం లైన్ ఎస్టిమేట్ వేసి ఖచ్చితమైన పొడుగు నిర్ధారణకు వీలవుతుంది. రైల్వేలైను కోసం సుమారు వందమీటర్ల లోపు భూమి సేకరణణ చేయాల్సి ఉంటుంది. భూసేకరణ ఖర్చును కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చెరిసగం భరించనున్నాయి. భూసేకరణకు ఏడువేల ఐదువందల కోట్లు అవుతుందని అంచనాగట్టినారు. సింగిల్‌లైన్ వేయడానికి 421కి.మి రూ.6500కోట్లు అవుతాయని లెక్కించారు. గత బడ్జెట్‌లో ఫైనల్ లొకేషన్ సర్వే కోసం కేంద్రప్రభుత్వం రూ.12.64కోట్లు కేటాయించి హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థకు కన్సల్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.ఇదిఇలాఉంటే రైల్వేప్రాజెక్టు కావొచ్చు, ఇంకా ఏమైనా వచ్చినా భూములు ఇచ్చేదిలేదని అంటున్నారు. ఇప్పటికే రీజినల్‌రింగ్‌రోడ్డుకే భూములు ఇవ్వడానికి కొన్నిచోట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోన్నది.

## 2022లోనే దెబ్బతిన్న సుందిళ్ల బ్యారేజి

>> జరిగిందని ప్రశ్నించారు. ప్రభుత్వం డిజైన్ ప్రకారం నిర్మించారా? కాంట్రాక్టు పనులు మొత్తం మీరేచేశా లేక ఏదైనా ఇతర సంస్థలకు సబ్‌లీజ్‌కు ఇచ్చారా? ఇస్తే వారికి గతంలో ఇలాంటి పనులు చేసిన అనుభవం ఉందా అనే అంశాలపై నవయుగ ప్రతినిధులును అడిగి వాగ్మూలం రికార్డుచేసుకున్నారు. డ్యామేజ్ అయిన సుందిళ్ళ ప్రాజాజెక్టు గ్రౌటింగ్ చేశామని తెలిపారు. ప్రభుత్వం ఆపరేషన్ అండ్ మేంటనెన్సీ సరిగా చేయకపోవడంతోనే సుందిళ్ళ ప్రాజెక్టుకు బుంగలు పడ్డాయని గ్రౌటింగ్ చేశామని తెలిపారు. ఎన్‌డిఎస్ఏ,సెంటర్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ ఇంజనీర్ల సూచనలుతో వాటిని రిపేర్ చేశామనితెలిపారు. ప్రభుత్వం ఇచ్చినడిజైన్‌ల ప్రకారం నిర్మించామని ఫైనల్ బిల్లులు ఇంకా ఇవ్వలేదని నవయుగ ప్రతినిధులు జస్టిస్ దృష్టికి తీసుకెళ్ళారు.



పాట్నాలో స్పీకర్ల సదస్సుకు హాజరై గురువారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

## పాట్నా నుంచి తిరిగి వచ్చిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** పాట్నాలో జరిగిన 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ సమావేశాలను ముగించుకొని తెలంగాణ లేజిస్లేచర్ బృందం హైదరాబాద్ చేరుకుంది. ఈ క్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా.నరసింహా చార్యులుకు పుష్ప గుచ్ఛలు అందజేసి ఉద్యోగులు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలో సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు

### దావోస్‌లో శ్రీధర్‌బాబుతో సమావేశమైన సుహానా మసాలా డైరెక్టర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** తెలంగాణలో సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. సంగారెడ్డిలో ప్రస్తుతం ఉన్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్ను నెలకొల్పుతారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సుగంధ ద్రవ్యాల సాగులో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ఈ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా సుహానా డైరెక్టర్ ఆనంద్ చోర్డియా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. రాబోయే రెండు మూడేండ్లలో ఈ సెంటర్ ద్వారా 25 వేల నుంచి 30 వేల మంది రైతులకు శిక్షణనిస్తారు.సుగంధ ద్రవ్యాల నాణ్యత మరియు వ్యవసాయ పద్ధతులను అధునికరించే నైపుణ్యాలు అందిస్తారు.సుగంధ ద్రవ్యాల ఉత్పత్తికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించటంతో పాటు రైతుల జీవనోపాధి పెంచేలా మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తుంది.ఈ సెంటర్ పర్యావరణ అనుకూలవ్యవసాయ పద్ధతులనుప్రోత్సహిస్తుంది.తెలంగాణలో సహజ వనరుల సంరక్షణకు సహాయపడుతుంది.అత్యాధునిక సాంకేతికతలు, పరిశోధనలు చేపడుతుంది. దేశంలోని అతిపెద్ద మిరప ప్రాసెసింగ్ యూనిట్లలో ఒకటైన సంగారెడ్డిని ఈ సెంటర్ ఏర్పాటుకు కీలకంగా ఎంచుకుంది.



గురువారం అర్ధరాత్రి కొండాపూర్‌లోని మహీంద్రా షోరూంలో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

## మహీంద్రా కార్ల షో రూంలో భారీ అగ్నిప్రమాదం

>> టో స్కై లిఫ్ట్ యంత్రాన్ని తీసుకువచ్చి మంటలని ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. షో రూమ్ లో దాదాపు 15 అత్యాధునిక నూతన కార్లు ఉన్నాయని తెలుస్తుంది. మంటల కారణంగా షోరూం మొత్తం అగ్నికిఆహుతి కాగాకోట్లాది రూపాయల ఆస్తినష్టం సంభవించింది. అగ్నిప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## రెండేళ్లు జైల్లో ఉండి వచ్చిన ఐఎఎస్‌కు జార్ఖండ్‌లో రీపోస్టింగ్

**రాంచి, జనవరి 23:** ఎంఎన్‌రేగా కేసులో నిధుల్లో అవకతవకలు జరిగాయి, నిధులు దారిమళ్లించారన్న అభియోగాలపై మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన ఐఎఎస్ అధికారిణి పూజా సింఘాల్‌కు బెయిల్ రావడంతో ఆమెను మళ్లీ విధుల్లోకి నియమిస్తూ జార్ఖండ్‌ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది. పూజా సింఘాల్‌ను 2022 మే 12వ తేదీ సస్పెండ్‌చేసారు. ఈడీ అధికారులు ఆమెపై మనీలాండరింగ్‌కేసు నమోదుచేసారు. ఈకేసుకు సంబంధించి ఆమె రెండేళ్లపాటు జైలులో ఉన్నారు.

తదనంతరం ఆమెకు బెయిల్‌రావడంతో ఆమెకు మళ్లీపోస్టింగ్ ఇచ్చింది. ఎంజిఎన్‌రేగా స్కీం అమలులో అవినీతికి పాల్పడ్డారని అనేక నిబంధనలు ఉల్లంఘించారని ఆమెపై అభియోగాలునమోదుచేసారు. అరెస్టు అయిన ఆమె అప్పటినుంచి జైలులోనే ఉన్నారు. సస్పెన్షన్ రివ్యూకమిటీ ఆమె శిక్షాకాలాన్ని ప్రభుత్వ సిఫారసులను పరిగణనలోనికి తీసుకుని ఆమెకు పోస్టింగ్ ఇవ్వవచ్చని సిఫారసుచేసింది. 2024 డిసెంబరు ఏడో తేదీనుంచి కూడా ఆమెను విధుల్లోకి చేర్చుకోవచ్చని సూచించింది. రాజ్‌భసాలోని వ్యక్తిత్వ వికాసం, పాలనా సంస్కరణలశాఖ ఈమేరకు నోటిఫికేషన్ జారీచేసింది.

ఆమె సస్పెన్షన్‌నుంచి రిలీవ్ అయిన తర్వాత సింఘాల్ ఇక నోటిఫికేషన్ ఇచ్చిన వ్యక్తిత్వ వికాసం, పాలనాసంస్కరణల శాఖలోనే పనిచేస్తారు. రాష్ట్రగనులశాఖకు సంబంధించి సింఘాల్ కార్యదర్శిగాపనిచేసారు. మనీలాండరింగ్ అభియోగాలపై ఆమెను అరెస్టుచేసారు. తర్వాత ఆమెకు స్పెషల్‌కోర్టు గత ఏడాది డిసెంబరు ఏడో తేదీ బెయిల్ ఇచ్చింది. దీనితో ఆమెకు జార్ఖండ్‌ప్రభుత్వం మళ్లీ పోస్టింగ్ ఇచ్చింది.

# రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

>> వాతావరణం ఉన్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 20 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ,ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్‌లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 49,500 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

**1.సన్ పెట్రో కెమికల్స్:** భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3,400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు.రూ. 45,500 కోట్ల పెట్టుబడులు, 7,000 ఉద్యోగాలు.

**2.అమెజాన్ వెబ్ సర్వీసెస్:** ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు. రూ. 60,000 కోట్లు.

**3.కంట్రోల్ ఎస్ (సిటిఆర్‌ఎల్‌ఎస్):** తెలంగాణలో అత్యాధునిక ఎఐ డేటాసెంటర్ క్లస్టర్. 400 మెగావాట్ల సామర్థంతో డేటా సెంటర్. రూ.10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి.

**4.జేఎస్ డబ్ల్యూ సంస్థ:** రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు.

**5.స్కైరూట్ ఏరో స్పేస్:** తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్‌యూనిట్‌ఏర్పాటు.రూ.500కోట్ల పెట్టుబడులు.

**6.మేఘా ఇంజనీరింగ్ (ఎంఈఐఎల్) మూడు కీలక ఒప్పందాలు:** రాష్ట్రంలో 2,160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 5,250 మందికి ఉపాధి.

**7.హెచ్సీఎల్. టెక్ సెంటర్:** హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సిఎల్ కొత్త క్యాంపస్. 5,000 మందికి ఉపాధి.

**8.విప్రో:** హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్. 5,000 మందికి ఉద్యోగాలు.

**9.ఇన్ఫోసిస్:** హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ. 750 కోట్ల పెట్టుబడులు, 17,000 ఉద్యోగాలు.

**10.యూనిలివర్ కంపెనీ:** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు.

**11.టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్:** హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాటు. 300 మెగావాట్ల సామర్థంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు

**12.ఉర్సా క్లస్టర్స్:** అమెరికాకు చెందిన మరో కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5,000 కోట్ల పెట్టుబడులు.

**13.బ్లాక్‌స్టోన్:** ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు. రూ.4,500 కోట్ల పెట్టుబడులు.

**14.అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ) :** అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు. రూ.7,000 కోట్ల పెట్టుబడులు.

**15.ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్:** ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800మంది ఉద్యోగులకు సదుపాయం ఉండేలా హైదరాబాద్‌లో కొత్త ఆఫీసు.

**16.సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్:** సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు.

**17.ఎజిలిటీ:** తెలంగాణఅగ్రి-టెక్ హబ్‌ఏర్పాటు,రూ.400 కోట్ల పెట్టుబడులు

**18.సిఫీ టెక్నాలజీస్:** 200 మెగావాట్ల డేటా సెంటర్,ఎఐ హబ్స్ వరంగల్‌తో పాటు మరో నగరంలో ఏర్పాటు,రూ.10,000 కోట్ల పెట్టుబడులు

**19.రామ్‌కీ గ్రూప్:** తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ పార్క్, ఎకో-టవున్, డ్రై పోర్ట్ ఏర్పాటు,రూ,5000 కోట్ల పెట్టుబడులు

**20.జేసికె గ్రూప్:** డేటా సెంటర్ ఏర్పాటు,రూ.4,500 కోట్ల పెట్టుబడులు.

## వారం - వర్జ్యం

తేది : 24-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
దశమి రా.7.26,
అనూరాధ పూర్తి
వర్జ్యం : ఉ.9.27-11.11
దు.ఉ.9.04-9.49, 2) మ.12.50-1.35
శుభసమయం: ఉ.8.00-9.00
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలలో కొంత సందిగ్ధత, స్థబ్ధత చోటు చేసుకుంటాయి.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మిథునం:** బంధువులను, సన్నిహితులను కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు. వస్తు సేకరణ.

**కర్కాటకం:** అస్తవ్యస్తంగానున్న చాలా వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు.

**సింహం:** నష్టాలను ఆదిలోనే వారించ గలుగుతారు. ఆత్మీయులతో పోరు. కలిగిన దానితోనే తృప్తిపడుతారు.

**కన్య :** కుటుంబ వ్యవహారాలు సైతం సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగ ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు.

**తుల :** వాయిదా పడుతూ వస్తున్న విషయాలలో తెగించి నిర్ణయాలను తీసుకుంటారు.

**వృశ్చికం:** సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు. వాహన యోగం.

**ధనుస్సు:** మంచి వ్యక్తిగా సమాజంలో గుర్తింపు పొందడానికి కావలసిన విధంగా నడుచుకుంటారు.

**మకరం:** పరపతి కలిగిన సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులతో సంప్రదింపులు జరిపి లాభపడతారు..

**కుంభం :** సంతాన అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగు వసతులు కల్పించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు.

**మీనం :** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రేషన్ కార్డుల జారీ

>> ఇవ్వాలని, సాచురేషన్ మోడ్‌లో కార్డుల పంపిణీ చేయాలని నిర్ణయించామ అని అన్నారు.ఇది అందరికీ కార్డులు అందే వరకు కొనసాగుతుంది .గతంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డులకు దొడ్డు బియ్యం ఇచ్చేవారు,మన ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రకటించారు.26వ జనవరి నాడు రాష్ట్రంలో కొత్త కార్డుల పంపిణీ ప్రారంభం అవుతుంది. కానీ మనం ఇచ్చే బియ్యం ప్రతి ఒక్కరు తినే విదంగాఉన్నాయి.మంచి బియ్యం ఇస్తున్నాం. ఇది చాలా గొప్ప ముందడుగు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన గొప్ప ఆలోచన అందరూ అభినందించాలి. రేషన్ కార్డులు ఇప్పుడు రాని వారు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులైన వారికి అందరికి అందజేస్తాం.. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.ఎప్పటికప్పుడు అబద్దాలను తిప్పికొట్టి ప్రజలకుసరైన సమాచారం అందించాలని సూచించారు.ప్రజలకు అర్హులకు కార్డులుఅందేలా చూడల్సి నబాధ్యతప్రజాప్రతినిధులుగా మనం తీసుకోవాలని అన్నారు.

## ప్రొఫెసర్లులేని వర్సిటీలు!

>> ప్రతి ఏడాది నియామకాలను చేపట్టడానికి అవకాశం ఉంటుందనే అభిప్రాయపడుతోంది. అయితే యూనివర్సిటీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అనుమతి ఇచ్చింది. అయితే రిజర్వేషన్లతోపాటు.. ఇతర కారణాలతోనియామకాలు ఇప్పటి వరకు జరగలేదు. యూనివర్సిటీల్లో నియామకాల కోసం గత ప్రభుత్వం నియామక బోర్డును ఏర్పాటు చేయాలని భావించగా.. అందుకు గతంలో ఉన్న గవర్నర్ ఆ బిల్లుకి అనుమతించకుండా రాష్ట్రపతికి పంపించారు. దీంతో నియామక బోర్డు ఏర్పాటు ప్రక్రియ ఆగిపోయింది. ఉన్నత విద్యా మండలివర్సిటీల్లో నియామకాలను చేపట్టడం కోసం మార్గదర్శకాలను రూపొందించాలని కోరుతూముగ్గురు వీసీలతో కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఈ నెల 25న తమ నివేదికను సమర్పించాలని ఉన్నత విద్యా మండలి తమ ఆదేశాల్లో పేర్కొంది. అయితే రేపటి(శనివారం)తో గడువు ముగియనుండగా.. కమిటీ తన నివేదికను సమర్పిస్తుందా? లేకపోతే మరికొంత గడువు కావాలని కోరుతుందా? అనేది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో యూనివర్సిటీల్లో ఉన్న ఖాళీ అధ్యాపక పోస్టుల భర్తీ జరగాలని విద్యార్థులతోపాటు.. విద్యార్థి సంఘాలు కోరుకుంటున్నాయి. పూర్తిస్థాయిలో ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉంటేనే యూనివర్సిటీల్లో విద్య సాఫీగా సాగుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## ముడా కుంభకోణంలో కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు క్లీన్‌చిట్



**బెంగళూరు, జనవరి 23:** ముడా కుంభకోణంలో కర్ణాటక లోకాయుక్త ముఖ్యమంత్రి సిద్ధ రామ య్య, ఆయన భార్య పార్వతిల పాత్ర ఏమీలేదని ఎలాంటి అవక తవ కలకు వారు పాల్ప డలేదని క్లీన్‌చిట్ ఇచ్చింది. విచారణలో సిఎం పాత్ర ఉందనడానికి ఎలాం టి ఆధారాలు లేవని లోకా యుక్త తేల్చింది. అయితే ముడా అదికారులు కొన్ని నిబంధనలు ఉల్లంఘించారని ముడా అధికారులు, రెవెన్యూ సిబ్బంది కూడా భూమి డీనోటిఫికేషన్, బదలాయించేప్రక్రియలో నిబందనలు పాటించలేదని గుర్తిం చింది. ఈ అధికారుల అవకతవకలతో కొన్ని నిబంధనలు కూడా పట్టించు కోలేదని లోకాయుక్త తన నివేదికను సిద్ధంచేసింది. ఇందుకోసం న్యాయ నిపుణుల కమిటీని కూడా సంప్రదించింది. తదుపరి చర్యలు ఏం తీసుకోవాలన్న అంశంపై న్యాయనిపుణులను లోకాయుక్త సంప్రదిస్తోంది. ఈ కుంభకోణంలో అదికారులు సిబ్బంది నేరపూరిత చర్యలపై ఖచ్చితంగా శిక్షలుండాలని భావిసెత్తుంది. విచారణపరంగా లోకాయుక్తఎస్పీ టిజె ఉదేశ్ ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించారు. ఈ నివేదికను సోమవారం కోర్టుకు సమర్పిస్తారని అంచనా. ముడాపరిధిలో ఉన్న పాలనా పరమైన లోపాలను ఎత్తిచూపించిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు కూడా ఉంటాయని చెపుతున్నారు.

## మార్చి 6 నుంచి ఎస్ఎస్‌సి ప్రీఫైనల్ పరీక్షలు

### షెడ్యూల్‌ను ప్రకటించిన పాఠశాల విద్య డైరెక్టర్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 21 నుంచి జరగ నున్న 10వ తరగతి పరీక్షలకంటే ముందుగా వారికి ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రీఫైనల్ పరీక్షలను మార్చి 6 నుంచి ప్రారంభించ నున్నారు. మార్చి 6 నుంచి 15 వరకు పరీక్షలను నిర్వహించడానికి పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి షెడ్యూల్‌ను జారీ చేశారు. పరీక్షలను మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు నిర్వహించనున్నారు. ఫిజిక్స్, బయాలజీ పరీక్షలను మధ్యాహ్నం 1.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.45 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రంలో ఇప్పటికే 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో స్పెషల్ క్లాసులను నిర్వహిస్తున్నారు. ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం పాఠశాల విద్య శాఖ చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రం లో 5.08 లక్షల మంది ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల ఫీజును చెల్లించారు.

## ఆస్కార్ నామినేషన్లకు పోటాపోటీగా చిత్రాలు

**లాస్‌ఏంజెల్స్, జనవరి 23:** సినీప్రియులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసే ఆస్కార్స్ 2025 అవార్డులకోసం పోటీపడుతున్న చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. లాస్‌ఏంజెల్స్‌లో దావానలంగా వ్యాపించిన కార్చిచ్చుకారణంగా నామినేషన్లు కార్యక్రమం వాయిదాపడుతూ వచ్చింది. చివరకు గురువారం 97వ అకాడమీ అవార్డులకోసం పోటీపడుతున్న చిత్రా జాబితా విడుద లయింది గోల్డెన్‌గ్లోబ్ అవార్డుల్లో సత్తాచాటిన 'దిబ్రూటలిస్ట్' 'ఎమి లియా పెరెజ్' చిత్రాలు అత్యధిక కేటగిరీల్లో నామి నేషన్స్ సొంతం చేసు కున్నాయి. తర్వాత స్థానాల్లో కాన్‌క్లేవ్, అనోరా, ది సబ్‌స్టాన్స్, ది



రియల్‌పెయిన్, వక్డ్, ఎ కంప్లీట్ అన్నో న్, డ్యూన్ పార్ట్2 చిత్రాలున్నాయి. ఇక ఇండియన్ షార్ట్‌ఫిలిమ్ అనోజా ఉత్తమ షార్ట్‌ఫిలిం కేటగిరీలోనామినేషన్ సొంతంచేసుకుంది. ఆడమ్ జెగ్రేవ్స్ దర్శకత్వంలో వచ్చిన ఈచిత్రానికి ప్రియాంక చోప్రా జోన్స్ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఈ ఏడాది మార్చి 2న అవార్డులప్రదానోత్స వంజరగనున్నది. కోనన్ ఓబ్రియాన్ ఈకార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఉన్నారు. జాబితాపరంగాచూస్తే ఉత్తమ చిత్రం కేటగిరీలో అనోరా, దిబ్రూటలిస్ట్, ఎ కంప్లీట్ అన్నోన్,కాన్‌క్లేవ్, డ్యూన్ పార్ట్2లుతోపాటు ఎమిలియా పెరెజ్,ఐయామ్‌స్టిల్ హియర్,నికెల్‌బాయ్స్, ది సబ్‌స్టాన్స్,విక్డ్ చిత్రాలున్నాయి. ఉత్తమ దర్శకుల కేటగిరీలో సీన్ బేకర్ అనోరా, దిబ్రూటలిస్టు దర్శకుడు బ్రాడీ కార్బెట్,ది కంప్లీన్అ న్నోన్ దర్శకుడు జేమ్స్ మ్యాన్‌గోల్డ్, ఎమిలియా పెరెజ్ దర్వకుడు జాక్వెస్ అడియార్డ్, సబ్‌స్టాన్స్ దర్శకుడు కోరల్లీ ఫార్గెట్‌లు ఉన్నారు. ఉత్తమ నటుల కేటగిరీలో ఆడ్రియాన్‌బ్రాడీ(ది బ్రూటలిస్టు), ది కంప్లీట్ అన్నోన్ నటుడు తిమోతి చాలమెట్, సింగ్‌సింగ్ నటుడు కోల్‌మెన్ డొమినింగో, కన్‌క్లేవ్ నటుడు రే ఫియెన్నెస్, ది అప్రెంటిస్ నటుడు సబాస్టియన్‌స్టాన్‌లున్నారు. ఇక ఉత్తమ నటి కేటగిరీలో విక్డ్ చిత్రంలో సింథియా ఎరివో, ఎమిలియా పెరెజ్ నటి కార్లా సోఫియా గాస్కన్, అనోరా నటి మికెమాడిసన్, ది సబ్‌స్టాన్స్ నటి డెమిమూర్, ఐయామ్ స్టిల్ హియర్ ఫెర్నాండా టోర్రెస్‌లున్నారు. ఉత్తమ సహాయనటులుగా యురా బోరిసోవ్ అనోరా చిత్రంలోనటనకు వచినచంది. ది రియల్‌పెయిన్ చిత్రనటుడు కిరెన్ కల్కిన్,ది కంప్లీట్ అన్నోన్ ఎడ్వర్డ్ నార్తన్, దిబ్రూటలిస్టు నటుడు గాయ్‌పియర్స్, ది అప్రెంటిస్ నటుడు పెరేమీ స్ట్రాంగ్‌లకు లభించింది. ఇక ఉత్తమ సహాయనటిగా ది కంప్లీట్ అన్నోన్‌నటి మోనికా బార్బరో, విక్డ్ నటి ఆరియానా గ్రాండే, దిబ్రూటలిస్టుచిత్రనటి ఫెసిలిటీ జోన్స్, కాన్‌క్లేవ్ నటి ఇసబెల్లా రోస్సెలిని, ఎమిలియా పెరెజ్‌నటి జోయా సాల్దానాలు దక్కించుకున్నారు.

### మహారాష్ట్ర, తెలంగాణకు ప్రయోజనకారి

### 66,282.54 ఎకరాలకు సాగునీటి వసతి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాందేడ్ ఎంపితో భేటీ

## లెండి ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం ప్రాధాన్యం

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్యన ఉన్న లెండి ప్రాజెక్ట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు తెలంగాణా రాష్ట్రం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ యం.పి రవీంద్ర చవాన్, మాజీ ఎమ్మెల్యే హనుమంత్ రావు పాటిల్, సురేష్ పండిత్ వార్,సుభాష్ బాద్, వాకిడిష్వార్, దినేష్ అవాజ్,సందీప్ పాటిల్ తదితర మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధుల బృందం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి లెండి భారీ ప్రాజెక్ట్ పూర్తి చేసే అంశంపై సమీక్ష నిర్వహించారు.
అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1984 ప్రాంతంలో 2183.88 కోట్ల అంచనా వ్యయంతో మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా వద్ద ప్రారంభించినట్లు గుర్తుచేసుకున్నారు. లెండి భారీ ప్రాజెక్ట్ పూర్తి అయితే తెలంగాణా రాష్ట్రంలో 38573.15 ఎకరాలు, మహారాష్ట్రలో 27710.397 ఎకరాలకు సాగునీటి సదుపాయం ఏర్పడి వ్యవసాయ పరంగా ఎదుగదల వస్తుందన్నారు.
ఇప్పటివరకు రెండు రాష్ట్రాల ఒప్పందం ప్రకారం అటు మహారాష్ట్ర ఇటు తెలంగాణా రాష్ట్రాలు ఈ ప్రాజెక్ట్ పై 1040.87 కోట్ల ఖర్చు చేశాయని ఎర్తెన్ డ్యామ్ వర్క్ 70శాతం, స్పిల్‌వే 80 శాతం పూర్తి చేశాయని తెలిపారు. కాలువల నిర్మా ణాలు పురోగతిలో ఉన్నాయని ఆయన వివరించారు. భూ అంతర్భాగం నుండి పైపుల ద్వారా నీటి సరఫరాకు సంబంధించిన ప్రతిపాద నలు సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. అయితే కాలక్రమంలో భూనిర్వాసితులు అడ్డు పడడంతో 2011 లో అర్ధాంతరంగా నిలిపివేయబడిన పనులను తిరిగి పునరుద్దరించడం జరిగిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.
నది గర్భంలోని మట్టి పనులను పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాల ఒప్పం దంలో భాగంగా వచ్చే యాడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# నేతాజీ చరిత్ర నేటితరానికి స్ఫూర్తి

### పరాక్రమ్ దివస్ సందర్భంగా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 23:** వికసిత్‌భారత్ లక్ష్య సాధన కోసం దేశప్రజలంతా సమైక్యంగా నిలిచి కృషిచేయాలని సమిష్టికృషితోనే వికసిత్ భారత్ సాధించగలమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన అనంతరంమోడీ మాట్లాడుతూ కొన్ని శక్తులు దేశాన్ని నిర్వీర్యం చేయాలని, మన ఐక మత్యాన్ని బలహీనపరచాలని కృషి చేస్తున్నా యని అన్నారు. నేతాజీ జయంతిని పరాక్రమ్‌దివస్‌గా జరుపుతున్న సంగతి తెలిసిందే. నేతాజీ జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అనుసరణీయమని అన్నారు. జయంతిసందర్భంగా ఆయన వర్చువల్‌గా మాట్లాడుతూ నేతాజీని బోస్ అని ఎంతో గౌరవంగా పిలుచుకుంటామని దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన అనితర సాధ్య మైన పోరాటం చేసారన్నారు. ఆయన ఎప్పుడ శ్రేయోదాయకజోన్‌లోకి వెళ్లలేదని అదేవిధంగా ఇపుడు మనం ఉన్న శ్రేయోదాయకజోన్‌నుంచి బయటకు వచ్చి వికసిత్‌భారత్ సాధించాలని పిలుపునిచ్చారు. మనదేశం గ్లోబల్‌గా ఎంతోమంచిదేశంగా పేరురావాలని కోరారు. సామర్థ్యం పెంపుపై దృష్టి సారించాలని కొత్త కొత్త అన్వేషణలు తీసుకు రావాలన్నారు. భారత్‌లో ఐకమత్యం ఎలా ఉండాలనేందుకు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని తద్వారానే వికసిత్ భార్ సాధించగలమని అన్నారు. అప్పుడే బోస్‌కు మనం నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. నేతాజీ తన ప్రసంగాల్లో నిరంతరం భారత్ వారసత్వ సంస్కృతిని ప్రశంసించేవారని, భారతలో సుసంపన్నమైన ప్రజాస్వామిక చరిత్రను ప్రస్తావించి ప్రజలు వీటినుంచే స్ఫూర్తి పొందాలని కోరుకునేవారన్నారు. 25 కోట్లమంది ప్రస్తుతం పేదరికం నుంచి విముక్తిపొందారని, సాయుధదళాలకు అత్యాధునిక మౌలిక వనరులు కల్పిస్తున్నామని గడచిన దశాబ్దకాలంగా ఎంతో కృషి జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ శక్తివంతమైన వాణి వినిపిస్తోందని భారత ప్రగతికి ప్రపంచవ్యాప్తంగా సానుకూల స్పందన వస్తోందన్నారు. అండమాన్‌లో ద్వీపానికి బోస్‌పేరు పెట్టినట్లు గుర్తుచేసారు. ఇండియా గేట్‌వద్ద బోస్ అతిపెద్ద విగ్రహం ఏర్పాటయిందని, ఆయన జయంతిని పరాక్రమ్‌దివస్‌గా కొనాగిస్తున్నామని ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగానే ఇవన్నీ అమలుచేసామన్నారు. పార్లమెంటులో కూడా బోస్ సంస్మరణ జరిగింది. మోడీ తన సహచర కేబినెట్‌సభ్యులతోపాటు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ అద్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హైదరాబాద్ సంస్థకు సుభాష్ చంద్రబోస్ పురస్కారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** విపత్తు నిర్వహణలో అద్భుతంగా పనిచేసి నందుకు హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఐఎన్ సిఓఐఎస్) సంస్థకు.. సంస్థాగత విభాగంలో సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్-2025 లభించింది. ఈ అవార్డు కింద రూ.51 లక్షల నగదు, సర్టిఫికెట్‌ను అందజేస్తామని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.స్వాతంత్ర్య సమరయోధుడు, అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రబోస్ జన్మదినం రోజున ప్రతి ఏడాది జనవరి 23న అందజేసే ఈ అవార్డును ప్రధాని నరేంద్రమోదీ సర్కార్ ఏర్పాటు చేసింది.
విపత్తుల నిర్వహణలో నిస్వార్థంగా, అంకిత భావంతో కృషి చేసిన సంస్థలకు, వ్యక్తులకు ఈ పురస్కారం అందజేస్తారు.2024 జూలై 1 నుంచి ఈ అవార్డుకు నామినేషన్లను ఆహ్వానించగా వేర్వేరు సంస్థలు, వ్యక్తుల నుంచి 297 నామినేషన్లు వచ్చాయి.హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ సంస్థ 1999లో ఏర్పడింది. భారతదేశంలో విపత్తు నిర్వహణ వ్యూహంలో భాగంగా ఈ సంస్థను ఏర్పాటుచేశారు. సముద్ర సంబంధమైన ప్రమాదాలపై ముందస్తు హెచ్చరికలలు చేయడం ఈ సంస్థ ప్రత్యేకత. సునామీలు వచ్చే అవకాశం ఉందంటూ 10 నిముషాల ముందుగా హెచ్చరించే సునామీ ఎర్లీ వార్నింగ్ సెంటర్‌ను ఈ సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంస్థ భారత దేశంతో సహా 28 హిందూ మహా సముద్ర సమీప దేశాలకు సేవలు అందిస్తుంది.

### కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డి, ఎంపి అరవింద్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైద రాబాద్, జనవరి 23:** పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మ పురి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గురు వారం ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ కార్యాలయంలో మంత్రి పీయూష్ గోయల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా ఎన్నికైన పల్లె గంగారెడ్డికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల కల సాకార మైందని, పసుపు రైతుల సంక్షేమానికి పాటుపడాలని మంత్రి సూచించారు. అంతే కాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా తనను నియమించినందుకు కేంద్ర మంత్రికి పల్లె గంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సెంట్రల్ వర్సిటీ పిజి అడ్మిషన్లపై టి-శాట్ ప్రత్యేక కార్యక్రమాలు

### ఉదయం 11 గంటల నుంచి 12 వరకు నిపుణలో ప్రసారం: సిఇఒ వేణుగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** హైదరా బాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంతోపాటు దేశ వ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీల్లో పీజీ అడ్మిషన్లపై టి-శాట్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించింది. నేడు(శుక్రవారం) టి-శాట్ నెట్‌వర్క్ ఛానళ్లు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని నిర్వ హిస్తు న్నట్లు సీఈవో బోదనపల్లి వేణు గోపాల్ రెడ్డి గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని లక్షలాది మంది విద్యార్థులకు వివిధ కోర్సులలో విద్యాబోధన చేసి అత్యున్నత యూనివర్సిటీలుగా పేరు తెచ్చుకున్న కేంద్రీయ విశ్వ విద్యాలయాల్లో ఏ కోర్సులు, ఏ భాషల్లో, ఎన్ని విభాగాల్లో అడ్మిషన్లు తీసు కోను న్నారనే వివరాలు ప్రత్యేక లైవ్ ద్వార విద్యార్థి లోకానికి తెలియ జేయనున్నట్టు తెలిపారు. లైవ్ కార్య క్రమం లో వర్సిటీల ఫ్యాకల్టీ పాల్గొంటారని సీఈవో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 నుండి 12గం వరకు గంటపాటు నిపుణ ఛానల్‌లో ప్రసా రయ్యే ప్రత్యేకకార్యక్రమం మరసటిరోజు శనివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు విద్య ఛానల్‌లో ప్రసారమవుతుందన్నారు.

### స్వామివారి ఆశీస్సులతో అంతామంచి జరుగుతోంది

#### అపోలో ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సుల తోనే అంతా మంచి జరుగుతుందని అపోలా ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌సిరెడ్డి తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం దంతపతులు ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## చర్లపటేల్‌గూడ బిసి గురుకుల విద్యార్థిని లావణ్య ఘటనపై వివరణ ఇవ్వండి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా బీసీ గురుకులాలను ఎక్కువగా ప్రారంభించింది. ప్రస్తుతం బీసీ గురుకులాల్లో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో .. చర్లపటేల్ గూడ బీసీ గురుకులంలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని గత ఏడాది నవంబర్ 9న పాఠశాల టీచర్ల వేధింపులు తాళలేక భవనం పైనుంచి దూకి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. విద్యార్థిని మొదటి అంతస్తు నుంచి దూకిన తరువాత గమనించిన పాఠశాల వార్డెన్ తోపాటు టీచర్లు అమ్మాయిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలిం చారు. 10వ తరగతి చదువుతున్న లావణ్య స్కూల్ టీచర్స్ వేధించడంతో మనస్తాపానికి గురై గత యేడాది నవంబరు 9న స్కూల్ బిల్డింగ్ నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడడంతో తీవ్ర గాయాలతో గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందిందని.. ఈ ఘటనపై అధికా రులు ఎవరూ స్పందించక పోవడంతో ఆవేదనతో వారి తండ్రి నాగరాజు తమకు న్యాయం చేయాలని

### సంక్షేమ శాఖ కమిషనర్‌కు బిసి కమిషన్ లేఖ


#### 30లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం

తెలంగాణ బీసీ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ఘటనను తీవ్రంగా పరిగణించిన కమిషన్ దీనిపై వెంటనే సమగ్రమైన నివేదికను వారం రోజుల్లో(ఈనెల 30)గా అందించాలని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ఆదేశిస్తూ లేఖ రాసినట్టు బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ వెల్ఫేర్ కమిషనర్ తోపాటు సంబంధిత జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లను లేఖ ద్వారా కోరినట్టు తెలిపారు.

## భర్తను కడతేర్చిన భార్య

### భార్యాభర్తల గొడవలో భర్త మృతి

**కల్వకుర్తి, జనవరి 23, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని ఇందిరానగర్ కాలనీలో భర్తను రోకలి బండతో తలపై బాధడంతో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరానగర్ కాలనీ చెందిన లక్ష్మణ్ (42)ను భార్య మస్తాన్‌మ్మలు బుధవారం రాత్రి ఇరువురు గొడవ పడి క్షణికావేశంలో భర్త లక్ష్మణ్‌ను భార్య మస్తాన్‌మ్మ రోకలి బండతో తలపై కొట్టిన సంఘటనలో భర్త తీవంగ గాయపడంతో చికిత్స నిమిత్తం ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. సమాచారం అందుకున్న సిఐ నాగార్జున సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.



ఎముకలను నిందితుడు వేసినట్లుగా పోలీసులు గాలించిన జిల్లెలగూడ చెరువు

## హత్య నిజమే! మృతదేహం ఏమైంది?

### మిస్టరీ వీడని రిటైర్డ్ మిలటరీ ఉద్యోగి భార్య 'అదృశ్యం' కేసు

### భార్య శవాన్ని ముక్కలు చేసి, కుక్కర్‌లో ఉడికించి, చెరువులో పడేసినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని ధ్రువీకరించని పోలీసులు

### తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన ఘటన

### పోలీసుల అదుపులో రిటైర్డ్ సైనికోద్యోగి గురుమూర్తి



వెంకట మాధవి (ఫైల్)



గురుమూర్తి (ఫైల్)

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 23, ప్రభాతవార్త:** హత్యయితే జరిగింది.. దీంట్లో ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. అయితే మృతదేహం ఆనవాలే లేకుండా పోయింది.. పోలీసుల అదుపులో ఘాతుకానికి పాల్పడినట్లుగా భావిస్తున్న నిందితుడు చాలా నేర్పుగా మృతదేహంలో ఏ ఒక్క భాగం లేకుండా చేయడంతో హత్యోదంతం కొలిక్కి రావడం లేదు.. దీంతో పోలీసులకు ఈ కేసును ఛేదించడం పెద్ద సవాల్‌గా మారింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనంగా మారిన రిటైర్డ్ సైని కోద్యోగి భార్య అనుమానాస్పద అదృశ్యం కేసు మిష్టరీ ఇంకా వీడడం లేదు. భర్తే అతి కిరాతంగా హత్య చేశాడని అం దరూ నమ్ముతున్నా మృతదేహం ఆనవాలు మాత్రం లేకపోవడంతో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. పోలీసులైతే హత్య కేసును నమోదు చేయలేక ప్రస్తుతానికి మహిళ మిస్సింగ్ కేసుపైనే లోతైన దర్యాప్తు చేస్తున్నా ఈ కేసు మాత్రం ఓ కొలిక్కి వచ్చే విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ కేసులో వైరల్ అవుతూ ప్రచారం జరుగుతున్న విషయాలు సభ్య సమాజాన్ని కలవర పెడుతున్నది. కట్టుకున్న భార్యను ఇంటో ్లనే చంపి ముక్కలు ముక్కలు చేసి కుక్కర్లో ఉడికించి ఆ తర్వాత పొడి చేసి ఆనావాలు లేకుండా చేయ దానికి ఎము కలతో సహా ఇంటికి దగ్గరలో ఉన్న చెరువులో నిందితుడు వేశాడనేది ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో అంతా ఉలిక్కి పడుతున్నారు. పోలీసులు అదుపులో ఉన్న అనుమానితుడు హత్య తానే చేశాననీ, మృతదేహం ఆనవాలు లేకుండా చేశానని అంటున్నట్లు ప్రచారం జరిగినా పోలీసులు మాత్రం ఇంకా ధృవీకరించడం లేదు. గత రెండు రోజులుగా తీవ్ర సంచలనంగా మారి రెండు తెలుగు రాష్ట్రాలవా ్యప్తంగా వైరల్ అయిన ఈ ఉదంతం హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు పెను సవాల్‌గా మారిన ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన గురుమూర్తి (39)ఆర్మీలో పని చేసి రిటైర్ అయి ప్రస్తుతం మీర్‌పేట్ పిఎస్ పరిధిలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో ఓ అద్దె ఇంట్లో భార్య వెంకట మాధవి (35), పదేళ్ళ కూతురు, ఏడేళ్ళ కొడుకుతో ఉంటున్నాడు.
ప్రస్తుతం కంచన్‌బాగ్‌లోని ఓ కేంద్ర రక్షణ పరిశోధన సంస్థలో సెక్యూరిటీ గార్డు గా పని చేస్తున్న గురుమూర్తి తూప్రాన్‌లోని దండుపల్లిలో ఉంటున ్న తన అత్త సుబ్బమ్మకు ఈ నెల 16న ఫోన్ చేసి మాధవి తనతో గొడవ పడి ఇంటి నుండి వెళ్ళి రాలేదని చెప్పాడు. దీంతో జిల్లెలగూడకు వచ్చిన మాధవి తల్లిదండ్రులు గురుమూర్తితో కలిసి మీర్‌పేట్ పిఎస్‌కు వెళ్ళి మాధవి మిస్సింగ్ విషయమై ఫిర్యాదు చేశారు. అయితే అక్కడి నుండే అసలు కథ ప్రారంభమైంది. ఫిర్యాదు చేసిన తర్వాత మాధవి తల్లిదండ్రులు అల్లుడు గురుమూర్తిపైనే అనుమానం ఉందని చెప్పడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడంతో మాధవి మిస్సింగ్ విషయంలో సంచలన విషయాలు వైరల్ అయ్యాయి. ఒక వైపు మాధవి ఆచూకీ విషయమై కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తమదైన శైలిలో విచారణ జరపగా భర్త గురుమూర్తే మాధవిని దారుణంగా అంతమొందించి అత్యంత పాశవికంగా మృతదేహాన్ని ఆనవాలు లేకుండా చేసినట్లు బయట ప్రచారం జరిగింది. గురుమూర్తి, మాధవిలు నివాసం ఉంటున్న ఇంటి వద్ద అదే విధంగా పరిసరాల్లో ఉన్న సిసి కెమెరా పుటేజీలను పరిశీలించిన పోలీసులకు మాధవి ఇంట్లోకి వెళ్లిందే తప్ప బయటకు వచ్చినట్లు కనిపించకపోవడం గురుమూర్తిపై అనుమానాలు బలపడ్డాయి. నిందితుడు గురుమూర్తి భార్యపై అనుమానంతో సంక్రాంతి పండుగ రోజుల్లో అదను చూసుకొని పిల్లలను తన సోదరి ఇంటి దగ్గర వదలి ఆ తర్వాత భార్యను అంతమొందించాడని పోలీసులకు నిర్ధారణ అయ్యింది. మొత్తానికి భార్యను హత్య చేసి ముక్కలు చేసి వేడి చేసి పొడి చేసి డ్రైనేజీలో వేశాడనీ.. ఎముకలు తదితర వాటిని బకెట్‌లో ఇంటి నుండి తీసుకెళ్ళి జిల్లెలగూడ చెరువులో వేశాడని పోలీసుల విచారణలో వెల్లడించాడనే ప్రచారంలో ఉంది. అయితే పోలీసులు ఎంతగా వెతికిగా ఇటు ఇంట్లో గానీ అటు చెరువులో గానీ మృతదేహానికి సంబంధించిన ఎలాంటి అవశేషాలు గానీ ఆనవాళ్లు గానీ కనిపించకపోవడంతో కేసు మిష్టరీ కొనసాగుతున్నది. పోలీసు ఉన్నతాధికారులు సైతం ఈ కేసును చాలా సీరియస్ గా తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనమైన ఈ కేసు మిష్టరీని ఛేదించడానికి పోలీసులు ముమ్మరంగా ప్రయతి ్నస్తున్నారు. రాచకొండ పోలీస్ కమీషనరే ఈ కేసు విషయంలో వాస్తవ వివరాలను వెల్లడించే అవకాశం ఒకటి రెండ్రోజుల్లో ఉంది.

## రథసప్తమిరోజు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

### అధికారులతో అదనపు ఇఒ చౌదరి, సివిఎస్ఒ చందోలు



**తిరుమల,జనవరి 23 ప్రభాత వార్తప్రతి నిధి:** ఒకేరోజు ఏడు వాహనా లపై మలయ ప్పస్వామి ఫిబ్రవరి 4వతేదీ రథ సప్తమిన దర్శనమివ్వ నుండ టంతో భక్తులకు అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని, భద్రతకు మరింతగా చర్యలు తీసు కోవాలని టిటిడి అదనపు ఇఒ చిర ుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇన్ ఛార్జి సివిఎస్ఒ మణికంఠ చందోలు ఆదేశించారు. మినీబ్రహ్మోత్స వంగా పిలిచే రథసప్తమిన మాఢవీధుల్లో స్వామివారి వాహనసేవలు జరుగుతాయని, అన్ని రకాలుగా భక్తులకు సేవలందించేందుకు టిటిడి అధికారులు, ఉద్యోగులు, పోలీసుయంత్రాంగం, టిటిడి విజిలెన్స్ సిబ్బంది సిద్ధంకావాలని సూచించారు. ఆ ఒక్కరోజు భక్తులకు అసౌకర్యం లేకుండా ఆలయంలో స్వామివారి దర్శనంతోబాటు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. దేవుని చెంత విధులు నిర్వహించే భాగ్యం కలగడం అదృష్టం,అవకాశమని, ఆ సేవలను భగవంతుని సేవతో సమానంగా భక్తులకు అవసరమైన సేవలు మర్యాదపూర్వకంగా ,మంచిమాటతో అందించాలని తెలిపారు. గ్యాలరీల్లో, క్యూలైన్లలో భక్తుల తోపులాటలు, తొక్కిసలాటలకు అవకాశం లేకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ ఉండాలన్నారు. తిరుమలలో పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వాహనసేవల వీక్షణకు 1.25లక్షలమంది భక్తులు ఉండే అవకాశం ఉందని, భద్రతను మరింతగా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సిఐలు విజయకుమార్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

వార్త

పొరపాటు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం, కాని పొరపాటు చేయకుండా అనుభవం సంపాదించడం సాధ్యం కాదు.

-న-ఎమ్. షాగిన్యాన్

# ఆదరణ తగ్గుతున్న ప్రభుత్వ విద్య

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్య రానురాను ప్రజాదరణ కోల్పోతున్నదేమోననిపిస్తున్నది. అందుకు ప్రభుత్వరంగంలో ఉన్న విద్యాసంస్థల నుంచి ప్రైవేట్ రంగంలోకి చేరుతున్న విద్యార్థుల సంఖ్యనే ఉదహరించవచ్చు. మరోకపక్కప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికారగణం ఉన్నా పరిస్థితి రాను రాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగాచూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం అప్పట్లో తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా ఆనాడు అంతో ఇంతో ప్రతిష్టంగా నడిచేవి. రాజకీయ జోక్యం ఉండేది కాదు. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు అడుగంటిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేనివారు, మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లోనే ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇటీవల కాలంలో గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించింది. ఇక ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఇటీవల సాక్ష్యాత్తు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల విద్యకు సంబంధించిన వివరాలు అసెంబ్లీలో వెల్లడించింది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వబడులలో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్బైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా ప్రైవేట్ బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడు వేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23 విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రైవేట్ రంగంలో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్‌స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరేవారి సంఖ్య మరింత తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్పైనాలుగు లక్షల కుపైగా ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ఏడు లక్షలకుపైగా ఎక్కువ మంది చేరారు. ఈయేడాది విద్యాసంవత్సరం కూడా అదే పరిస్థితి. ఇలాగే ప్రభుత్వరంగంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ఆ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారిస్తుందో? ఎందుకు ఈ పరిస్థితి? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, పాలకుల కానీ తెలియందికాదు. మధ్యాహ్నభోజనం అందిస్తాం, పుస్తకాలు ఉచితంగా ఇస్తాం, బోధన ఫ్రీగా చేస్తామంటూ సకల విధాల ప్రాధేయపడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పేందుకు ప్రయత్నం చేస్తున్నా భరించలేని ఫీజులు ప్రైవేట్ రంగంలో కట్టాల్సి వస్తున్నా అటువైపే మొగ్గు ఎందుకు చూపుతున్నారో పాలకులు ఆలోచించాలి. అంతే కాదు ప్రైవేట్ రంగంలో కంటే శిక్షణ పొందిన ఉన్నత చదువులు చదివిన ఎందరో ఉపాధ్యాయులు ప్రభుత్వ రంగంలో ఉన్నారు. ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకే బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే గుదిబండలా మారుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం వరకు పరిశీలించినా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడం ప్రత్యేకంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికివిద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగు యేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమాన్ని పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కనుమూసింది. ఇక డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణపరిస్థితుల్లోకి నట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

దుష్టులకు బలం హింస, రాజులకు రక్షించడమే బలం, గుణవంతులకు సహనమే బలం.



హెచ్ లాంగ్‌ఫెలో

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్న వాడిగా ఎప్పుడూ వ్యవహరించకు.



బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



## కానరాని క్లోరినేషన్!

గత సంవత్సరం అక్టోబర్ నెలలో విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో కలుషితనీరుతో అతిసార వ్యాధి విజృంభించి పలువురు గ్రామస్థులు ఆసుపత్రి పాలవడంతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని సందర్శించి రాష్ట్రంలో చెరువులు, నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచుతామని, క్లోరినేషన్ నిర్దేశిత ప్రమాణాలతో క్రమం తప్పకుండా చేయిస్తామని చెప్పారు. అయినా, మూడు నెలలు గడిచినా పరిస్థితిలో మార్పు రాలేదు! ఇప్పటికీ గ్రామాల్లో చెరువుల్లో పసరు నీళ్లే ప్రజలకు దిక్కయ్యాయి! ఉపముఖ్యమంత్రి చెప్పినట్లు క్లోరినేషన్ జరగటం లేదు! ట్యాంకులు శుభ్రం చేయడం లేదు! ఆపైన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువుల్లో చేరుతున్నాయి. ఉపముఖ్యమంత్రి పరిస్థితి తీవ్రత గుర్తించి తక్షణం తాగు నీటి సరఫరా వ్యవస్థపై దృష్టి సారించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## యువతలో నశిస్తున్న ఓపిక

జనవరి 26, 2025 తేదీన భారతదేశం 76వ రిపబ్లిక్ దినోత్సవం జరపుకుంటున్నది. అంటే అనేక మేధావుల కృషి, శ్రమ,వివిధ దేశాలరాజ్యాంగాల పరిశీలనల ఫలితంగా భారత రాజ్యాంగం రాయబడింది. స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డేలను లోపలన్నజాతీయ జెండాను, గాంధీగారి ఫోటోను బయటకుతీసి దుమ్ము దులిపి పొడవాటి స్తంభానికి కట్టి, ఎగురవేసి స్వీట్లు, హాట్లు తినేసి వచ్చేస్తున్నాం. పెద్దలు ఎవరయినా ఆ రోజు ప్రాముఖ్యతను వివరించి చెప్తారా అంటే అదీలేదు. పోనీ చెప్పాలని ఈ తరం వారికి తెలియాలని ఒకరిద్దరు ముందు కోస్తే వినేవారు కనుమరుగవుతున్నారు. ఈనాటి యువతలో ఓపిక నశిస్తోంది. క్రమశిక్షణ కరువవుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఉచిత పథకాలకు అర్హత ఉండాలి

గ్రామసభలో గందరగోళంలో అయోమయంగా దామెర కుంట ప్రజలున్నారు. అప్లికేషన్ లిస్టు తయారీకే భారీగా ప్రజలు హాజరయ్యారు. సెలక్షన్ లిస్ట్ మాత్రం కాదు. ఉన్నత విద్యావంతులు ఆస్తిపారులు భూమికలిగి వారు కూడా మేము మాకు అర్హత ఉన్నది అంటే మేము సైతం అన్నట్లుగా పరేషాన్ అవుతున్నారు.

-సింగు. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

## ట్రంప్ స్పీడు ఇదేగా!

రెండోసారి అమెరికా అధ్యక్షునిగా ప్రమాణం చేసిన డోనాల్డ్ ట్రంప్ స్పీడుని ఏస్పీడో మీటర్లూ కొలవలేవు. పదవీ బాధ్యతలు తీసుకున్న క్షణమే టన్నులకొద్దీ నిర్ణయాలు చకచకా తీసుకున్నారు. కొన్ని ఎన్నికల్లో చెప్పినవీ, మరి కొన్ని అప్పటికప్పుడే చెప్పినవి. ఆయన సంతకాలతో దేశం లోపలా, బయటా షాకులే. అమెరికాను మళ్లీ ఘనతపొందిన దేశంగా చేస్తానంటూ ఆయన వస్తూనే డజన్ల కొద్దీ ఆదేశాలపై సంతకాలు చేశారు. అందులో గత ప్రభుత్వం ఇచ్చిన 78ఆదేశాల రద్దుతో మొదటిపద్దు మొదలెట్టారు. తర్వాత ముఖ్యమైన నిర్ణయం అమెరికాలో పుట్టిన వారికి ఆటోమేటిక్‌గా వర్తించే పౌరసత్వపు హక్కు రద్దు.తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి వైదొలగడం. పర్యావరణ రక్షణ బాధ్యత పూచీపడాల్సిన పారిస్‌ఒప్పందం నుండి తప్పుకోవడం.

-డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ

## స్వయం ఉపాధికి రుణాలు

పేదరిక నిర్మూలనలో భాగంగా ఏపిప్రభుత్వం బిసిఈ బిసి కులాల్లో అర్హులకుస్వయం ఉపాధినిమిత్తం కొత్తరుణాన్ని లబ్ధిదారుల వాటాలేకుండా ఇవ్వనుంది. హెచ్చుశాతం ఉన్నబిసి కులాల్లో పిల్లలు ప్రతిభతోపాటు నిరుద్యోగులుగా ఉన్నారు. వీరికి కేంద్ర స్థాయిలో ఉద్యోగాల్లో రిజర్వేషన్ పెంచితే మంచిది. దీనికి ఎన్నో సుదీర్ఘ పోరాటాలు చేస్తున్నారు. ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు ఈ మధ్య ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్లో బాగా శ్రమిస్తే ఫలితందక్కుతుంది. ఇంటిపోషణలో యజమానికి కొండంత మేలు, తద్వారా ఆర్థిక,సామాజిక అభివృద్ధి సాధ్యం. ఈ దిశలో రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి నివేదికలతో వారి అవసరాలను, అభిప్రాయాలను ఇవ్వడం, పేదరిక నిర్మూలని చాలా వరకు సాధ్యం చేసే మహోన్నత కార్యక్రమ ఫలాలు ప్రజలకు త్వరగా అందించగలరు.

-బొల్లోజుమెఘనాథం విశాఖపట్నం

## సమన్వయంతో సమస్యకు పరిష్కారం

ఇటీవల ఇందిరమ్మ పేరుతో తీసుకొచ్చిన పథకాల ఉద్దేశం బాగానే ఉన్నప్పటికీ గ్రామసభలలో జరుగుతున్న పరిణామాలు విచారం కలిగిస్తున్నాయి. గ్రామసభలు ఆధిపత్యానికి వేదికలుగా మారుతున్నాయి. అయితే ప్రభుత్వ పథకాల కేటాయింపులో పారదర్శకత ఉండేలాచూడాలి. అంతమాత్రమేకాదు ఉద్యోగులు చేసిన సర్వేలో తప్పొప్పులు చెప్పి సంయమనంతో ఐక్యతగా ముందుకు సాగాలి. సంయమనం ఐక్యతతో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలికా విద్యతోనే దేశ పురోగతి

**సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు,యువ తులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి.బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి.వారు మంచి విద్య,పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం, వరకట్న నిషేధ చట్టం 2006వంటి చట్టాల గురించి తెలియచేయాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగికవేధింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలుఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ,వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక 'బేటీ బచావో బేటీ పడావో' స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు.బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధరకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు,వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛందసంస్థలు బాధ్యులు. సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షి తంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనామొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులువేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీపేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు



కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నోచర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరవవుతున్నది. ఎంతో మంది ఆడపిల్లలు ఈలోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణహత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, ఇది ఇలాగే కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదన లేని వాస్తవం. ఇదేకాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40శాతంపైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికీ అధిక రాష్ట్రాల్లో 40శాతానికి పైగా పదో తరగతి కంటే ముందే బడిమానివేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు.పంతొమ్మిది ఏళ్ల నిండకముందే దాంపత్య జీవితంలో అడుగుపెడుతున్నారు. బాలికల సంఖ్య41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తిస్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలోవున్న 20 దేశాల్లో మన దేశం ఒకటికావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు.ఆడపిల్లలు ప్రతిరంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు,యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి.వారు మంచి విద్య,పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం, వరకట్న నిషేధ చట్టం 2006వంటి చట్టాల గురించి తెలియచేయాలి.వారు సరైనహక్కులుపొంది జీవితంలో అన్నిసవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్లాలి. ●

# జీవన సరళిని మార్చిన శాస్త్రసాంకేతిక విప్లవం

బి. మధుపాళి

వ్యక్తులు, పౌర సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి నమోదు చేసుకోవడానికి విద్య అనే పదునైన సాధనం దోహదపడుతున్నది. విద్య మనందరి ప్రాథమిక హక్కు. "విద్య లేని వాడు వింత పశువు" అన్నారు పెద్దలు. నేడు అత్యాధునిక శాస్త్రసాంకేతికత అద్భుతాలను సృష్టిస్తూ భూగోళాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. ప్రపంచంలోని 820 కోట్ల మానవాళి క్షణాల్లో స్మార్ట్‌ఫోన్ లేదా అంతర్జాల వేదికల్లో కలుసుకోగలుగుతున్నారు. కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)"తో పాటు ఆటోమేషన్ వలయంలో చిక్కి నేటి ఆధునిక మానవుడు తనను తాను మైమరిచిపోతున్నాడు. ఆధునిక విద్య కొరవడిన వ్యక్తి మూగ, చెవిటివాడిగా మిగిలిపోయే దుస్థితులు వచ్చాయి. ప్రజా సంక్షేమ వారధి విద్య మాత్రమే అని తేలిపోయింది. డబ్బుతో సాధించలేనివి విద్యతో సుసాధ్యం అవుతున్నాయి. విద్యావంతుల జనాభా కలిగిన దేశం అభివృద్ధి పథంలో వడివడిగా పయనిస్తున్నది. నాణ్యమైన విద్య కల్పించాల్సిన బాధ్యత ప్రధానంగా ప్రభుత్వాల పైన, తర్వాత ప్రైవేట్ సంస్థల పైన ఆధారపడుతున్నది. విద్య ద్వారా విషయపరిజ్ఞానం, వివేకం, నైపుణ్యాలు, జీవన విలువలు, సాధారణ జ్ఞానం అందుతాయి. ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారాలు, సరళ జీవన విధాన రీతులకు విద్య దోహదపడుతుంది. పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, అసమానతల తొలగింపు, సామాజిక సమ్మిళిత అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక ప్రగతి పరుగులు, కుటుంబ సంక్షేమం లాంటిప్రధాన ప్రయోజనాలు విద్య వల్ల ఒనగూడుతాయి. విద్య ప్రాముఖ్యతను సాధారణ ప్రజలకు వివరించడానికి, సమాజ చైతన్యానికి ప్రతియేటా 24 జనవరి రోజున ఐరాస నేతృత్వంలో 2019 నుంచి ప్రపంచ దేశాలు అంతర్జాతీయవిద్యా దినోత్సవం జరుపుకుంటున్నాయి. ఆటోమేషన్ ప్రపంచంలో మానవ గుర్తింపును సంరక్షించడం అనే అంశాన్ని తీసుకున్నారు. అత్యాధునిక ఏఐతో పాటు ఆటోమేషన్ రంగం



కలిసి మానవుడి జీవన సరళిని సమూలంగా మార్చి వేసే స్థాయి వచ్చింది. మనిషి కనుగొన్న ఏఐఆటోమేషన్ పరిజ్ఞానాలు మానవ గుర్తింపు లేదా హుమన్ ఐడెంటిటీని ప్రశ్నార్థకం చేస్తున్నట్లు తోస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారాలతో ఐరాస సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సుసాధ్యం అవుతున్నది.ఇలా అత్యాధునిక విద్యతో మానవ ప్రగతి వాయు వేగంతో పరుగులు పెడుతున్నది. విద్య ప్రాధాన్యాలను అవగాహన పరచడం, యువత/బాలలకు నాణ్యమైన విద్యను అందించడం, సృజనకు పదును పెట్టడం, వినూత్న అవిష్కరణలకు పట్టం కట్టడం, సమాజ స్థితిగతులు/సవాళ్లను అధ్యయనం చేయడం, జీవనశైలిని మార్చడం, సామాజిక సంబంధాలను ప్రభావితం చేయడం, మన వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయడం, మనిషి ఆలోచనలను కట్టడి చేయడం, జ్ఞాపకశక్తిని పలుచబరచడం, సంక్లిష్ట సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపడం లాంటిచర్చలను అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేదికగా నిర్వహించాలి. మానవుడు అందించిన ఏఐ, కల్పన (అల్‌గారిథమ్స్) గణిత సాంకేతిక సూచనలతో పని చేస్తున్న టెక్నాలజీ, మానవ ఆలోచనలు, భావోద్వేగాలు, సృజన, వినూత్న ఆవిష్కరణలు, అవగాహనలను ఏ నాడు అధిగమించలేదని, మానవ గుర్తింపును లేదా మానవ చాతుర్యాలను మసకబార్చడం అసాధ్యమని తెలుసుకోవాలి. శాస్త్ర సాంకేతిక సృష్టి మనిషి ఇచ్చే ఆదేశాలమీద మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి.విద్యా వృక్షపు వేర్లుచేదుగా ఉన్నప్పటికీ అది అందించే పండ్లు మాత్రం తియ్యగాఉంటాయి. ప్రపంచ సానుకూల మార్పులకు సరైన విద్య అనే పదునైన ఉపకరణం మాత్రమే. విద్యలో పెట్టుబడికి అత్యధిక వడ్డీ చెల్లించబడుతుంది. అజ్ఞాన చీకట్లను చిదిమే ప్రకాశవంతమైన దివ్వె విద్య మాత్రమే. ఒక వ్యక్తి విద్యావంతుడు అయితే అనేక అపూర్వ అవకాశాలు ఆయన వెంట పడతాయి. ఇలాంటి అత్యంత శక్తివంతమైన విద్యను అందరూ సొంతం చేసుకొని, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ అభివృద్ధికి కృషి చేయాలని సవినయంగా కోరుకుందాం. విద్యను అందరికీ అందుబాటులో ఉంచుదాం. ●

# వ్యవసాయ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించలేరా?

తరిగోపుల నారాయణ స్వామి

భారతదేశంలో 60 శాతం పైబడి ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కానీ భారతదేశాన్ని పాలిస్తున్న పాలకులు మాత్రం ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అదే పారిశ్రామిక రంగాన్ని మాత్రం, అనేక ప్రోత్సాహకాలు ఇస్తూ ఆహ్వానిస్తున్నారు. పాలకులు పారిశ్రామికవేత్తలకు భారతదేశంలో వేలాది ఎకరాలు భూమిని కేటాయిస్తూ, విద్యుత్తు, నీరు వంటి మౌలిక వసతులు కల్పించినప్పటికీ, వారు ఏమాత్రం ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ఆ భూమిని పెట్టుబడిగా పెట్టి, వేలాది కోట్లు పారిశ్రామికవేత్తలు అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా సంపాదిస్తున్నారు. కానీ 60శాతం పైబడి ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి మాత్రం పరిశ్రమ హోదా ఇవ్వడం లేదు. కోట్లాది ప్రజలకు ఆహార భద్రతను కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు ప్రోత్సహించకపోతే, భారతదేశంలో ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా కష్టమవుతుంది. వ్యవసాయ రంగంలో ప్రధానమైన సమస్య, గిట్టుబాటు ధర కల్పించడం. రైతులకు పెట్టుబడి పోను అదనపు ఆదాయంకల్పించుట ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. దీనికి ఒకటే మార్గం రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు కచ్చితంగా ప్రభుత్వమే కొనాలి. అప్పుడే రైతుకు పెట్టుబడి పోను అదనపు ఆదాయం కల్పించి ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రభుత్వం ఆహార ధాన్యాలను తిరిగి వినియోదారునికి ఇవ్వడంలో ఒక స్థిరమైన ధరతో ఇవ్వాలి. రైతుకు చెల్లించినటువంటి అదనపు వ్యయం, ప్రభుత్వం సబ్సిడీగా భావించాలి. ఉచిత పథకాల రూపంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలు, రైతుకుసబ్సిడీ రూపంలో ఇవ్వడం తప్పేమీ కాదు. పైగా భారతదేశంలాంటి విశాలమైనటువంటి దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడమే ప్రధానమైన అంశం. ఈ రంగం ప్రధానంగా తుపానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులతో పాటు అతివృష్టి,అనావృష్టి వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నది. వీటి నుంచి రక్షణ పొందడానికి ప్రభుత్వం కేవలం బీమారంగాన్ని మాత్రమే ప్రోత్సహిస్తున్నది. ఈరంగం వలన ఇలాంటి ప్రకృతి విపత్తు నుండి రైతాంగం పూర్తిగా కోలుకోలేదు. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండాలి అంటే పంట ద్వారా రైతుకు ఆదాయం రాని, రాకపోని అంతే ఆదాయం ప్రభుత్వం కల్పించాలి. అప్పుడు భారతదేశం సస్యశ్యామలంగా ఉంటుంది. అప్పుడే అనేకమంది ఈరంగంమీద ఆసక్తి చూపుతారు. ఈ రంగంలో పగలు రాత్రి, ఎండనక వాననక కష్టపడిన రైతు కన్నా దళారీలే అతి సులభంగా అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. ఇది తీవ్రంగా పరిగణించవలసిన అంశం. రైతుల వద్ద వ్యాపారులు అనేకమైన, అక్రమార్గాలలో మోసం చేస్తున్నారు. వీరిమోసాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవలకాలంలోఅనంతపురం జిల్లాలో ఉరవకొండ ప్రాంతంలో కొంతమంది వ్యాపారస్తులు సాంకేతికతను ఉపయోగించి, రైతుల వద్ద బరువులలో భారీ మోసం చేసినట్టు బయటపడినది. అలాగే తేమశాతం ఆధారం చేసుకుని కూడా వ్యాపారస్తులు రైతుల ను మోసం చేస్తున్నారు. రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని, కష్టపడిన రైతుకు తక్కువ ఆదాయాన్నిఇస్తూ, వారుమాత్రం బహిరంగ మార్కెట్లలో అధిక ఆదాయం పొందుతున్నారు. ఇలాంటి వాటి నుండి రైతాంగాన్ని రక్షించాలి అంటే రైతు పండించిన మొత్తంధాన్యాలను ప్రభుత్వం కొనడమే మార్గం. అప్పటివరకు రైతాంగాన్ని వ్యాపారస్తులు మోసం చేస్తూనే ఉంటారు. రైతన్నకి మరో ప్రధాన సమస్య, పంట చేతికి వచ్చినప్పుడు ధర లేకపోవడం, పంట వ్యాపారస్తుని చేతికి వెళ్లగానే, అధిక ధర పలకడం విచిత్రం. దీనికి పరిష్కారం ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ వీలైతే మండల కేంద్రాలలో కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో శీతల గిడ్డంగులను నిర్మించి, రైతాంగం పంటను అందులో భద్రపరచుకొనుటకు అవకాశం కల్పించాలి. ఆసక్తి ఉన్న రైతాంగం శీతల గిడ్డంగులను నిర్మించుకొనుటకు వీలుగా ప్రభుత్వం సబ్సిడీతో లోన్స్ సౌకర్యం కూడా కల్పించాలి. అప్పుడే రైతు పండించిన ధాన్యాన్ని అందులో నిల్వ ఉంచుకొని, తనకు గిట్టుబాటు అయ్యే సమయంలో పంటను అమ్ముకుంటాడు. ఈ రంగంలోఉన్నటువంటి కష్టాలను ఒకసారి మనం పరిశీలిస్తే, వ్యవసాయం చేస్తున్న యువతకు వివాహాలు కూడా కాలేదు. దీనికి కారణం ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ రంగంలో ఉన్న యువతకు పిల్లను ఇచ్చివివాహం చేయకపోవడమే కారణం. ఈరంగం మీద ఎలాంటి భావన ఉన్నదో సమాజానికిమనం అర్థం చేసుకోవచ్చు. ఒక చిన్నపాటి దుకాణం నిర్వహిస్తున్న యువకుడికి ఆడపిల్లను ఇచ్చి వివాహం చేస్తున్నారే కానీ, అనేకమంది ఆకలి తీరుస్తున్న రైతన్న యువతకు ఆడపిల్లల ఇచ్చి వివాహం చేయడానికి వెనుకాడుతున్నారు అంటే,లోకం తీరు ఎంత విచిత్రంగా ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ప్రభుత్వం కచ్చితంగా వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక హోదా ఇవ్వవలసిన ఆవశ్యకత ఉన్నది. అప్పుడే ఈ వ్యవస్థకు శోభిత చేకూరుతుంది. ఈ రంగం ద్వారా కూడా ప్రభుత్వం కొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. వేలాది ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో భూమి ఉన్నది. ఆ భూమిని కొంతమంది వ్యక్తులకు లబ్ధి జరిగే పారిశ్రామిక రంగానికి కేటాయించకుండా, ప్రభుత్వమే ప్రజల ద్వారా ఆ భూమిలో వ్యవసాయం చేస్తే, అందులో కొంతమందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. అంతేకాకుండా, పండించిన ఆహారధాన్యాల వలన ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. శ్రమ వలన ప్రభుత్వం కొంతమందికి ఆదాయం ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఉచితంగా ఇవ్వడం కన్నా అనేక రెట్లు శ్రమను గౌరవించి ఇచ్చినట్లుగా భావించవచ్చు. పాలకులు ఈవిధంగా విభిన్నంగా ఆలోచించి ఏదోఒక రూపంలో ప్రజలకు పని కల్పించి తత్‌ఫలితంగా ఆదాయాన్ని ఇవ్వవలెను. యూరోపియన్ దేశాలలో శ్రమద్వారా మాత్రమే ఆదాయం కల్పిస్తున్నారు .అందుచేత యూరోపియన్ దేశాలలో ఉచితం అనే మాటే వినిపించదు. ●

# కోర్బా గ్యాంగ్‌రేప్ కేసులో ఐదుగురికి మరణశిక్ష

## ఆరోగ్య కారణాలరీత్యా ఒకరికి జీవిత ఖైదు



**కోర్బా, జనవరి 23:** పదహారేళ్ల బాలికపై సామూహిక అత్యాచారంచేసిన కేసులో దోషులు ఐదుగురికి స్థానిక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. ఆమెపై సామూహిక అత్యాచారం చేయడంతోపాటు ఆమె కుటుంబసభ్యులు ఇద్దరిని దారుణంగా హత్యచేసిన కేసులో స్థానిక కోర్టు ఈశిక్ష విధించింది. సంత్రామ్ మంజ్‌వార్, అబ్దుల్ జబ్బార్, అనిల్‌కుమార్ సారథి, పరదేశిరామ్, ఆనంద్‌రామ్ పాణికలు ఈకేసులో దోషులుగా నిర్ధారించారు. ఐపిసిలోని 302, 376(2)(జి)సామూహిక అత్యాచారం, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం, మైనర్లపై లైంగిక దాడుల నిరోధక చట్టం పోక్సో వంటివి నమోదు చేసారు. కోర్బాజిల్లాలోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఈమేరకు గురువారం తీర్పును వెలువరించింది. నిందితులు ఆరుగురిలో ఉమాశంకర్ యాదవ్‌కు జీవిత ఖైదు విధించారు. ఆతనికి ఆరోగ్య కారణాలరీత్యా మరణశిక్ష కాకుండా జీవితఖైదు విదించినట్లు తెలిపారు.

ఈ మరణశిక్షలను ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ధృవీకరించాల్సి ఉంది. వచ్చే సోమవారం నాటికి అధికారిక కాపీ వెలువరిస్తామని కోర్టులోప్రకటించారు. తండ్రిఎదుటే ఆ 16ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారంచేసారు. హత్యకు ముందు ఈ దారుణానికి ఒడిగట్టారు. వారిని ఎట్టిపరిస్థితుల్లోను క్షమించకూడదని మరణశిక్ష ఒక్కటే మార్గమని, జీవితఖైదు వారికి తక్కువేనని జడ్జి వ్యాఖ్యానించారు. సంత్రామ్ అబ్దుల్ జబ్బార్ ఒకరితర్వాత ఒకరు ఆ బాలికపై అత్యాచారం చేసారని, మిగిలిన నిందితులుకూడా వారికి మద్దతిస్తూ ఈచర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అమానవీయమైన చర్యలకు పాల్పడ్డారని, అత్యంత హేయకరమైన జగుప్సాకరమైన పిరికిపందల చర్యలకు పాల్గొనడంతోపాటు ముగ్గురు అమాయకులను అందులోనూ బలహీనులను చంపివేసారని, వారి కుతితీర్చుకోడానికి అహంకారం ప్రదర్శించేందుకే ఇలాచేసారని చెపుతున్నారు. నిందితులు బాలికతండ్రితోపాటు మూడున్నరేళ్ల బాలికను కూడా హత్యచేసారు. అదనపు సెషన్స్ జడ్జి డా.మమతా భోజ్వాని నిందితులకు ఇదే సరైన శిక్ష అని అభిప్రాయపడ్డారు. 2021జనవరి 29వ తేదీ ఈ దారుణ సంఘటన జరిగింది.

నిందితులు పహాడి కోర్వా గిరిజన తెగకు చెందినవారు కాగా మంజ్‌వార్ వారికి లిఫ్ట్ ఇవ్వడంతో వారంతా ఇంటికి బయలు దేరారని, బాలిక తండ్రిని 2020నుంచి మంజ్‌వార్ పనిలో పెట్టుకున్నాడు.కోర్బై గ్రామం వద్ద ఆపి మంజ్‌వార్ మద్యంసేవించాడని, మరో ఇద్దరు ఆతనితో చేరారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. గఢుప్రోడా ప్రాంతంలోని దట్టమైన అటవీప్రాంతానికి తీసుకువెళ్లి 16 ఏళ్ల బాలికపై అత్యాచారంచేసారని ఆరోపించింది.


టీనేజి బాలికపై రాళ్లతో దాడిచేసి చంపివేసారని, కోర్బాజిల్లాలోని లెమ్రూ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈ సంఘటన జరిగింది. మంజ్ వార్ తన రెండో భార్యగా ఉండాలని బాలికను వత్తిడిచేసాడని, బాలిక కుటుంబం అభ్యంతరం చెప్పిందని, దీనితో నిందితుడు ఐదుగురు సహచరులు కూడా ఆమెను బలాత్కరించి చంపారని, ఆమెతోపాటు ఆమె ఇద్దరికుటుంబసభ్యులను కూడా చంపేసారని ఆరోపించారు. నిందితులు ఇలాంటి ఘోర చర్యలకు పాల్పడ్డారని, వారిని సమాజంలోకి అనుమతిస్తేమళ్లీ ఇలాంటి చర్యలకే పాల్పడతారని ప్రాసక్యూషన్ వాదిస్తూ వారికి మరణశిక్షే సరైన శిక్ష అని వాదించింది. జాతీయస్థాయిలో నిరసన వెల్లువెత్తి ఈ సంఘటన ఆందోళనలకు దారితీసింది. కేసుపూర్వాపరాలను పరిశీలించిన తర్వాత నిందితులకు మరణశిక్ష ఒక్కటే సరైన శిక్షఅని ఉమాశంకర్ మినహాయించి మిగిలిన ఐదుగురికి కూడా మరణశిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తిప్రకటించారు.



# అభివృద్ధిలో మాజీ సిఎం షీలాదీక్షిత్‌ను మించినవారులేరు!

## ప్రచారంలో ప్రధాని మోడీ, కేజ్రీవాల్‌పై రాహుల్ విసుర్లు

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశరాజధాని ఢిల్లీకి మాజీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ తరహా సుపరిపాలన అవసరమని అవాస్తవ ప్రచారాలతో పరిపాలన కాదని, ప్రధానిమోడీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ల కల్లబొల్లి హామీలతో కాదని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, కాలుష్యం, అవినీతి అంశాలతోప్రధానంగా రాహుల్ తన ప్రచారానికి సంబంధించిన విడియోను ఫేస్‌బుక్‌లో పోస్టుచేసారు. నాసిరకం నిర్మాణాలు, మురికి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, వాతావరణ కాలుష్యం, అవినీతితో ఢిల్లీప్రభుత్వం నిండిపోయిందని ఢిల్లీ ప్రజలకు సుపరిపాలన అందడంలేదని కాంగ్రెస్ మాజీ ఛీఫ్ అన్నారు. ఆనాటి సిఎం షీలాదీక్షిత్ చేసిన నిరంతర అభివృద్ధి తరహా మోడల్ ఇపుడు ఢిల్లీకి అవసరమని అంతేకానీ పబ్లిక్ రిలేషన్స్ మోడల్‌తో ఉన్న మోడీ, కేజ్రీవాల్ ప్రభుత్వాలు కాదని రాహుల్ స్పష్టంచేసారు. అస్వస్థతకు గురికావడంతో సదర్‌బజార్‌లో బహిరంగసభలో పాల్గొనలేకపోయారు. అయితే పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అస్వతస్థత కారణంగానే జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ ర్యాలీ నిర్వహిస్తున్న కర్ణాటకలోని బెలగావికి కూడా వెళ్లలేకపోయారు. అంతకుముందు ఇదేనెలలో ప్రధానిమోడీపైన, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌పైనా విమర్శనాస్త్రాలతో ప్రనచారంలో చెలరేగిపోయారు. వారికి వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు అవసరం లేదని ఎద్దేవాచేసారు. తన మొదటి బహిరంగసభలోనే కేజ్రీవాల్‌పై రాహుల్ విమర్శల దాడి ప్రారంభించారు. ఆ తర్వాతప్రధానిమోడీపైనా విమర్శలు గుప్పిస్తూ వాతావరణకాలుష్యం, అవినీతి, ద్రవ్యోల్బణం ఢిల్లీలో స్థిరాస్తులుగా మారిపోయాయన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే ఢిల్లీలో కులగణన నిర్వహిసానతమని అన్నారు. షీలాదీక్షిత్ మూడుపర్యాయాలు సీఎంగా చేసిన సమయంలో ఉన్న అభివృద్ధి ఎనలేనిదని కేజ్రీవాల్‌కానీ, బిజెపి కానీ కాంగ్రెస్ రికార్డును సమంచేయలేవని ఎద్దేవాచేసారు.



# నా నాయకత్వంలో ఉక్రెయిన్ సంక్షోభం వచ్చేది కాదు..

## యుద్ధాలపై ట్రంప్ వ్యాఖ్య

**మాస్కో, జనవరి 23:** మూడేళ్ల కాలంగా ఉక్రెయిన్, రష్యా యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ముగించేలా ఒప్పందానికి రష్యా ముందుకు రాకపోతే ఆ దేశంపై ఆంక్షలు విధిస్తానని అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీనిపై తాజాగా పుతిన్ ప్రభుత్వం స్పందించింది. ఆ మాటల్లో కొత్తేం లేదని అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అన్నారు. అలాగే పుతిన్‌తో తాను చర్చలకు సిద్ధంగా ఉన్నానని ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై పెస్కోవ్ స్పందిస్తూ పరస్పర గౌరవప్రదమైన చర్చలకు సిద్ధంగా ఉన్నాం. అందుకు సంకేతాల కోసం ఎదురుచూస్తున్నాం. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు అని బదులిచ్చారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ముగిస్తానంటూ అమెరికా కొత్త అధ్యక్షుడు పలుమార్లు ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ట్రంప్, పుతిన్ ఫోన్‌కాల్‌లో మాట్లాడుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే వైట్ హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలు కాకూడదు. నేను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు త్వరలోముగింపు పలుకుతా. పుతిన్‌తో నాకు చాలా బలమైన అవగాహన ఉంది. చాలా తెలివైన వ్యక్తి. ఆయనకు అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌పై గౌరవం లేదు. పుతిన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా. కీవ్‌తో శాంతి ఒప్పందంపై చర్చలకు రాకపోతే రష్యాపై ఆంక్షలు విధిస్తా అని ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# 10 కోట్లు దాటిన మహాకుంభ్ భక్తులు!



**మహాకుంభ్‌నగర్, జనవరి 23:** ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభ్‌లో ఇప్పటివరకూ పదికోట్లమందికిపైగా యాత్రీకులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అదికారిక గణాంకాలు విడుదలయ్యాయి. గంగా యమున, సరస్వతి నదుల సంగమం అయ్యేచోట యుపిలో ఈ మహాకుంభ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. గురువారం 12 గంటల సమయానికి పదికోట్లమంది భక్తులు స్నానమాచరించినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 13వ తేదీనుంచి ప్రారంభించిన ఈ పవిత్రమహాకుంభ్ ఫిబ్రవరి 26వ తేదీవరకూ కొనసాగుతాయి. యాత్రీకులు రానురాను పెరుగుతున్నారని, పుణ్యస్నానాలుచేసేందుకే ఎక్కువ మంది వస్తున్నట్లు తెలిపారు. ఇక పండుగలు పవిత్ర దినాలు ఉన్నందున ఈ సంఖ్య మరింతపెరుగుతుందని అధికారులు చెపుతున్నారు. యోగి ప్రభుత్వం మహాకుంభ్‌కు ఈ సారి 45కోట్లమందికిపైగా యాత్రీకులు రావచ్చని అంచనావేసింది. దేశవ్యాప్తంగానే కాకుండా వివిధ దేశాలనుంచి కూడా వచ్చి భక్తులు త్రివేణిసంగమంలో స్నానమాచరిస్తున్నారు. ఒక్క గురువారమే 30 లక్షలమంది స్నానమాచరించారు. పదిలక్షలమంది కల్పవసిస్ ఇతర భక్తులు వీరిలో ఉన్నట్లు తేలింది. ఒక్క మకరసంక్రాంతి రోజుననే 3.5 కోట్లమంది స్నానమాచరించారు. పౌష్ పూర్ణిమ రోజున కూడా 1.7 కోట్లమంది స్నానం చేసారని అధికారులు తెలిపారు. నగరంలో జనవజీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేసారు. జిల్లా యంత్రాంగం ఆంక్షలు కేవలం మహాకుంభ్‌ప్రాంతానికి మాత్రమే పరిమితంచేసారు.



# ఎవరీ ఉషావాన్స్?

## గూగుల్‌లో తెగ వెతికిన అమెరికన్లు

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ తన ఆహార్యంతో ఉషావాన్స్ అందరి దృష్టిని ఆకర్షించారు. అమెరికా నూతన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఆమె గురించి తెలుసుకొనేందుకు అమెరికన్లు ఆసక్తి చూపిస్తున్నారు. మతం, పౌరసత్వం వంటి వక్తిగత సమాచారం కోసం గూగుల్‌లో సెర్చ్ చేశారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్ని యాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేశారు. న్యాయవిభాగంలో సుదీర్ఘకాలం పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జెడి వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే పరస్పరంఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జర గడం విశేషం. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. తన కెరీర్ అడుగడుగునా ఆమె అండగా ఉంటుందని వాన్స్ గతంలో వెల్లడిం చారు.భర్త క్రిస్టియానిటీ, ఆమె హిందూ మతాన్ని అనుసరిస్తున్నారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈహక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూ టివ్ ఆర్డర్ జారీ చేశారు. జన్మతః పౌరసత్వం పొందిన ఉషా వాన్స్‌పై ఈ ఆర్డర్ వల్ల ఎలాంటి ప్రభావం ఉండదు. అది అమలులోకి వచ్చిన తర్వాత పుట్టిన పిల్లలకు మాత్రమే ఆ నిబంధన వర్తిస్తుంది. ఇదిలా ఉంటే.. జెడి వాన్స్ ప్రమాణ స్వీకార సమయంలో ఆమె తన ముగ్గురు చిన్నారులను చూసుకుంటూ.. మరోవైపు భర్త పక్కనే ఉంటూ ప్రతి ఒక్కరిని ఆకర్షించారు.

# లాస్ ఎంజెలెస్‌లో మరోసారి కార్చిచ్చు

## గంటల వ్యవధిలోనే వేల ఎకరాలకు దవానలం



**కాలిఫోర్నియా, జనవరి 23:** అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా ఆరిపోలేదు. దీనికితోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలుచెలరేగాయి. దీంతో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కాస్టాయిక్ లేక్ సమీపంలోని కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇవి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే 8 వేలకుపైగా ఎకరాలకు వ్యాప్తించినట్లు తెలిపారు. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే నివాసాలను ఖాళీ చేయాలని హెచ్చరించారు.

కాస్లాయిక్ లేక్ సమీపంలో బుధవారం ఉదయం (అమెరికా కాలమానంప్రకారం) పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ అగ్నికీలలు 39 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను, పొదలను బూడిద చేశాయని అధికారులు వెల్లడించారు. తాజా కార్చిచ్చు మొదలైన ప్రాంతం.. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ప్రాంతాల్లో మంటలు ఇంకా ఆరలేదు. దీనికితోడు, దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు మరింత ప్రమాదకరంగా మారాయి. గాలి బలంగా వీస్తుండటంతో మంటలు ఒకచోటు నుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి. అగ్నికీలల తీవ్రత దృష్ట్యా మంటలను అదుపు చేయడం అతికష్టంగా మారిందని అధికారులు వెల్లడించారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తాజా కార్చిచ్చుతో దాదాపు 50 వేల మందికిపైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గురువారం నాటికి ఇది గంటకు 96 కిలోమీటర్లకు పెరగొచ్చని అంచనావేస్తున్నారు. ఇప్పటికే విమానాలతో వాటర్‌బాంబులను జారవిడుతూ మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజెలెస్‌లోని హాలీవుడ్ సహా పలుప్రాం తాల్లో భీకరకార్చిచ్చు చెలరేగిన సంగతి తెలి సిందే. ఆ మంటల ధాటికి 14 వేల నిర్మాణాలు బూడిదయ్యాయి. 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పాలిసేడ్స్‌లో మంటలను 68 శాతం అదుపు చేయగా.. ఈటన్‌లో ఫైర్‌ను 91 శాతం అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, గాలుల కారణంగా ఇవి మళ్లీతీవ్రమవుతున్నాయి.

# దేశాన్ని కుదిపేసిన రైలు ప్రమాదాలు!

**న్యూఢిల్లీ, జనవరి 23:** గత కొంతకాలంగా రైలు ప్రమాదాలు ప్రయాణికులను కలవరానికి గురిచేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా రైళ్ల పట్టాలు తప్పడం, మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబయికి వెళ్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు జల్గావ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రైలు పచోరాపర్ధాడే స్టేషన్ సమయంలో మంటలు చెలరేగాయని ప్రచారం జరిగింది. దాంతో పలువురు ప్రయాణికులు రైలు నుంచి దూకేశారు. ఓవైపు రైలు వెళుతున్న సమయంలోనే కొందరు ప్రయాణికులు దూకడంతో పక్క ట్రాక్‌పై నుంచి వెళుతున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్‌వెళ్లడంతో ఢీకొనడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో దాదాపు 13మంది వరకు దుర్మరణం పాలవగా పలువురు గాయపడ్డారు. గత కొన్ని సంవత్సరాల్లో జరిగిన రైలు ప్రమాదాలను పరిశీలిస్తే.. 6 జూన్ 1981 రోజున బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు వంతెన దాటుతుండగా భాగమతి నదిలో పడిపోయింది. ఈప్రమాదంలో 750మంది దుర్మరణం చెందారు. 20 ఆగస్టు 1995 రోజున ఫిరోజాబాద్ సమీపంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తం ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. ఈ ఘటనలో 305 మంది ప్రయాణికులు చనిపోయారు. 26 నవంబర్ 1998 రోజున జమ్మతావి ఎక్స్‌ప్రెస్ రైలు పంజాబ్‌లోని ఖన్నా వద్ద పట్టాలు తప్పి ఫ్రాంటియర్ గోల్డెన్‌టెంపుల్ మెయిల్ మూడు కోచ్‌లను ఢీకొట్టింది. ఈ ఘటనలో 212 మంది మృతి చెందారు. 2 ఆగస్టు 1999 రోజున కతిహార్ డివిజన్‌లోని గైసల్ రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపుత్ర మెయిల్ స్టేషనరీ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 285 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు.

# జమ్మూకాశ్మీర్ మరణాలకు కారణం విషపూరిత పదార్థాలు

## వెల్లడించిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ, జనవరి 23:** జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న మిస్టరీ మరణాలపై కేంద్రమంత్రి జితేంద్రసింగ్ స్పందించారు. వీటికి అంటువ్యాధి కారణం కాదని వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. జమ్ము కాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో 17 మంది అనూహ్యరీతిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలకు బ్యాక్టీరియా, వైరస్ కారణం కాదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయింది. కొన్ని విషపూరిత పదార్థాలను గుర్తించాం. అవి ఏమిటో నిర్ధారించే దిశగా దర్యాప్తు జరుగుతోంది. ఇతర కోణాలను కూడా వదిలిపెట్టడంలేదు. ఏదైనా కుట్ర ఉందని తేలితే తగిన చర్యలు తీసుకుంటాం అని మంత్రి వెల్లడించారు.

ఇదిలా ఉంటే బుధాల్ గ్రామాన్ని ఇప్పటికే అధికారులు కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించారు. ఇకపై గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ సమావేశాలు జరపకూడదని నిషేధాజలు జారీ చేశారు. అయితే బాధిత కుటుంబాలు, వారి సన్నిహితులు ప్రభుత్వ అధికారులు అందించే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, వారి ఇళ్లలో ఉన్న ఇతర పదార్థాలను వినియోగించకూడదని హెచ్చరికలు జారీ చేశారు.

కేసు దర్యాప్తులో భాగంగా బాధిత కుటుంబాల ఇళ్లలోని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని పరీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. 11 మందితో కూడిన బృందం ఈ మిస్టరీ మరణాలపై దర్యాప్తు చేస్తోంది.

# గగన్‌యాన్ పరీక్షలో కీలక పరిణామం



**శ్రీహరికోట (తడ), జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగించనున్న గగన్‌యాన్-1 ప్రయోగానికి సంబంధించి కీలక పరిశోధన పూర్తి చేశారు. ఇప్పటికే వివిధ అంశాలుగా గగన్‌యాన్ ముందస్తు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ ఏడాది షార్ నుంచి మానవ రహిత గగన్‌యాన్-1 మిషన్‌ను ఇస్రో ప్రయోగించాలని వడివడిగా అడుగులు వేస్తోంది. కేవలం ప్రయోగం తర్వాత మాత్రమే కాకుండా అంతరిక్షం నుంచి క్రూమాడ్యూల్‌ను స్వేచ్ఛగా వదిలిన తర్వాత జరిగే పరిణామాలు అనుకూలంగా ఉండాలని కొన్ని పరీక్షలు చేపట్టింది. ఇందులో భాగంగా క్లిష్టమైన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టంను రోబోలతో వెళ్లే క్రూ మాడ్యూల్‌తో విజయవంతంగా అనుసంధానం చేసింది. ఇస్రో ఎల్‌పిఎస్‌సి వద్ద ఈ కీలక ఘట్టాన్ని పూర్తి చేసి అనంతరం విఎస్ఎస్‌సికి పంపించారు. అక్కడ కొన్ని పరీక్షలు, ముఖ్యంగా విద్యుత్ వినియోగం వంటి కార్యక్రమాలను పరిశోధన చేసి అనంతరం బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి ఆఖరుగా గగన్‌యాన్ ప్రయోగం జరిపే శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్ సెంటర్‌కు తీసుకొస్తారు. ఈ పరికరం అంతరిక్షంలోకి క్రూమాడ్యూల్‌ను తీసుకెళ్లిన తర్వాత భూమి దిశగా వచ్చేటప్పుడు వేగ నియంత్రణ, పారాచూట్ల సాయంతో నెమ్మదిగా సముద్రంలోకి దిగేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉంటుంది. కిందకు పడేటప్పుడు మొదట రోబోలు గాని, అనంతరం వ్యోమగాములుగాని ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా, సూటిగా భూ వాతావరణంలోకి ప్రవేశించి వారికి రక్షణ కల్పించడం ఈ పరిశోధన లక్ష్యం.

### 29న 100వ రాకెట్ ప్రయోగం

శ్రీహరికోట నుంచి ఈ నెల 29న ఉదయం జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. భారతీయ నావిగేషన్ ఉపగ్రహాల శ్రేణిని పెంపొందించడం, మన వాహనాల దిక్సూచికి మార్గం ఏర్పడేలా నావిక్ ఉపగ్రహాన్ని రూపొందించి జిఎస్ఎల్‌వి-ఎఫ్15 ద్వారా ప్రయోగిస్తున్నారు.

# నిజంగా పొడిచాడా లేక పొడిచినట్లు నటించాడా?

## సైఫ్ ఆలీఖాన్‌కు కత్తిపోట్లపై మంత్రి నితేష్ రాణే



**పూణె, జనవరి 23:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికి పాల్పడినట్లు చెపుతున్న బంగ్లాదేశ్ నిందితుడు నిజంగానే సైఫ్‌ను పొడిచాడా లేక పొడిచినట్లు నటించాడా అన్న అనుమానాలు పెరుగుతున్నాయని మహారాష్ట్ర మంత్రి నితేష్‌రాణే అనుమానం వ్యక్తంచేసారు. దాడికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే అసలు నిజంగా దాడిజరిగిందా లేక చిత్రంలో నటిస్తున్నట్లు జరిగిందా అని ఆయన వ్యాఖ్యానించారు. పూణెలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అసలు నిజంగా సైఫ్‌ను పొడిచాడా లేక నటించాడా అన్నది కూడా నిర్ధారణ కావాల్సి ఉందన్నారు. బంగ్లాదేశీయులు ముంబయిలో ఏంచేస్తున్నారో ఈసంఘటన రుజువుచేసిందని, రోడ్లక్రాసింగ్‌వద్ద ఉండేవారిని ఇపుడు వారు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నారని గుర్తుచే సారు. అవసరం అయితే సైఫ్‌నుతీసుకెళ్లినా తీసుకుపోతారని అన్నారు. వ్యర్థాలను తొలగించడం మంచిదేనని, ఆసుపత్రినుంచి బయటకు వచ్చేటపుడు సైఫ్‌ను చూసానని పరిస్థితులుచూస్తే ఆతడిని పొడిచారా లేక సైఫ్ యాక్టింగా అన్నది అర్థం కాలేదని రాణే అన్నారు. నడుసునడుస్తూ డ్యాన్సులు చేసిన సైఫ్ అంతత్వరగా కోలుకోగలరా అని సందేహాలు వ్యక్తంచేసారు. ఆయనకు తోడు కేంద్ర మంత్రి నారాయణ్‌రాణె ఎన్సీపీ నాయకులు సుప్రియా సూలే, జితేంద్ర అవధ్‌లను కూడా విమర్శించారు. సైఫ్ ఆలీఖాన్, షారూక్‌ఖాన్, నవాబ్ మాలిక్‌లపై ఆందోళన వ్యక్తం చేయడాన్ని కేంద్ర మంత్రి తప్పుపట్టారు.ఒక హిందూ నటుడు తనకు అవమానం జరిగిందని వాపోయినా పట్టించుకోని నాయకులు ఇపుడు విచారం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సైఫ్ లలీఖాన్, షారూక్‌ఖాన్ ఇలా ఎవరైనా ఇబ్బందిపడితే ప్రతిఒక్కరూ వారిగురించే ప్రస్తావిస్తుంటారని, ఒక హిందూ నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ హింసకుగురయితే ఏఒక్కకరు కూడా ముందుకురా లేదని ముంబయి జీతుద్దీన్, బారామతి తాయ్‌లు అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.



వార్డు సభలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్‌రూరల్/హుస్నాబాద్‌టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్‌కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు చేర్పుల ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పలు వార్డులో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు హాజరైన ఆయన 15వ వార్డులోని ప్రజాపాలన వార్డు సభలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసే సం క్షేమ పథకాల విషయంలో రాజకీయ నాయకులు, మంత్రి, ఎమ్మెల్యేల ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీఒక్కరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను న్యాయపరంగా, పారదర్శకంగా మంజూరు చేస్తామన్నారు. 2 లక్షల వరకు రుణం తీసుకుని మాఫీ కాని రైతుల రుణ మాఫీ మార్చిలో షెడ్యూల్‌పెట్టి మాఫీ చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ సమస్యను పరిష్కరించే బాధ్యత తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. బ స్టాండ్ ఆవరణలో గురువారం మంత్రి పొన్నం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సంచారచేపల విక్రయాల వాహనాన్ని అంతకపేటకుచెందిన శ్రీలక్ష్మి, కాశబోయిన సంగీతబృందం సభ్యులకు అందజేశారు.

# పని ఒత్తిడిలో ఉన్నా ఫిట్‌నెస్‌కు సమయాన్ని కేటాయించాలి

### పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** హైదరాబాదు సిటీ పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 విజయోత్సవ ముగింపు వేడుకలు గోషామహల్ పోలీసు స్టేడియంలో అద్బుతంగా జరగాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జరిగిన పురుషులు, మహిళలు 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, గుర్రాల జంపింగ్, పెగ్గింగ్, అబ్బుర పరిచే నృత్య ప్రదర్శనలు, దేశభక్తి గీతాలతో అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో విజేతలకు ట్రోఫీలు, పతకాలు ప్రదానం చేశారు. నాలుగు రోజులుగా జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ హెడ్ క్వార్టర్స్ అన్నింటిలోను మొదటి విజేతగా, టాస్క్‌ఫోర్స్ జట్టులకు రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శాంతికుమారి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ పోలీసుల వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహణ, చేస్తున్న కృషి చాలా బాగుంది అని కొనియాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడా సమయము ఉండాలి అన్నారు. పోలీసులు ఎంత పని వత్తిడిలో ఉన్నా ఫిట్ నెస్ కోసం సమయాన్ని కేటాయించాలని అన్నారు. క్రీడలు ఆడడము వలన శారీరకంగా కాకుండా మానిసికంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరికొన్ని నిర్వహించాలి సూచించారు.

సివి ఆనంద్ మాట్లాడుతూ ఉద్యోగుల పోటీ తత్వాన్ని, క్రీడా స్పూర్తిని చూసి వారిని కొనియాడారు. క్రీడల వలన సంకల్ప శక్తి, ఒడిదుడుకులను అధిక మించే సామర్థ్యాన్ని పెంచి ,ఆత్మ విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సక్సెస్ చేసినందుకు అధికారులను ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో హైదరాబాదు సిటీ పోలీసుకు చెందిన దాదాపు 2000 మంది పురుషులు మహిళలు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్నారని అన్నారు. మరి కొన్నిరోజుల్లో స్టేట్ లెవల్‌లో ఛాంపియన్ షిప్‌లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి లాఅండ్ ఆర్డర్ అడిషనల్ సిపి విక్రమ్‌సింగ్ మాన్, ఐపిఎస్ అధికారులు నందితా మాన్, ట్రాఫిక్ అడిషనల్ సిపి పి.విశ్వప్రసాద్, అడ్మిన్ జాయింట్ సిపి పరిమళ హానా నూతన్, డిసిపి రక్షిత కృష్ణ మూర్తి ఇతర విభాగాల అధికారులు, క్రీడల్లో పాల్గోన్న ఉద్యోగులు పాల్గొన్నారు.




పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు వేడుకల కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

## నేడు టెట్ 'కీ' విడుదల.. నెలాఖరుకు ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్) ఫలితాలు ఈ నెలాఖరుకు విడుదల కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ 'కీ' శుక్రవారం విడుదల కానుంది. ఈ నెల 27 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ తుది కీ ఖరారు చేసి ఫలితాలను ప్రకటించనున్నారు. ఈనెల 2న ప్రారంభమైన టెట్ పరీక్షలు పది రోజుల పాటు 20 సెషన్లలో నిర్వహించారు. టెట్ పరీక్షలకు మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 2,05,278 మంది(74.44 శాతం) హాజరయ్యారు. టెట్ పేపర్ 1కు 94,327 మంది దరఖాస్తు చేసుకోగా, 69,476 మంది(73.65 శాతం) హాజరు కాగా, పేపర్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్‌కు 93,263 మంది దరఖాస్తు చేసుకోగా, 69,390 మంది(74.40 శాతం), పేపర్ 2 సోషల్ స్టడీస్‌కు 88,163 మంది దరఖాస్తు చేసుకోగా, 66,412 మంది(75.33 శాతం) హాజరయ్యారు.

## బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రతి బిసి కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు కేటాయించాలని, అందుకు బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్లకు ఇచ్చే రుణాల కోసం 4వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురువారం బిసి భవన్‌లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మణికంఠ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి కులాల అభివృద్ధికి ప్రతి బిసి కుటుంబానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తూ బిసి 'బంధు పథకం' ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న 12 కుల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని, అలాగే 30 కులాలకు కార్పొరేషన్లు లేవు. వీటికి కూడా చైర్మన్లు, ఇతర పాలక మండళ్లతో పూర్తిస్థాయిలో కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్‌సీస్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తు చేసుకున్నవారిందరికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.



డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి నేతలు

## మెడికల్ మాఫియా దందాను అరికట్టాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రైవేట్, కార్పోరేట్ మెడికల్ మాఫియా దందాను అరికట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి కార్యదర్శి కే.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కోఠిలోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించి, కార్యాలయంలోకి చొచ్చుకెళ్లున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలని, రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి, మందుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ఆసుపత్రులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం స్పందించి, వైద్య ఆరోగ్యశాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు టి.సత్యప్రసాద్, శ్రీమాన్, షేక్ మహ్మద్, పి.శివకుమార్, మజీద్ అలీఖాన్, మధు, కళ్యాణ్, అనిల్‌కుమార్, శేఖర్, వీరేశ్, భాను, సంజయ్, నగేష్, శివకుమార్, జెట్టి శ్రీనివాస్, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు రూ.20 కోట్లు మంజూరు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద 20 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. రాష్ట్రంలో నిలిపివేసిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరించనున్నట్లు ఇటీవలే ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి విడతలో భాగంగా 20 కోట్ల రూపాయల మేర నిధులు మంజూరు చేస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పంట దిగుబడి పెంచేలా ప్రభుత్వం రైతాంగానికి అధునాతమైన యంత్ర పరికరాలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. యాసంగి పంట కాలం నుంచే రైతులకు 50 శాతం రాయితీపై పంపిణీ చేయాలనే దిశగా చర్యలు చేపట్టారు. కొన్నేళ్లుగా ఈపథకం నిలిచిపోవడంతో రైతులు పంటదిగుబడికి ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. కాంగ్రెస్ హయాంతో ఇలాంటి సమస్యలు ఉండకూడదని నిర్ణయించారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న పోలీసులు

### డిజిపి డాక్టర్ జితేందర్



మాట్లాడుతున్న డిజిపి డాక్టర్ జితేందర్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోలీసులు పనిచేస్తున్నారని డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్‌ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు వచ్చిన డిజిపి జితేందర్ సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతులో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మంచి పరేడ్ గ్రౌండ్ రావడం శుభ సూచకమన్నారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర తీసుకు వెళ్తానన్నారు. ఆరోగ్య భద్రత కోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు తెలిపారు. మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారని అన్నారు. ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని వివరించారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉందని, టెక్నాలజీని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసులను త్వరితగతిన ఛేదించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ శాఖకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని చెప్పారు. సైబర్ క్రైమ్‌తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశామని, 300 కోట్లను వేరే అకౌంట్‌లలోకి వెళ్లకుండా అడ్డుకున్నామని తెలిపారు. మెదక్ ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలో ఉండే వ్యక్తులని, పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో సీసీ టీవీలు పని చేయడం లేదని, మండల కేంద్రంలో సిసి టీవీ నిర్వాహణకు సహకరించాలని డీజీపీని ఎంపీ కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటకరంగ ప్రోత్సాహానికి రసరంజని ఆడియన్స్ క్లబ్

### ప్రభుత్వ పూర్వ సలహాదారు కె.వి.రమణాచారి



మంజుభార్గవిని స్మారక పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, రామకోటేశ్వరరావు, విజయభాస్కర్, విజయలక్ష్మి, కామేశ్వరరావు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 23, ప్రభాతవార్త :** రసరంజని ఆధ్వర్యంలో ప్రతీనెలాఖరులో టిక్కెట్‌కొని నాటకం చూడండి అనే నినాదంతో ప్రదర్శిస్తున్న నాటకాలను చూడడానికొచ్చిన ప్రేక్షకుల అనుభూతిని అక్షరరూపంతో స్ఫూర్తి కలిగించడంతోపాటు నాటకరంగం, కళాకారుల్ని మరింతగా ప్రోత్సహించడానికి ఏప్రిల్ మాసం నుండి ఆడియన్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ప్రకటించారు. మహిళలు నాటకాలు వ్రాయాలనే ఆలోచనను రేకెత్తించి నాటకం రాయడం ఎలా కథా రచయిత్రులకు రసరంజని, సరసిజ సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజుల ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటుకు ప్రోత్సాహం అందించిన ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మికి అభినందనలు తెలిపారు. ఈ శిబిరానికి ఔత్సాహిక రచయిత్రులు 30మంది రావడం, అందులో కనీసం 10మందైనా నాటకాలు వ్రాస్తే బాగుంటుందని, శిక్షణా శిబిరం ఉపయోగపడిందని ఆనందిస్తామన్నారు. మీరు రాయడమ్మా నాటకాలు.... ఈ సమకాలీన సమాజంలోని స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని రాయండి, నాటకాయిత అంతటికి ఆడవాళ్లే మూలమని చెప్పిన సాయిమాధవ్ నినాదం శిలాక్షరంగా భావించాలని సూచించారు. అనుకోవడం, ఆచరించరింపజేసే ఆలోచన, ఆలోచనని కార్యాచరణగా రూపొందించడం, రూపొందించినదాన్ని సాధించడం వేరని, అలా సాధించి సఫలీకృతమవ్వడం రసరంజని విజయమని భావిస్తూ ఔత్సాహికులు ముందుకొస్తే మరిన్ని ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించడానికి రసరంజని ఎల్లకాలం సమాయుక్తమై ఉంటుందని సంస్థ అధ్యక్షుడుగా డా. కె.వి.రమణాచారి హామీనిచ్చారు. రసరంజని, సరసిజ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం అత్తలూరి విజయలక్ష్మి నిర్వహణలో ప్రముఖ రంగస్థల నటుడు డి.రామకోటేశ్వరరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, గౌరవ అతిథులుగా ఆచార్య డి.ఎస్.ఎన్.మూర్తి, సాయిమాధవ్, పి.నాగలక్ష్మి, ఎం.కామేశ్వరరావు, డా. డి.విజయభాస్కర్, డా. మధు తదితరులు పాల్గొని అత్తలూరి విజయలక్ష్మి మాతృమూర్తి అత్తలూరి అనసూయ స్మారక పురస్కారం ప్రముఖ రంగస్థల నటి మంజుభార్గవిని ఘనంగా సత్కరించి ప్రదానం కావించారు. ప్రస్తుత సమస్త ప్రపంచాన్ని సాంకేతికత శాసిస్తోందని, ముమ్ముందు మనిషి మేధస్సుతో పనిలేకుండా కృత్రిమ పరిజ్ఞానం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోలు మనిషినే నడిపించే స్థితి వస్తుందన్న కథాంశంతో హాస్యరసం మేళవించి అత్తలూరి విజయలక్ష్మి రాసిన నాటిక నిన్నే పెళ్ళాడతా అద్భుతంగా ప్రదర్శింపబడింది.

## ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

### కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులు కీలకంగా వ్యవహరించారు

### అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు రవీంద్రనాథ్‌యాదవ్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ రాజకీయ పార్టీలు యాదవులకి ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్ చేసింది. మూడు రోజుల క్రితం జైపూర్‌లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నూతన అధ్యక్షుడితోపాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా రవీంద్రనాథ్ యాదవ్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. అలాగే మార్చిలో జరిగే టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సీట్ల కేటాయింపుల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్, కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు ఎస్ సోం ప్రకాష్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్. లక్ష్మణ్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి యాదవులందరిని సంఘటిత పరిచి.. వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రవీంధ్రనాథ్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసు అధికారిపై అవాకులు, చవాకులు!

### ఓ సామాజిక కార్యకర్తపై ప్రజల ఆగ్రహం



సిఐ రవి, సామాజిక కార్యకర్త షేక్ సాబిర్‌అలీ ఆడియో

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సి పాలిటీలో కొత్తపల్లికి చెందిన సామాజిక కార్యకర్తగా చెప్పుకుంటున్న షేక్ సాబిర్ అలీ ఒక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో సెల్ ఫోన్‌లో రెండు రోజుల క్రితం మాట్లాడిన తీరు.. అధికారిని పేరు పెట్టి, గెజిటెడ్ ఆఫీసర్‌ను ఏక వచనంతో మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుండడంతో దానిని విన్న ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద స ంస్థలు సాబిర్ అలీ మాట తీరును తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు మాఫీ కోసం 3 లక్షల రూపాయల అక్కడ పెట్టానని..? ఇక్కడ పెట్టానని..? వీడియో కెమెరాలో ఆధారాలు ఉన్నాయంటూ ఒకటికి 10మార్లు ఆ పోలీస్ అధికారిని పేరు పెట్టి సంబోదిస్తూ.. ఏయ్.. ఏయ్.. పిట్టకథలు చెప్పకు.. అంటూ ఆ అధికారిని దబాయించే సంభాషణను ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీస్ అధికారులు తప్పు చేసిన, ఇంక ఆ పై అధికారులు తప్పు చేసిన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ డిఐజి, ఐజిలాంటి ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయాలే తప్ప.. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను పదే పదే బ్లాక్ మెయిల్ చేసినట్టుగా సంభాషించడం, వీడియోలు రిలీజ్ చేస్తానని నొక్కి వక్కానించడం బ్లాక్ చేయడమే కదా అంటున్నారు ప్రజలు. ఈ సంభాషణను హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పదేపదే ఫోన్‌లో తన దగ్గర వీడియో ఉందని, ప్రెస్‌కు రిలీజ్ చేస్తానని పలుమార్లు సంభాషణలో బెదిరింపులకు పాల్పడ్డ సాబిర్ అలీ ఈ క్షణం వరకు ఎందుకు ఆ వీడియోను జిల్లా పోలీస్ అధికారులకు అప్పగించడం లేదని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. ? ఇప్పటికే సాబిర్ అలీ మీద పలు సంఘటనలో 3-4 కేసులు నమోదై ఉన్నట్లు వాటిపై చర్యలు తీసుకోవాలంటూ పట్టణ ప్రజలు సామాజిక మాద్యమాలలో ఆయన మీద నమోదైన కేసుల వివరాలను సెక్షన్‌లను వాట్సాప్ ద్వారా మేసేజ్‌లు పెడుతున్నారు. ఇది ఇలా ఉండగా, సాబిర్ అలీ స్వయంగా తన సంభాషణలో తన వద్ద వీడియోలు ఉన్నాయని వెల్లడించడంతో, గురువారం జిల్లాకు చెందిన ఎస్‌బి.. ఇంటలిజెన్స్ అధికారులు ఆయన నుండి స్పై కెమెరా స్వాధీనం చేసుకున్నట్లు...? జమ్మికుంట పట్టణంలో ప్రజలు ఆనోట, ఈనోట ప్రచారం దావనంగా వ్యాపించింది. స్పై కెమెరా వీడియో క్లిప్పింగ్ బయటకు వస్తే గానీ.. నిజానిజాలు బయట పడుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.



సిఎం రేవంత్‌రెడ్డి ఫొటోతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### అంతవరకు ఎలాంటి నోటిఫికేషన్లు విడుదల చేయరాదు

### మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సదస్సు డిమాండ్



మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సదస్సు నిర్వహించిన దృశ్యం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 23, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సమావేశం స్పష్టం చేసింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో 'ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి' అని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఫోరం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ సి.కాశీం, సలహాబోర్డు సభ్యులు పల్లెల వీరస్వామి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, ప్రొఫెసర్ నతానియేలు, కోశాధికారి బెజ్జంకి రాంబాబు, బోర్డు సభ్యులు డాక్టర్ చీమా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎ.సాయిబాబా, జె.నర్సింగరావు, ఎం.నర్సయ్య, డాక్టర్ ఆర్.ఎస్.ప్రసన్న, బి.ఆనంద్, కార్యదర్శులు ఎం.నర్సింగరావు, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్‌తోపాటు 33 జిల్లాల నుంచి రాష్ట్ర కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు.

ఎస్సీ రిజర్వేషన్ అమలు అయ్యేంత వరకు ప్రభుత్వపరంగా ఎలాంటి నోటిఫికేషన్లు విడుదల చేయరాదని సమావేశం విజ్ఞప్తి చేసింది. మాదిగ, మాదిగ ఉపకులాలు, మోచి, చమారుల కుల వృత్తి అయిన లిడ్‌క్యాప్ ప్రస్తుత తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ రాష్ట్రంలో ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే ప్రారంభించి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, లిడ్‌క్యాప్‌ను పునరుద్ధరించి చైర్మన్, డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని సమావేశం తీర్మానించింది.

రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఫోరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తొలిదశ తెలంగాణ ఉద్యమ నాయకురాలు దళిత మహిళా డిప్యూటీ స్పీకర్ దివంగత టి.ఎన్ సదాలక్ష్మి మ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై లేదా ప్రధాన కూడలిలో వెంటనే ఏర్పాటు చేసి ఆమె జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరింది.

## సిఎం ఫొటో కోసం ఆందోళన

### ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి క్యాంపు ఆఫీసులో కెసిఆర్ ఫొటో తొలగించి సిఎం రేవంత్ ఫొటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు

### పటాన్‌చెరులో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**పటాన్‌చెరు, జనవరి 22, ప్రభాతవార్త:** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన ఘటనను నిరసిస్తూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విషయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం పటాన్‌చెరులో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం వారు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటో పెట్టాలని డిమాండ్ చేస్తూ.. పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై అనుచితవ్యాఖ్యలు చేశారని విమర్శించారు. నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

### చోరీకి కాదేదీ అనర్హం అంటే ఇదే..!

# రోడ్డురోలర్ దొంగతనం!!

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దొంగలు సహజంగా బంగారం, నగదు, విలువైన సామాగ్రిని దోచుకెళ్తుంటారు. కొన్ని సందర్భాల్లో టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను కూడా అపహరిస్తుంటారు. కానీ ఈ దొంగలు మాత్రం ఎవరూ ఊహించని విధంగా ఓ రోడ్డు రోలర్‌ను దొంగిలించారు. ఈ ఘటన జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో చోటు



చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గుల్బార్గాకు చెందిన అఫ్రోజ్, ముస్తాఫా కలిసి ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో.. దొంగతనాలకు పాల్పడుతున్నారు. అయితే సోమవారం రాత్రి అఫ్రోజ్, ముస్తాఫాతో పాటు షేక్ అన్వర్ కలిసి బాలానగర్‌లో నిర్మానుష్య ప్రాంతంలో నిలిపి ఉంచిన రోడ్డురోలర్‌పై కన్నేశారు. దాన్ని దొంగిలించాలని వారు నిర్ణయించుకున్నారు. దీంతో ఓ రెండు భారీ క్రేన్లను తెప్పించుకున్నారు. క్రేన్ల సహాయంతో డీసీఎంలోకి రోడ్డు రోలర్‌ను ఎక్కించి మహారాష్ట్ర వైపు మళ్లించారు. ఇక తన రోడ్డురోలర్ అదృశ్యం అయిందని గ్రహించిన దాని యజమాని జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు విస్తృతంగా గాలింపు చేపట్టారు. 64 సీసీ కెమెరాలను పరిశీలించారు. ఆ తర్వాత జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలోనే రోడ్డు రోలర్‌ను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. ఈ దొంగతనం కేసులో అఫ్రోజ్, మహ్మద్ ఇబ్రహీం, షేక్ అన్వర్, బళ్ల రామ్ సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. సయ్యద్ ముస్తాఫా పరారీలో ఉన్నారు. అయితే దొంగతనం చేసిన రోడ్డురోలర్‌ను మహారాష్ట్రలోని ఓ స్క్రాప్ దుకాణంలో అమ్మేందుకు నిందితులు ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. గతంలో దూలపల్లి, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో ఓ రోడ్డురోలర్‌ను దొంగలించి, మహా రాష్ట్రలోని జల్నాలో స్క్రాప్‌దుకాణంలో అమ్మేసినట్లు నిందితులు తెలిపారు.

# సోలార్ సెల్స్ తయారీ యూనిట్

## రూ.7,000 కోట్ల పెట్టుబడులు

## హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్

## బ్లాక్‌స్టోన్ రూ.4,500 కోట్ల పెట్టుబడులు

## హైదరాబాద్‌లో ఎక్లాట్ హెల్త్ కొత్త ఆఫీస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ స్థాపించేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ అక్షత్ గ్రీన్ టెక్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ కంపెనీ హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్ సెల్స్, 6.9 గిగావాట్ల సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టుపై రూ.7,000 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దాదాపు 2,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. స్థానికంగా మరింత మందికి ఉపాధి లభిస్తుంది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల సమక్షంలో అక్షత్ గ్రీన్‌టెక్‌తో (మైత్రా గ్రూప్) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ కంపెనీ తరఫున డైరెక్టర్ గిరీష్ గెల్లి ఈ సమావేశానికి ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించింది. ఇందులో భాగంగా పునరుత్పాదక ఇంధన వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యం దిశగా ఈ ఒప్పందం మరో మైలు రాయిగా నిలుస్తుంది.

పెట్టుబడులు, మౌలిక సదుపాయాలలో ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది.

150 మెగావాట్ల డేటా సెంటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేయనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో బ్లాక్‌స్టోన్ లూమినా (బ్లాక్‌స్టోన్ యొక్క డేటా సెంటర్ విభాగం)తో పాటు జేసీకే ఇన్‌ఫ్రా ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిపాదిత డేటా సెంటర్ ..4,500 కోట్ల వరకు పెట్టుబడి పెడుతుంది. ఇంధన సామర్థ్యం, అధునాతన శీతలీకరణ వ్యవస్థలు, సైబర్ భద్రతా ప్రోటోకాల్ అవసరాలకు సంబంధించి ఏఐ ఆధారిత సేవలను ఈ డేటా సెంటర్ అందిస్తుంది. బ్లాక్‌స్టోన్ లుమినా ప్రపంచంలోని ప్రముఖ క్లౌడ్ మౌలిక సదుపాయాల ప్రొవైడర్లలో కీలకంగా ఉంది. ఈ కంపెనీ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటంతో మిగతా విదేశీ కంపెనీలు సైతం తెలంగాణ వైపు చూస్తున్నాయి. ప్రపంచ దిగ్గజ సంస్థలకు తెలంగాణ గమ్యస్థానంగా మారనుంది.

**హైదరాబాద్‌లో ఎక్లాట్ హెల్త్ కొత్త ఆఫీస్**

ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ రాష్ట్రంలో మరో ఆఫీసు ఏర్పాటు చేయనుంది. దాదాపు 800 మంది ఉద్యోగులకు సదుపాయం ఉండేలా దీన్ని నెలకొల్పుతుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఎక్లాట్ కంపెనీ సీఈవో కార్తీక్ పోల్సానితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ప్రకటించారు.

విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో అత్యాధునిక 800 సీట్ల సౌకర్యాన్ని ఎక్లాట్ ఏర్పాటు చేస్తుంది. ఏప్రిల్ 2025 నాటికి ఇది పని చేయటం ప్రారంభిస్తుంది. హెల్త్ కేర్ రంగంలో అమెరికాలోనే అతి పెద్ద యునైటెడ్ వ్యవస్థ ఉన్న కంపెనీ తమ వినియోగదారులకు మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు అదనంగా ఉద్యోగ నియామకాలు చేపట్టనుంది.

రెవెన్యూ, డేటా అనలిటిక్స్, ఏఐ ఆధారిత క్లినికల్ డాక్యుమెంటేషన్ సొల్యూషన్స్‌లో ఈ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. వాషింగ్టన్, డి.సి.లో ప్రధాన కార్యాలయం ఉన్న ఎక్లాట్ హెల్త్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 3,000 మందికి పైగా నిపుణులను నియమించింది. అమెరికాలోనే 450 మంది ఉద్యోగులున్నారు. హైదరాబాద్‌లోని ఇప్పటికే ఉన్న రెండు ఆఫీసుల్లో 2,000 మందికి పైగా ఉద్యోగులున్నారు. 2011లో ద్వితీయ శ్రేణి నగరమైన కరీంనగర్‌లో ఈ కంపెనీ పైలెట్ కార్యకలాపాలు ప్రారంభించింది. అక్కడ దాదాపు 500 మంది పని చేస్తున్నారు. ఎక్లాట్ విస్తరణతో తెలంగాణలో కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రోత్సహకరంగా ఉన్నాయని ఎక్లాట్ హెల్త్ గ్రూప్ సీఈవో కార్తీక్ పోల్సాని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్‌లకు హెల్త్ కేర్ సేవలను అందించేందుకు రాష్ట్రంలో అన్ని అనుకూలతలు ఉన్నాయని చెప్పారు. అత్యాధునిక సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ కంపెనీలను ఆకర్షించడంలో తెలంగాణ ముందంజలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

# అంతరాయం లేని విద్యుత్ ఇవ్వాలి

### వేసవి డిమాండ్‌కు ముందస్తు చర్యలు

### క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** వచ్చే వేసవిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వేసవిలో వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని పీక్ డిమాండ్ ను తట్టుకునే విధంగా ట్రాన్స్ మిషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. సబ్ స్టేషన్ల వారీగా ఓవర్ లోడ్ సమస్యలను గుర్తించి ముందుగానే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజా భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వేసవి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా సీఎండీ మొదలు ఎస్ఈల వరకు ఈ నెల నుంచే క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఇందులో రైతులు, వినియోగధారులను భాగస్వాములు చేయాలని చెప్పారు. ఉన్నత అధికారులు క్షేత్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ను వెనువెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సమస్యల పై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన 1912 ను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. వీటిని వెంటనే పరిష్కరించాలని, ఇందుకు అవసరమైన అదనపు నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో మార్చిలో పీక్ డిమాండ్ 6328 మెగా వాట్లకు అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌కో సీఎండీ డీ. కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తూ 132/33 కేవి సబ్ స్టేషన్ల లో కావాల్సిన సామర్థం మేరకు పవర్ ట్రాన్స్ ఫార్మర్ లను పెంచుతున్నామన్నారు. దీని వలన వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా ఎటువంటి అంతరాయలు ఏర్పడవని ఈ సందర్భంగా వివరించారు.

**న్యూ ఎనర్జీ పాలసీతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు**

ప్రపంచంతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడాలని ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన న్యూ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు రాబోతున్నాయని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఖైరతాబాద్ లోని ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవనంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలు అధికారం లో ఉన్న గత ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురాకుండా చేసిన నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర అభివృద్ధికి అన్యాయం జరిగిందన్నారు. రాబోయే వేసవిలో పరిశ్రమలకు, వినియోగ దారులకు, వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్తు ను సంపూర్ణంగా, సమృద్ధిగా సరఫరా చేస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎనర్జీ సెక్రటరీ నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు ఎలాంటి ఇంట్రప్షన్ లేకుండా క్వాలిటీ పవర్ సరఫరా చేయడానికి సమయతమైనారని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తా నియా, ట్రాన్స్‌కో సీఎం డి కృష్ణ భాస్కర్, ఆ సంఘం అధ్యక్షులు రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సదానందం, యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు జనప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ సోదాలు జరుగుతుండగా దిల్ రాజు తల్లికి అస్వస్థత..

### ఆసుపత్రికి తరలింపు

### సినీ పరిశ్రమలో మూడోరోజు కొనసాగిన ఐటీ దాడులు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ వర్గాలపై ఆదాయపు పన్ను శాఖ దాడులు కొనసాగిస్తోంది. మూడో రోజు గురువారం కూడా ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహించారు. సినీ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు చేశారు. నిర్మాణ సంస్థల ఆదాయం, ట్యాక్స్ చెల్లింపు మధ్య తేడా ఉన్నట్లుగా గుర్తించారు. పలు సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీల డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లను కూడా ఆదాయపు పన్నుశాఖ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేశాకే ఈ బృందాలు సోదాలు జరుపుతున్నాయి. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు నివాసంలో మూడోరోజు ఐటీ సోదాలు కొనసాగాయి. సోదాల్లో భాగంగా దిల్ రాజు ఇంట్లో ఐటీ శాఖ మహిళా ఉన్నతాధికారి పాల్గొన్నారు. 21 మంది అధికారులు దిల్ రాజు ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాలు జరుగుతున్న సమయంలో దిల్ రాజు తల్లి అస్వస్థతకు గురయ్యారు. దీంతో దిల్ రాజు కూతురు ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వారి వెంట ఐటీ అధికారిణి కూడా ఆసుపత్రికి వెళ్లారు. చికిత్స అనంతరం ఐటీ అధికారిణి తిరిగి దిల్ రాజు ఇంటికి వచ్చారు. ఈ సమయంలో ఫోన్ మాట్లాడమని తన చేతిలోని ఫోన్‌ను ఐటీ అధికారిణి... దిల్ రాజుకు ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఫోన్ తీసుకోకుండా దిల్ రాజు ఆమెపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

# వరంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. గురువారం నియోజక వర్గ పరిధి లోని 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల తో చేపట్టనున్న సి సి రోడ్ లు డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ 7 లో భాగం గా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ 7 లో భాగం గా నిర్మించే సి సి రోడ్డు పనులను అదే డివిజన్ లో రూ 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయక పోవడం వల్ల కాంట్రాక్టర్లు వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని, ప్రజల అవసరాలు సమస్యలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని ఈ పనులు జరిగితేనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నగర పర్యటనకు విచ్చేసిన క్రమం లో నగరానికి నిధుల వరాల జల్లులు ప్రకటించారని అట్టి పనులకు డిపిఆర్ లు తయారు చేసి ముందుకు వెల్లుతున్నామని, కార్పొరేషన్ లో నిధుల కొరత వల్ల బిల్లుల చెల్లింపులు జరగక కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేయడం లేదని గుర్తించి పెండింగ్ బిల్లుల చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రత్యేకంగా రూ.187 కోట్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఇక ముందు నుండి అభివృద్ధి పనులలో వేగం పెరుగుతుందని, ప్రస్తుతం శంకుస్థాపనలు నిర్వహిస్తున్న తరుణం లో ఆయా కాలనీవాసులు కొన్ని కొత్త పనులకు విజ్ఞప్తులు చేస్తున్నారని ఎప్పటికప్పుడు వాటిని అధికారులు నమోదు చెసుకుంటున్నారని, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, తనతోపాటు మేయర్ కమిషనర్ లు కార్పొరేటర్ల యొక్క సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని అన్నారు.

# బిసిల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడానికి ఇంకెంతకాలం జాప్యం?

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంతకాలం తాత్సారం చేస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత గురువారం బహిరంగ లేఖ రాశారు. బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ గత బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్‌ను ఉల్లంఘించారని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏమాత్రం విశ్వాసం లేదని విమర్శించారు. ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్నారని తెలిపారు. బీసీ గణనను అశాస్త్రీయంగా నిర్వహించారని, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేసే ఆలోచన కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చులకన ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది అవుతోందని, మండల, జిల్లా పరిషత్‌ల పదవీకాలం కూడా ముగిసిందని గుర్తు చేశారు. కానీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను 42 శాతం పెంచాల్సిందే అన్నారు.

# బకాయిల భారంతో సహకార విద్యుత్ సంఘం

### పెండింగ్‌లో రూ.797 కోట్లు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రాధాన్యత కలిగిన సిరిసిల్లా సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) బకాయి భారంతో ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్లాడుతోంది. ఈ సహకార సంఘానికి ప్రభుత్వం, ఇతర విభాగాల నుంచి రావాల్సిన బకాయిలు 797.05 కోట్ల రూపాయల మేర ఉన్నాయి. ప్రభుత్వ శాఖలకు సంబంధించి నిధులు రాక, విద్యుత్ బిల్లుల చెల్లింపులు భారంగా తయారయ్యాయి. అధికారవర్గాల వివరాలు ప్రకారం ప్రస్తుతం సెస్‌కు 797 కోట్ల రూపాయల చొప్పున బకాయిలు రావాల్సి ఉంది. ఇందులో రెగ్యులర్‌గా వసూలు కావాల్సిన బిల్లులు 162.26 కోట్ల రూపాయలు ఉన్నాయి. సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు 50 శాతం సబ్సిడీ బకాయిలు 92 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. అలాగే గ్రామపంచాయతీలకు సంబంధించి నీటిసరఫరా, వీధి దీపాలకు గాను 2020, జూన్ నెలాఖరునాటికి 319.52 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. సిరిసిల్ల వేములవాడ రెండు మున్సిపాలిటీలతో పాటు 260 గ్రామపంచాయతీల్లోనూ వీధి దీపాలు, నీటి కనెక్షన్లకు సంబంధించి తాజా బకాయిలు 34.50 కోట్ల రూపాయలకు చేరుకుంది. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయాల నుండి 5.48 కోట్ల రూపాయలు, వినియోగదారుల నుంచి 162 కోట్ల రూపాయలు చొప్పున బకాయిలు వసూలు కావాల్సి ఉంది. గృహాలకు సంబంధించి 39.44 కోట్ల రూపాయలు, వివిధ కమర్షియల్ కనెక్షన్ల నుండి 17.55 కోట్ల రూపాయలు, పరిశ్రమల నుండి 40.81 కోట్ల రూపాయలు, ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి 20.20 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉన్నాయి.

# ఐటీ ఇండస్ట్రీలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, అంకితభావం అవసరం: మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** ఐటీ పరిశ్రమలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం చాలా అవసరం.. కానీ సంచుల కొద్ది డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకు డబ్బులు పంపించడానికి ఇలాంటివాటితో పనిలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఐటీ ఉద్యోగుల మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక అని చెప్పారు. వారే లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయన్నారు. కేటీఆర్ ఐటీ ఎంప్లాయ్ కాబట్టి ఎంప్లాయ్ మైండ్‌సెట్‌తో ఆలోచిస్తాడు. నేను పొలిటీషియన్‌ని, పాలసీ మేకర్‌ని.. నాకు అన్ని తెలవాల్సిన అవసరం లేదంటూ దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. తనను ఓ ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునే వాళ్లకు ఒకటే చెప్పదలచుకున్నా. ఐటీ పరిశ్రమలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం చాలా అవసరం. కానీ సంచుల కొద్ది డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకు డబ్బులు పంపించడానికి ఇవేమీ అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు సలాం. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలకు, మీ నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుం టున్నాం. నా విద్యార్హతలు, నా ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం.. ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# మహిళాకమిషన్ తరహాలోనూ పురుషులకూ ఓ కమిషన్

### కేరళ ఎమ్మెల్యే ఎల్డోష్ కున్నిపిళ్లై డిమాండ్



**తిరువనంతపురం, జనవరి 23:** మహిళలకు అన్నిరంగాల్లో హక్కులకోసం వివిధ కమిషన్లు పనిచేస్తున్నట్లే పురుషుల హక్కులకు కూడా కమిషన్ ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎల్డోస్ కున్నపిళ్లై డిమాండ్‌చేసారు. ఇందుకోసం ఆయన ఒక ముసాయిదాను కూడా తయారు చేసామన్నారు. మహిళల ట్రాప్‌నుంచి రక్షణపొందేందుకు ఆకమిషన్ ఉండాలన్నారు. తప్పుడు ఆరోపణలతో పురుషులపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేస్తున్నారని అలాంటి కేసుల్ని ఎదుర్కొనేందుకు పురుషుల హక్కుల కమిషన్ కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోప్రైవేటు మెంబర్‌బిల్లును కేరళ అసెంబ్లీలోప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఎర్నాకుళం జిల్లాలోని పెరంబవూరు ఎమ్మెల్యే అయిన ఎల్డోష్ కున్నిపిళ్లై గతంలో లైంగిక ఆరోపణల కేసులు ఎదుర్కొన్నారు. అయితే పురుషుల కమిషన్‌కు చెందిన ముసాయిదా బిల్లు సిద్ధంగా ఉందన్నారు. తన కేసును డిఫెండ్‌చేసుకోడంకోసం ఇలా చేయలేదని, ఒక పబ్లిక్ వర్కర్‌గా తన కేసును ఎదుర్కొనే మానసిక ధైర్యం తనకు ఉన్నదని కానీ అనేకమంది మగవాళ్లు తప్పుడు కేసులవల్ల మానసిక వేదనకు గురవుతున్నారని ఆ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనేకమంది పురుషులపై తప్పుడు లైంగిక ఆరోపణలు కేసులున్నాయని, తప్పుడు ఆరోపణలవల్ల వారు ఒత్తిడికి లోనవుతుంటే మరికొందరు డబ్బులు చెల్లించి కేసులనుంచి తప్పించుకుంటున్నారన్నారు. కొందరైతే ఏమీచేయలేక పరారీ అవుతున్నట్లు తెలిపారు. మహిళాకమిషన్ తరహాలోనే పురుషులు తమ హక్కులు కాపాడుకునేందుకు కమిషన్ ఏర్పాటుచేయాలనిమగవాళ్లు ఆకమిషన్ వద్దకు వెళ్లి తమ ఫిర్యాదులు నమోదుచేసుకునేరీతిలో ఉండాలన్నారు. మహిలలను అబలలుగా భావించడం వల్ల వాళ్లకు కొన్ని హక్కులు గౌరవాలు కల్పించారని ఆరక్షణాత్మక హక్కులను వాడుకుని మగవాళ్లను ఆడవాళ్లు ట్రాప్‌చేస్తున్నారని తర్వాత వేధింపులకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే ఎల్డోష్ తనపై మూడుసార్లు అఘాయిత్యంచేసారని ఒక మహిళ కేరళపోలీసులకు ఫిర్యాదుచేసింది.

# అమెజాన్ నుంచి అనూహ్యంగా రూ.60 వేల కోట్ల పెట్టుబడులు

## హైదరాబాద్‌లో రూ.15,000 కోట్ల డేటా సెంటర్

## టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంఒయు

## హైదరాబాద్‌లో ఎఐ డేటా సెంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో ఇప్పటికే కొత్త రికార్డు నెలకొల్పిన తెలంగాణ మరో భారీ పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో అతి పెద్ద పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హైదరాబాద్ లో రూ.60,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకేతో భేటీ అయ్యారు.

దాదాపు రూ. 60000 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలతో హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ తమ డేటా సెంటర్‌లను పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. భవిష్యత్తులో అర్టిఫిషియల్ ఆధారిత క్లౌడ్ సేవల వృద్ధికి ఈ డేటా సెంటర్లు కీలకంగా మారనున్నాయి. తెలంగాణలో తన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 2030 నాటికి 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే ప్రక టించింది. ఒక బిలియన్ పెట్టు బడులతో రాష్ట్రంలో మూడు సెంటర్లను గతంలోనే అభివృద్ధి చేసింది. ఈ మూడు కేంద్రాలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. కొత్తగా చేపట్టే విస్తరణ ప్రణాళికలకు అవసరమైన భూమిని కేటాయించాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించింది. అమెజాన్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు మన రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో ప్రజా ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన ప్రయత్నాలు ఫలించాయని అన్నారు. ఈ ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో డేటా సెంటర్ల కేంద్రంగా తిరుగులేని గుర్తింపు సాధిస్తుందని ఐటీ మంత్రి డి. శ్రీధర్‌బాబు అన్నారు.

హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ అభివృద్ధి చేసేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ముందుకొచ్చింది. రూ. 15,000 కోట్ల పెట్టుబడులతో 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.

దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో అమెరికాకు చెందిన ఈ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు...టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో ఈ ఒప్పందం చేసుకున్నారు. అధునాతన డిజిటల్ మౌలిక సదుపాయాల పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ ప్రాముఖ్యాన్ని ఈ ఒప్పందం చాటి చెప్పింది. అర్టిఫిషియల్ ఆధారిత అప్లికేషన్‌లు, క్లౌడ్ సేవలు, డేటా ప్రాసెసింగ్కు ఈ డేటా సెంటర్ ఉపయోగపడుతుంది. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల సంతోషం వ్యక్తపరిచారు.

**అమెరికాకు చెందిన ఉర్సా క్లస్టర్స్‌తో ఒప్పందం**

హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ రూ.5000 కోట్ల పెట్టుబడులు అమెరికాకు చెందిన ఉర్సా క్లస్టర్స్‌తో ఒప్పందం అమెరికాకు చెందిన మరో కంపెనీ ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. దీనికి సంబంధించి దావోస్ లో రాష్ట్ర ప్రభుత్వంతో ఈ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది.

కంపెనీ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. హైదరాబాద్ లో 100 మెగావాట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని కంపెనీ సీఈవో పెందుర్తి అన్నారు. ఇందులో హైబ్రిడ్ ఏఐ చిప్‌లను ఉపయోగిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.5000 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఉర్సాతో భాగస్వామ్యం పంచుకోవటంతో అత్యాధునిక సాంకేతికత రంగంలో రాష్ట్రం మరో ముందడుగు వేస్తుందని అన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ

ఈ పదేళ్ళ ప్రతి సినిమా ఒక వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ప్రతి హీరోతో ఒక అద్భుతమైన రిలేషన్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒక్కొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా ఈ పొంగలికి సంక్రాంతికి వస్తున్నాంతో ఓ అద్భుతమైన విజయం ఇచ్చారు. సంక్రాంతికి వస్తున్నాం విక్టరీ నా కెరీర్‌లో ఓ హిస్టరీ అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. దర్శకుడిగా ఆయన జర్నీ జనవరి 23తో పదేళ్ళు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ముచ్చటించారు అనిల్ రావిపూడి. దర్శకుడిగా ఈ పదేళ్ళ జర్నీ ఎలా అనిపించింది? ఎలాంటి




హైస్, లోస్ చూశారు? లక్కీగా ఆడియన్స్ సపోర్ట్‌తో అన్నీ హైసే చూశాను. ఈ పదేళ్ళలో చేసిన ప్రతి సినిమా ఒక ఎక్స్‌పీరియన్స్. నేను ఏ జోనర్ సినిమా చేసిన ఆడియన్స్ గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి సినిమాకి ఒక్కొక్క మెట్టు ఎక్కిస్తూ ఫైనల్‌గా సంక్రాంతికి వస్తున్నాంతో అద్భుతమైన విజయం ఇచ్చారు. ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు కెరీర్ మొదలుపెట్టినప్పుడు అనుకున్న గోల్‌కి రీచ్ అయ్యారా? డైరెక్టర్ కావడం నా డ్రీం. అది పటాస్‌తో తీరిపోయింది. ఇదంతా బోనస్‌గా భావిస్తున్నాను. నాకు లైఫ్ ఇచ్చింది ఆడియన్స్. వాళ్ళకి పైసా వసూల్ ఎంటర్ టైన్మెంట్ ఇవ్వడమే నా టార్గెట్. అదే చేసుకుంటూ వస్తున్నాను. పదేళ్ళ కెరీర్‌లో ఏం సంపాదించగలిగారు? నా సినిమాని చూస్తూ సపోర్ట్ చేస్తున్న ఆడియన్స్ ప్రేమ. ఈ పదేళ్ళుగా నాకు వచ్చిన ఆస్తి అదే. దీన్ని సినిమా సినిమాకి పెంచుకుంటూ వెళ్తున్నా. సంక్రాంతికి వస్తున్నాంతో నా ఆస్తి విలువేంటో ఆడియన్స్ మళ్ళీ చూపించారు. ఆడియన్స్ ప్రేమ పరంగా నేను మళ్లీ మిలీనియర్‌ని (నవ్వుతూ). సంక్రాంతికి వస్తున్నాం కథ రాసుకున్నప్పుడే ఇంత పెద్ద విజయాన్ని ఊహించారా? ఎఫ్ 2 లాంటి మంచి ఎంటర్ టైనర్ తీద్దామని అనుకున్నాను. ఎఫ్ 2 లా ఆడితే చాలు అనుకున్నా, ఇది మా అంచనాలకు మించి ఆడుతోంది. ఎనిమిదో రోజు కూడా సినిమా ఫిగర్స్, రెవెన్యు షాకింగ్‌గా వుంది. ఇది చాలా సర్ ప్రైజింగ్‌గా వుంది. ఫైనల్ నంబర్ కూడా అందరూ సర్‌ప్రైజ్ అయ్యే నంబర్ ఉండబోతోంది.

# 'డాకు మహారాజ్' విజయోత్సవం

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి డాకు మహారాజ్ చిత్రంతో మరో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో డాకు మహారాజ్‌ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ సంచలన వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమా బాలకృష్ణ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలిచింది. ఈ నేపథ్యంలో అనంతపురములో అభిమానుల సమక్షంలో డాకు మహారాజ్ విజయోత్సవ వేడుకను వైభవంగా నిర్వహించిన చిత్ర బృందం, ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ వేడుకలో బాలకృష్ణ స్వయంగా గణ గణ గణ ఆంధ్ర తెలంగాణ పాటను పాడి అభిమానుల్లో ఉత్సాహం నింపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయోత్సవ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, దేశానికి ఒక రాష్ట్రపతిని ఇచ్చింది రాయలసీమ. అభివక్త ఆంధ్రప్రదేశ్‌కి ఆరుగురు ముఖ్యమంత్రులను ఇచ్చింది రాయలసీమ. తెలుగుజాతి కోసం పిడికిలి బిగించిన ఒక మహనీయుడిని గుండెల్లో పెట్టుకుంది రాయలసీమ. ఇది రాయలసీమ కాదు రాయల్ సీమ. డాకు మహారాజ్ చిత్రానికి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి సినిమాకి ఏదో కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో ఎంతో రీసెర్చ్ చేస్తుంటాము. డాకు మహారాజ్ కోసం కూడా ఎంతో రీసెర్చ్ చేశాము. ఆదిత్య 369లో నేను పోషించిన కృష్ణదేవరాయ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి గుర్తుండిపోయే పాత్రలు చేయాలనే ఆలోచన నుంచి డాకు మహారాజ్ పాత్ర పుట్టింది. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించింది. ఆ తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, ఇప్పుడు డాకు మహారాజ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చాను. ఈ సినిమాలు అభిమానులకు నచ్చడమే కాకుండా.. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరూ సంతోషంగా ఉండేలా చేశాయి. నా తండ్రి, గురువు, దైవం నందమూరి తారక రామారావు నాకు అభిమానుల రూపంలో ఇంతటి కుటుంబాన్ని ఇచ్చారు. ఆయన బిడ్డగా పుట్టడం నా జన్మజన్మల పుణ్యఫలం. నేను సినిమా కలెక్షన్స్ గురించి పట్టించుకోను. నా అభిమానులే నా ప్రచార కర్తలు. వాళ్లకు తెలుసు.. నా రికార్డు లన్నీ ఒరిజినల్ అని, నాకలెక్షన్స్ అన్నీ ఒరిజినల్ అని, నా అవార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని, నా రివార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని.



# మన్మథుడు బ్యూటీ అన్షు అంబానీ..



అన్షు అంబానీ.. ఈ మధ్యకాలంలో బాగా ఫేమస్ అయినాపేరు. మజాకా ఈవెంట్‌లో ఈ చిన్నదాని పైనే డైరెక్టర్ త్రినాథరావు నక్కిన అనుచిత కామెంట్స్ చేశాడు. మన్మథుడు హిట్ తరువాత రాఘవేంద్ర, మిస్సమ్మ లాంటి సినిమాల్లో నటించింది. అవేమి ఆమెకు పేరు తీసుకురాలేదు. ఇక ఈ సినిమాల తరువాత ఇండస్ట్రీకి దూరమైంది అన్షు. సచిన్ సాగ్గర్ అనే బిజినెస్ మ్యాన్‌ను పెళ్ళాడి విదేశాలకు వెళ్ళిపోయింది. ఇక మన్మథుడు రీ రిలీజ్ సమయంలో అమ్మడు సోషల్ మీడియా ద్వారా మళ్లీ అందరి ముందుకు వచ్చింది. దీంతో ఆమె రీఎంట్రీ ఇవ్వాలని అభిమానులు కోరుకున్నారు. అన్షు అప్పుడు ఎలా ఉందో.. ఇప్పుడు అలానే ఉంది. కాకపోతే బాగా బక్కచిక్కి జీరో సైజ్‌లో మారింది. మజాకా సినిమాతో రీఎంట్రీ ఇస్తున్న ఈ భామ నిత్యం హాట్ హాట్ ఫొటోస్‌తో అభిమానులను అలరిస్తుంది. తాజాగా బ్లాక్ కలర్ బాడీ కాన్ డ్రెస్‌లో అన్షు అదరగొట్టేసింది. అన్షు ఫొటోస్ నెట్టింట వైరల్‌గా మారాయి. అమ్మడి అందానికి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. కుర్ర హీరోయిన్స్ కూడా కుళ్లుకోనేలా ఉందని కామెంట్స్ పెడుతున్నారు.




# మృణాల్‌కి లక్కీ ఛాన్సే..

సీతారామంతో సూపర్ హిట్ అందుకున్న మృణాల్ ఠాకూర్ తెలుగులో ఊహించని క్రేజ్ సొంతం చేసుకుంది. సీతారామం తర్వాత వెంటనే హాయ్ నాన్న పడటం అది కూడా హిట్ అవ్వడంతో అమ్మడికి తిరుగు లేదని అనుకున్నారు. ఐతే థర్డ్ సినిమాగా చేసిన ఫ్యామిలీ స్టార్ షాక్ ఇవ్వడంతో కాస్త డల్ అయ్యింది. ఐతే మృణాల్ ఇటు టాలీవుడ్ లోనే కాదు బాలీవుడ్‌లో కూడా దూసుకెళ్తుంది. అక్కడ కూడా వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది. మృణాల్ ఠాకూర్ సౌత్ క్రేజ్‌ని బాలీవుడ్ మేకర్స్ కూడా వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆమెకు వెరైటీ పాత్రలు ఇస్తున్నారు. బాలీవుడ్‌లో తనకు సరైన పాత్రలు రావట్లేదని ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఇప్పుడు అక్కడ కూడా తనని గుర్తిస్తున్నందుకు సంతోషిస్తుంది. ఐతే లేటెస్ట్ ఆ అమ్మడి ఖాతాలో ఒక క్రేజీ సినిమా వచ్చి చేరింది. 2013 లో రాజమౌళి డైరెక్షన్‌లో వచ్చిన మర్యాద రామన్న రీమేక్ గా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ సినిమా వచ్చింది. ఆ సినిమాకు సీక్వెల్‌గా పార్ట్ 2 చేస్తున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2లో మృణాల్ ఠాకూర్‌కి ఛాన్స్ వచ్చింది. అజయ్ దేవగన్ నటిస్తున్న ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల అమ్మడు సంతోష పడుతుంది. రాజమౌళికి ఈ సన్ ఆఫ్ సర్దార్2కి ఏమాత్రం సంబంధం లేదు. ఐతే ఈ సీక్వెల్ మాత్రం ఆడియన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు మేకర్స్. ముఖ్యంగా మృణాల్‌కి ఇదొక మంచి అవకాశమని అంటున్నారు. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో తన అభినయంతో మెప్పించిన మృణాల్‌కి బాలీవుడ్ లో కూడా అలాంటి ఛాన్స్ వచ్చిందని అంటున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2లో ఆమెది కూడా మంచి పాత్ర అని.. సినిమాలో ఆమె సీన్స్ కూడా హైలెట్‌గా నిలుస్తాయని అంటున్నారు. సన్ ఆఫ్ సర్దార్ 2 తర్వాత మృణాల్ ఠాకూర్ కెరీర్ మళ్లీ జోష్ అందుకుంటుందని చెబుతున్నారు. మృణాల్ కూడా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా తన దాకా వచ్చిన ప్రతి సినిమా చేస్తూ అలరిస్తుంది. మరి సన్ ఆఫ్ సర్దార్2 మృణాల్‌కి ఎలాంటి క్రేజ్ తెచ్చిపెడుతుందో చూడాలి. రాజమౌళి రిఫరెన్స్ ఉన్న సినిమా సీక్వెల్ అనేయగానే మృణాల్ మరో ఆలోచన లేకుండా ఈ సినిమా చేసేందుకు ఒకే చెప్పిందని టాక్.



# మార్చి 27న 'వీర ధీర సూరన్ పార్ట్ 2'

చియాన్ విక్రమ్ యాక్షన్ ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2 మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చియాన్ విక్రమ్, ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన వీర ధీర సూరన్ పార్ట్ 2 ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయి నందున, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ విడుదల లైనప్పటి నుండి సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి, ఇవన్నీ మిలియన్ల వ్యూస్ మైలురాయిని చేరుకున్నాయి. ఇప్పుడు, ఈ చిత్రం మార్చి 27, 2025న తమిళం, తెలుగు, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. తెలుగులోఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలకానుంది. చియాన్ విక్రమ్‌దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ నిర్మాత రియా శిబుల అద్భుతమైన కొలాబరేషన్‌లో వస్తున్న వీరధీర సూరన్ పార్ట్ 2పై ట్రేడ్ వర్గాలు, ప్రేక్షకులలో చాలా అంచనాలున్నాయి.



# 31న 'మదగజ రాజా' రిలీజ్

హీరో విశాల్ లేటెస్ట్ సెన్సేషనల్ హిట్ మద గజ రాజా. సుందర్.సి దర్శకత్వంలో జెమినీ ఫిలిం సర్క్యూట్ నిర్మాణంలో సంక్రాంతి సందర్భంగా తమిళ్‌లో విడుదలై ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని, 50 కోట్లకు పైగా వసూలు చేసి, సంక్రాంతికి విడుదలైన తమిళ సినిమాలన్నిటిలో నంబర్ వన్ చిత్రంగా రికార్డ్ సృష్టించింది. ఇప్పటికీ భారీ వసూళ్లతో విజయవంతంగా దూసుకు వెళుతున్న యాక్షన్ కామెడీ జానర్‌లో రూపొందిన మద గజ రాజా ఆడియన్స్‌కి మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించే ఎంటర్ ట్రైనర్. హీరో విశాల్ తన పవర్ ప్యాక్డ్ యాక్షన్ తో అదరగొట్టారు. సంతానం కామెడీ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. డైరెక్టర్ సుందర్.సి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ అందించారు. విజయ్ ఆంటోని పాటలన్నీ ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. తమిళ్‌లో ఘన విజయం సాధించి ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులని కూడా అద్భుతంగా అలరిస్తుందని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రంలో సంతానం, వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి రిచర్డ్ ఎం.నాథన్ డీవోపీగా పని చేశారు. విజయ్ ఆంటోని సంగీతం అందించారు. శ్రీకాంత్ ఎన్ బి ఎడిటర్. మాటలు శశాంక్ వెన్నెలకంటి రాశారు. నటీనటులు: విశాల్, సంతానం, వరలక్ష్మి, అంజలి, శరత్ సక్సేనా, సోనూ సూద్, మణివణ్ణన్ (లేట్), నితిన్ సత్య, సడగొప్పన్ రమేష్, ఆర్.సుందర్ రాజన్, మొట్టా రాజేంద్రన్, మనోబాల (లేట్), స్వామినాథన్, జాన్ కొక్కెన్, టార్జాన్, విచ్చు విశ్వనాథ్, లొల్లు సభ మనోహర్, కెఎస్.జయలక్ష్మి, అజయ్ రత్నం, సుబ్బరాజు, ముత్తుకలై, అజగు మాస్టారు, సాంకేతిక సిబ్బంది: నిర్మాణం: జెమినీ ఫిలిం సర్క్యూట్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుందర్.సి, తెలుగు రిలీజ్: సత్య కృష్ణన్ ప్రొడక్షన్ సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: విజయ్ ఆంటోని, మాటలు: శశాంక్ వెన్నెలకంటి, ఎడిటర్: శ్రీకాంత్ ఎన్‌బి, ఆర్ట్ డైరెక్టర్: గురురాజ్, స్టంట్ సూపర్ సుబ్బరాయన్, కొరియోగ్రఫీ: బృందా, షోబీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఆర్.పి.బాలగోపి పీఆర్వో: వంశీ శేఖర్.



# తమిళంలోనూ శ్రీలీల సత్తా

తెలుగులో స్టార్ హీరోయిన్ ఎవరంటే అందరు టక్కున శ్రీలీల పేరునే చెబుతారు. గత రెండు సంవత్సరాల్లో ఆమె నటించిన సినిమాలే దీనికి కారణం. గత రెండేళ్లలో ఆమె నటించిన సినిమాలు గ్యాప్ లేకుండా బాక్సాఫీస్‌పై దాడి చేశాయి. సీనియర్ దర్శకుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో పెళ్లి సంద సినిమాతో శ్రీలీల హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. శ్రీకాంత్ తనయుడు రోషన్ ఈ సినిమాలో హీరోగా పరిచయం అయ్యాడు. పెళ్లి సంద సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా తర్వాత శ్రీలీల హీరో రవితేజతో జోడీగా ధమాకా సినిమాలో నటించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. దీంతో శ్రీలీలకు వరుస ఆఫర్లు వెలువెత్తాయి. ఈ క్రమంలోనే స్కంద, భగవంత్ కేసరి, గుంటూరు కారం, ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్ వంటి సినిమాల్లో శ్రీలీల నటించింది. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, విజయ్ దేవరకొండ కొత్త సినిమాలో కూడా ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల..తెలుగులో బిజీహీరోయిన్‌గా మారింది. ఇదే సమయంలో తమిళంలో కూడా తన సత్తా చాటుతోంది ఈ అమ్మడు. అయితే గత కొంతకాలంగా శ్రీలీల హవా తగ్గిందనే చెప్పాలి. ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ కావడంతో తెలుగులో శ్రీలలకు ఆఫర్లు తగ్గాయి. దీంతో శ్రీలీల ఆఫర్ల కోసం కొత్త దారిని వెతుకుతోన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల గ్లామర్ ట్రీట్‌తో అదరగొడుతోంది. తాజాగా ఈ భామ తన అందాలను అర బోసిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చూసింది. మత్తెక్కించే చూపులతో కుర్రాళ్లను మైమరిపిస్తోంది. రకరకాల ఫోజులిస్తూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేసింది ఈ బ్యూటీ. ముఖ్యంగా ఇన్నర్ వేర్ కనిపించేలా ఇచ్చిన ఫోజులు హైలెట్ అని చెప్పాలి. కొంటె చూపులతో కుర్రాళ్ల మతులు పోగొడుతుంది. మరోసారి తనదైన అందంతో అదరగొట్టింది. ఈ ఫొటోల్లో శ్రీలీల మరింత అందంగా కనిపించడంతో కుర్రకారు పిచ్చెక్కిపోతున్నారు. శ్రీలల అందానికి ఎన్ని మార్కులు ఇచ్చిన తప్పు లేదంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల ఫొటోలు సోషల్ మీడియా వైరల్‌గా అవుతోంది.




# 'పరదా' టీజర్ లాంచ్ ఈవెంట్

తన తొలి సినిమా సినిమా బండి ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఇప్పుడు తన రెండవ చిత్రం పరదాతో వస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్‌తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఆనంద మీడియా బ్యానర్‌పై ఈ సినిమాని నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్ ప్రముఖ నటి సంగీత వంటి అద్భుతమైన తారాగణం వుంది. ఫస్ట్ లుక్ పోస్టర్, కాన్సెప్ట్ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు దుల్కర్ సల్మాన్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ టీజర్ కథానాయిక సుబ్బు పాత్రను అనుపమ పరమేశ్వరన్ వాయిస్ ఓవర్ ద్వారా పరిచయం చేస్తుంది. కథకుడి ప్రకారం, సుబ్బు చాలా దూరం ప్రయాణించి తన జీవితాన్ని ముగించడానికి 70 లక్షలు చెల్లిస్తుంది. ఆ తర్వాత సుబ్బు, దర్శన రాజేంద్రన్, సంగీత పోషించిన మరో ఇద్దరు ప్రధాన పాత్రలతో కలిసి సాహసోపేతమైన యాత్రకు బయలుదేరడం ఆసక్తిగా వుంది. అయితే, సుబ్బు ప్రయాణంలో సీక్రెట్ ఎజెండా వుంది. టీజర్ ముందుకు సాగుతున్న కొద్దీ, గ్రామంలోని పాత ఆచారాలు, సంప్రదాయాలు, మూఢనమ్మకాలను రివిల్ చేస్తుంది, వాటిలో మహిళలు ముఖాలను కప్పుకోవడం, సతి లాంటి ఆచారం ఉన్నాయి. చివర్లో, అనుపమ పరమేశ్వరన్ ముఖం రివిల్ కావడం మిస్టిరియస్ ఎక్సపీరియన్స్ ఇస్తోంది. తన మొదటి చిత్రం సినిమా బండి లాగానే, పరదా దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల చేసిన మరొక యూనిక్ ప్రయత్నం. కథలోకి ఒక గ్లింప్స్ అందించే ఈ టీజర్, గొప్ప కథనం, అత్యున్నత స్థాయి నిర్మాణ సాంకేతిక ప్రమాణాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ రూరల్ అమ్మాయి పాత్రలో అద్భుతంగా నటించింది, మరియు ఆమె పాత్రకు సరిగ్గా సరిపోతుంది. దర్శన రాజేంద్రన్మ సంగీత ఉండటం ఈ చిత్రానికి గ్రేట్ వాల్యూస్ యాడ్ చేశారు. మృదుల్ సుజిత్ సేన్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాలను, గ్రామీణ పరిస్థితులను అందంగా చూపించారు. గోపీ సుందర్ నేపథ్య సంగీతం ఎక్స్ పీరియన్స్‌ని మరింత పెంచుతుంది, ధర్మేంద్ర కాకరాల ఎడిటింగ్ షార్ప్‌గా వుంది. ఆనంద మీడియా ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. మొత్తంమీద, టీజర్ తెలుగు, మలయాళ భాషలలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టీజర్ ప్లే చేసినప్పుడు నా పదేళ్ళ జర్నీ కనిపించింది. చాలా ఎమోషనల్ అయ్యాను. ఈ రోజు ఆనందంతో పాటు ఒక బాధ్యత కనిపిస్తోంది. మిమల్ని అలరించడానికి ఇలాంటి మంచి పాత్రలు మరిన్ని చేయాలనే రెస్పాన్స్ బులిటీ. నేను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ళు అవుతుంది. ఈ పదేళ్ళలో నా మోస్ట్ ఫేవరేట్ ఫిలిం పరదా, మోస్ట్‌ఫేవరేట్ క్యారెక్టర్ సుబ్బు. ఈ సినిమా అందరూ ఇష్టపడిచేసిన సినిమా, అందరూ ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా. టీం అందరికీ అడ్వాన్స్ కంగ్రాట్స్. నన్ను నమ్మి బిలీవ్ చేసిన విజయ్‌కి ప్రవీణ్ థాంక్ యూ. మీఅందరి సపోర్ట్‌కి థాంక్ యూ అన్నారు. హీరోయిన్ దర్శన మాట్లాడుతూ, మీ అందరి ప్రేమకి థాంక్ యూ. ప్రవీణ్ చాలా హార్ట్ ఫుల్‌గా ఈ సినిమా తీశారు. ఇలాంటి సినిమా చేయడం చాలాకష్టం. చాలా టఫ్ ఛాలెంజ్ తీసుకున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు గర్ల్ ఫ్రెండ్స్ వున్నారు. అనుపమ, సంగీతతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. వారి నుంచి చాలా నేర్చుకున్నాను.



# దేశసేవలో 'బిలియన్ బేబి'


ఆస్తా

అది 2000వ సంవత్సరం. ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ ఆసుపత్రిలో ఓ పాప పుట్టింది. విషయం తెలిసి... నాయకులంతా ఆ పాపను చూడటానికి వెళ్లారు. పాప ఫొటోకోసం జాతీయస్థాయితో పాటు విదేశీ మీడియా కూడా పోటీపడింది. ఇదంతా చూసి ఏ ప్రముఖుల పాపాయో అనిపిస్తుంది కదా కానీ ఆ చిన్నారి ఓ చిరుద్యోగి కూతురు. అయినా ఎందుకింత పాపులారిటీ అంటే.. తను భారత 'బిలియన్ బేబీ', తన రాకతోనే దేశజనాభా వందకోట్లకు చేరింది. అలా పుట్టుకతోనే సెలబ్రిటీ అయ్యింది 'ఆస్తా అరోడా'! పుస్తకం చదివినా... పార్కులో ఆడుతున్నా... స్కూల్లో అడుగు పెట్టినా వార్తే. తనకి 'గూగుల్ బేబీ' అన్న కితాబు దక్కింది. ఆనాటి మంత్రులు తనకు ఉచిత చదువు, రైల్వేలో ఉచిత ప్రయాణం వంటి హామీలు గుప్పించారు. దీంతో అందరిచేత అదృష్టవంతురాలు అనిపించుకుంది. ఇది గతం. ఈ గుర్తింపు, చేసిన హామీలు అంతా ఉత్తిదేనని ఆస్తా తల్లిదండ్రులకి కొన్నాళ్లకే అర్థమైంది. ఉచిత చదువు ఆమెకు రాలేదు మరి. తండ్రి జీతంతో ఇల్లు గడవడమే కష్టం. దీంతో చదువు కొనసాగించడమే సవాలైంది ఆస్తాకి ఇక భవిష్యత్ కల ఎలా నెరవేర్చు కోగలదు? కాకపోతే తను పుట్టినప్పుడు యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నుంచి ఆస్తాకి రూ.2లక్షలు వచ్చాయి. వాటిని అప్పుడే ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు వాళ్ల నాన్న, తనకు 18ఏళ్లు వచ్చేసరికి అవి చేతికొచ్చాయి. వాటితో నర్సింగ్ కోర్సు చేసింది ఆస్తా. ఆపై ఓ ప్రైవేటు సంస్థలో నర్సు చేరింది. కాళ్లు విరిగిన వ్యక్తికి సపర్యలు చేయడం, క్యాన్సర్ బాధితులకు ధైర్యం చెప్పడం, అప్పుడే పుట్టిన చిన్నారిని చేతుల్లోకి తీసుకోవడం... రోజుకో అనుభూతి. అప్పటివరకూ 'వందకోట్ల పాప' అనిపించుకోవడం కన్నా... నర్స్ ఆస్తా అనిపించుకోవడం గొప్పగా అనిపించిందామెకు. ఆస్తా వాళ్ల నాన్నకి ఆర్మీలో చేరాలని కోరిక ఉండేది. కానీ కాళ్ల సమస్య వల్ల ఆయన ఎంపిక కాలేకపోయారు. ఇది తెలుసుకున్న ఆస్తా ఆ దిశగా తన ప్రయత్నాలు ప్రారంభించింది. ఆర్థికంగా కష్టమైనా ఉద్యోగాన్ని వదిలిపెట్టింది. చిన్న పిల్లలకు ట్యూషన్లు చెబుతూ సన్నద్ధత సాగించింది. మిలిటరీ నర్సింగ్‌కు ప్రయత్నించి ఎంపికైంది. ప్రస్తుతం నర్సింగ్ లెఫ్టినెంట్గా ఆర్మీలో సేవందిస్తోంది. ఇదే తనకి అసలైన గుర్తింపు అంటోన్న 24ఏళ్ల ఆస్తాని అభినందించాల్సిందే కదూ!

# పంట వ్యర్థాలతో ఫ్యాషన్ బ్రాండ్‌గా..

**రంగు రంగుల దుస్తులను ధరించి మురిసిపోతుంటాం కదా! వాటి తయారీలో విడుదలయ్యే గ్రీస్ ఉద్గారాలు ఎంత హాని చేస్తాయో తెలుసా? అలానే, పంటలు పండించాక... ఆ వ్యర్థాల నుంచి విడుదలయ్యే కాలుష్యం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తుందో ఎన్నడైనా గమనించారా? లేదు కదా కానీ... ఈ ఆలోచనే అహ్మదాబాద్‌క చెందిన శిఖాషాను పర్యావరణహిత నూలు, వస్త్రాలను తయారు చేసే వ్యాపారం దిశగా నడిపించింది.**


శిఖ



శిఖాషాది అహ్మదాబాద్. తండ్రి విష్ణు ఆటోమొబైల్ వ్యర్థాలను లోహాలుగా రీసైక్లింగ్ చేసే వ్యాపారంలో ఉన్నారు. తల్లి గృహిణి, దాంతో వాళ్లింట్లో ఎప్పుడూ 'వృథాను విలువైన వస్తువులుగా మార్చగలిగే అంశంపైనే చర్చలు జరిగేవట. వాటిని వింటూ పెరగడంతో తానూ రీసైక్లింగ్ బిజినెస్‌ని కెరియర్‌గా ఎంచుకోవాలనుకున్నారట. అందుకు తగ్గట్లుగానే శిఖా అహ్మదాబాద్ లోని నిర్మా యూనివర్సిటీ నుంచి బిజినెస్ మేనేజ్ మెంట్‌లో డిగ్రీ అమెరికాలోని బాబ్సన్ యూనివర్సిటీ నుంచి లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎస్ చేశారు. పిజి చేసేటప్పుడు 'టెక్స్ టైల్ పరిశ్రమలు జనపనార వినియోగం' అనే అంశంపై ప్రాజెక్ట్ చేయబడింది. అప్పుడు వస్త్రాల తయారీవల్ల కలిగే పర్యావరణ కాలుష్యం గురించి తెలుసుకున్నారట. దుస్తుల ఉత్పత్తికి నీటి వాడకం ఎక్కువ. 3 జతల జీన్స్‌ని ఉత్పత్తి చేయడానికి కనీసం 10,000 లీటర్లకు పైగా నీళ్లు కావాలి. ఇది ఒక వ్యక్తి మూడేళ్లపాటు జీవించడానికి అవసరమైన మొత్తమని ఓ అంచనా. ఇక్క నూలుకి ముడిసరకైన పత్తి సాగులోనూ విచ్చలవిడిగా రసాయన ఎరువులు, మందులూ వాడు తున్నారు. దీంతో నీరు, నేల.. కలుషితమవు తున్నాయి. ఇదే నన్ను సహజంగా నూలు తీసే మార్గాలపై దృష్టి పెట్టేలా చేసింది' అంటారు శిఖ.

**రైతులకు ఆదాయం:** 2021లో అహ్మదాబాద్ కేంద్రంగా టిటైల్ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సహజంగా నూలుని తీయగలిగే మార్గాలపై పరిశోధన ప్రారంభించారు. అప్పుడే, పంట వ్యర్థాలతో పర్యావరణం కలుషితమవుతోందన్న అంశం ఆమె దృష్టికి వచ్చింది. ఈ రెండింటికీ కలిపి ఒకే పరిష్కారం ఆలోచించగలిగితే అనుకున్నారు. ఆ ప్రయోగం ఫలించింది. పండ్లు, నూనె గింజలు, ఔషధ పంటల వ్యర్థాలను నేచురల్ ఫైబర్స్ మార్చాలను కున్నారు. ఇందు కోసం పది లక్షల రూపా యల పెట్టుబడితో 'అల్ట్యూట్' సంస్థను ఆరం భించారు. సాగు వ్యర్థాలను సేకరించినందుకు రైతులకు డబ్బులు చెల్లించడం ద్వారా వారికి ఆదాయాన్నీ అందిస్తున్నారు.

**దేశవిదేశీ బ్రాండ్లనూ....** మొదట్లో శిఖ ఆలోచనను కాలేజీ ప్రాజెక్టుగా లెక్కేసేవారు. ఇప్పుడది పారిశ్రామిక సంస్థగా రూపాంతరం చెందడం చూసి ఆశ్చర్యపోతున్నారట. ప్రస్తుతం ఏటా 40 లక్షల వస్త్రాలకు (షర్టులు, టీషర్టులు) అవసరమైన ఫైబర్‌ని తయారుచేస్తోంది సంస్థ, వీటి విలువ 30 కోట్ల రూపాయల పైమాటే ప్రస్తుతం ప్రపంచ స్థాయి బ్రాండ్ హౌస్‌లతో కలిసి పనిచేస్తోంది సంస్థ. యాంటీ బాక్టీరియల్, యాంటీ యూవీ లక్షణాలతో, చెమటను పీల్చుకునేలాతయారు చేసిన ఈ దుస్తులు తక్కువ కాలంలోనే ఆదరణ పొందాయి.

**ప్రపంచ దేశాలకు ఎగుమతి...** ఈ పర్యావరణహిత ఫ్యాబ్రిక్‌ని 'అల్ట్రాంగ్' అనే బ్రాండ్ నేమ్తో మార్కెట్లోకి తెచ్చారు. ఈ వస్త్రాల్ని మన దేశంతో పాటు ఐరోపా, అమెరికా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంస్థకు ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలెన్నో ఖాతాదారులుగా ఉన్నాయి. అంతేకాదు. ఈ ప్రక్రియలో విడుదలైన బై ప్రాడక్ట్స్‌ను సస్టైనబుల్ పేపర్, ప్యాకేజింగ్ మెటీరియల్గా వినియోగిస్తూ జీరోవేస్ట్ కంపెనీగానూ పేరు తెచ్చుకుంది. శిఖ సస్టైనబుల్ పెన్యూర్గా నీతి ఆయోగ్ నుంచి 'ఉమెన్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా' అవార్డు, అటల్ ఇన్నోవేషన్ మెడల్ అందుకున్నారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రశంసలను పొందారు.

# కుంగిపోతున్న 'శాండ్‌విచ్ కేరర్లు'

వీళ్లెవరు?! అనుకుంటున్నారా... కుటుంబ బాధ్యతలు, పనుల్లో పడి తమ గురించి పట్టించుకోకుండా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టుకుంటున్నవాళ్లే. ఉద్యోగం చేసినా, గృహిణిగా ఉన్నా సరే వాళ్లపై ఉండే పనులభారం ఎక్కువే కదా! ఇక ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నప్పుడు మనకంటూ దొరికే సమయం కూడా తగ్గిపోతుంది. దానికితోడు మనపై ఆధారపడిన వృద్ధులు ఉంటే మరింత భారమవుతుంది. ఇలా అటు పిల్లల్నీ ఇటు వృద్ధుల్నీ ఒకే సమయంలో సంరక్షణ చేసే వాళ్ల కాలంలో అనేక శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని యూనివర్సిటీ కాలేజ్ డన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలాంటివారిని 'శాండ్విచ్ కేరర్లు' అంటున్నారు. నిపుణులు. అంటే పిల్లలూ, పెద్దలూ ఇద్దరి బాధ్యతల నడుమ వీళ్లు శాండ్విచ్లా వెలిగిపోతారన్నమాట. ఈ పరిస్థితిని తల్లిదండ్రులిద్దరూ ఎదుర్కొంటున్నా... మహిళలు మరింత ఎక్కువగా ప్రభావితమవుతున్నారట.

ఈ పరిశోధన కోసం వాళ్లు 4వేల మందిని ఎంపిక చేసుకున్నారు. అందులో సగం మంది శాండ్విచ్ కేరర్లు, మరో సగంమంది నాన్ శాండ్విచ్ కేరర్లు. తొమ్మిదేళ్లకాలంలో ఈ రెండు గ్రూపుల్లో ఉన్నవారి శారీరక, మానసిక



ఆరోగ్యాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయో తెలుసుకున్నారు. ముఖ్యంగా శాండ్విచ్ కేరర్ అవ్వక ముందు, అయ్యాక వచ్చిన మార్పులను స్టాటిస్టికల్ మోడల్ ద్వారా కనుగొన్నారు. శాండ్విచ్ కేరర్లు కానివారితో ప్రస్తుత వీళ్ల మానసిక ఆరోగ్యం ఎక్కువగా క్షీ ణించిందట. కుంగుబాటు, ఆందోళన, బరువు పెరగడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొన్నారట. 30 49 మధ్య వయసున్న వాళ్లు ఎక్కువగా దీని బారిన పడ్డారట. అంతేకాదు, అప్పుడు వచ్చిన మానసిక సమస్యలు ఏళ్లపాటు కొనసాగాయి. మరీ ముఖ్యంగా రోజుకి 20గంటల పాటు ఈ సంరక్షణ బాధ్యతల్లోనే ఉండేవారు మరింతగా కుంగిపోతున్నారట. అందుకే, ఇలాంటి వారిని గుర్తించి కుటుంబ సభ్యులు, సమాజమూ సహకరించాలని, వర్క్ ప్లేస్ ఫ్లెక్సిబిలిటీ, అవసరమైన సాయం అందించాలని, బాధితులు కూడా తమ ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మరి మీరూ శాండ్విచ్ కేరర్లేనా?

# రాగి పాత్రల్ని మెరిపిస్తాయివి !

రాగి పాత్రలు మనందరి ఇళ్లలో ఉండేవే! పూజగదిలో వెండి తర్వాత స్థానం రాగిదే.. ఈ కాలంలో కాపర్ కోటింగ్ ఉన్న పాత్రలో కొలువుదీరాయి. అయితే వాటిని శుభ్రం చేయడం కాస్త కష్టమైన పనే. కానీ వంటింట్లో దొరికే కొన్ని పదార్థాలతో సులభంగా మెరిపించచ్చంటున్నారు నిపుణులు.






**ఉప్పు, వెనిగర్:** ఉప్పు, వెనిగర్ మిశ్రమాన్ని రాగి పాత్రల మీద అప్లై నెమ్మదిగా రుద్దాలి. ఆపై కుళాయి నీటితో కడిగి మెత్తని గుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఉప్పు, వెనిగర్ తో మరో విధంగా రాగి పాత్రల్ని శుభ్రం చేయాలి. ఒక పెద్ద గిన్నెలో నీళ్లు తీసుకొని, అందులో టేబుల్ స్పూన్ ఉప్పు, ఒక కప్పు వెనిగర్ వేసి బాగా కలపాలి. అవి కనిగిపోయాక అందులో రాగి పాత్రల్ని వేసి, ఈ గిన్నెను స్టౌ మీద పెట్టాలి. నీళ్లు మరిగే వరకు అలాగే ఉంచాలి. ఈ సమయంలో వాటి మురికి క్రమంగా వదలడం గమనించవచ్చు. ఆ తర్వాత సబ్బుతో మరోసారి రుద్ది.. కడిగేస్తే పాత్రలు తళతళ మెరిసిపోతాయి.

**నిమ్మకాయతో...** నిమ్మకాయతో రాగి పాత్రల్ని సులభంగా శుభ్రం చేసేయచ్చు. నిమ్మకాయను సాగానికి కట్ చేసి, ఒక ముక్కతో రాగి వస్తువులపై రుద్దాలి. లేదంటే నిమ్మ చెక్కకు ఉప్పు అది కూడా పాత్రల్ని రుద్దచ్చు. ఫలితంగా అవి శుభ్రపడతాయి. అంతే కాదు.. నిమ్మరసాన్ని గిన్నెలో పిండి.. అందులో ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమంలో ఒక మెత్తని గుడ్డని ముంచి దానితో రాగి పాత్రల్ని క్లీన్ చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఈ రాగి పాత్రలపై గీతలు పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.




**కెచప్ కూడా!** కెచప్ కూడా రాగి పాత్రల్ని శుభ్రం చేయచ్చు. వాటిపై పడిన కఠినమైన మొండి మరకల్ని సైతం ఇది తొలగి స్తుంది. నమూనా కెచప్ని ఓ పొరల రాగి పాత్రలపై పూయాలి. పది నిమిషాలయ్యాక మెత్తటి గుడ్డతో బాగా రుద్దాలి. ఆపై పాత్రల్ని వేడి నీటితో కడిగి.. పొడిగుడ్డతో తుడిచేస్తే అవి తళతళ లాడతాయి.

# చుండ్రుతో చిక్కులా?

ఏ కాల మైనా ఇబ్బంది పెట్టే సమస్య ఏదంటే చుండ్రే గుర్తొస్తుంది. దీనికి కాలుష్యం, చలి, పదార్థాల్లో రసాయనాలు... ఇలా కారణాలు. షాంపూలతో ప్రయోజనం లేదా... సహజమైనవి చూడండి.

చలివేళ తలస్నానం చేయాలి అనిపించదు కానీ... వారానికి రెండుసార్లయినా తప్పక చేయాల్సిందే. లేదంటే మాడు మీద దుమ్ము పేరుకునిపోయి ఇన్ఫెక్షన్‌కి దారి తీస్తుంది. కాబట్టి... వేపాకు, కలబంద, మెంతులను ఒక గ్లాసు నీటిలో పదినిమిషాలు మరిగించి, నీటిని వడకట్టండి. ఆపై ఆ నీటిలో షాంపూ కలిపి తలస్నానం చేయాలి. జుట్టు మెత్తగా కురుల వరకు పట్టిస్తే సరి. లేదంటే తలస్నానం పూర్తయ్యాక మగ్గులో కప్పుచొప్పున నీళ్లు, యాపిల్ సిడార్ వినెగర్ తీసుకుని ఆ మిశ్రమాన్ని తలపై పోసుకోవాలి. అయిదు నిమిషాలు మృదువుగా మర్దన చేసి, గోరువెచ్చని నీటితో కడిగేసినా మారుతుంది, చుండ్రు బెడద తప్పుతుంది.

తలకు నూనె పెట్టి, ఆపై తలస్నానం చేస్తే... కురులకు వచ్చే మెరుపే వేరు. కానీ చుండ్రు ఉన్నప్పుడు నూనె పెడితే సమస్య పెద్దది అవుతుందని భయం. అలాంటప్పుడు పావుకప్పు కొబ్బరినూనెకు అరచెంచా టీట్రీ ఆయిల్ కలిపి తలకు పట్టించండి. అరగంటయ్యాక తలస్నానం చేస్తే సరి. కురులకు పోషణ అందుతుంది, టీట్రీఆయిల్‌లోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెడ తాయి. ఇదే కాదు... లావెండర్, రోజెమెరీ, పెప్పర్మెంట్ నూనెలను ప్రయత్నించినా కోరుకున్న ఫలితం దక్కుతుంది. పైగా ఇవి మనసునీ తేలికపరు స్తాయి. కలబంద గుజ్జులోనూ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలెక్కువే ఇవి మాడు ఆరోగ్యాన్ని సంరక్షి స్తాయి. తల స్నానానికి అరగంట ముందు కలబంద గుజ్జును మాడు నుంచి



చుండ్రు బాధ తగ్గుతుంది. పోషకాహారం తీసుకోకపోవడం, సరిగా నీళ్లు తాగకపోవడం, ఒత్తిడి కూడా చుండ్రు సమస్యను పెంచేవే కాబట్టి, వీటిపైనా దృష్టి పెట్టాలి.

# తెలుసుకుందాం..



మన చేతివేళ్లలో కుడిచేయి మధ్య వేలి గోరు వేగంగా పెరుగుతుందట. అదే ఎడమచేయి వాటం ఉన్నవారి కైతే ఎడమచేతి మధ్యవేలు వేగంగా పెరుగుతుందట. మనం ఆ చేయిని ఎక్కువగా ఉపయోగించడమే అందుకు కారణం.

# బరువు తగ్గించే చపాతీలు !

**బరువు తగ్గడానికి ఆహార నియమాలు పాటించడం, వ్యాయామాలు చేయడం కామన్.** ఈ ఎవరైనా రోజూ చపాతీ తింటారు. మరి, సాధారణంగా చపాతీ అంటే గోధుమ పిండితో చేసుకునే వారే ఎక్కువ. కానీ ఇదొక్కటే కాదు.. వివిధ రకాల ధాన్యాలతో చేసిన పిండి కూడా అధిక బరువును తగ్గించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇలా ఒక్కోసారి ఒక్కో రకమైన పిండితో చపాతీ చేసుకోవడం లేదంటే ఇతర వంట కాలు ప్రయత్నించడం వల్ల విభిన్న రుచుల్ని ఆస్వాదించొచ్చు. అలాగే వాటిలోని పోషకాలూ శరీరానికి అందుతాయి.. మరల బరువు తగ్గాలన్న లక్ష్యాన్నీ చేరుకోవచ్చు:





**ఓట్స్ పిండి :** బరువు తగ్గాలంటే వారి డైట్‌లో ఇది తప్పకుండా ఉంటుంది. అయితే చాలామంది ఓట్స్‌ను పాలలో ఉడికించి తీసుకోవడం, ఓట్స్‌తో ఉప్మా, దోసె. చూస్తుంటాం. వీటితో పాటు ఓట్స్ పిండితో మెత్తని, రుచికరమైన చపాతీలు కూడా తయారుచేసుకోవచ్చు. ఇంట్లో ఉన్న ఓట్స్ని మెత్తగా గ్రైండ్ చేసుకోవచ్చు లేదంటే మార్కెట్లో దొరికే ఓట్స్ పిండిని ఎంచుకోవచ్చు. ఓట్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి.. పైగా ఇది గ్లూటెన్ రహిత పదార్థం.. ఇందులోని పోషకాలు చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడంతో పాటు గుండెను మెరుగుపరుస్తాయి. అలాగే శరీరంలో కొవ్వుల్ని కరిగించి బరువు తగ్గడంలోనూ ఓట్స్ సహకరిస్తాయని పలు అధ్యయనాల్లో తేలిది.

**సజ్జ పిండి..** ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఐరన్, సోడియం..వంటి పోషకాలు పుష్కలంగా లభించే సజ్జలు బరువు తగ్గాలంటే వారికి చక్కటి ఆహారం. ఇక వీటిలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచుతుంది.



రక్తంలో కొవ్వును కరిగించ డంతో పాటుగా చక్కెర శరీరంలో స్థాయుల్ని అదుపులో ఉంచితే ఈ చిరుధాన్యాలు మధుమేహానికి మంచివంటున్నారు నిపుణులు. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పునూ ఇవి దూరం చేస్తాయి. కాబట్టి సజ్జ పిండితోనూ రోటీ తయారు చేసుకొని.. కాయగూరలు/ పప్పుతో తీసుకోవచ్చు. అయితే పూర్తిగా సజ్జ పిండి ఉపయోగించి తయారుచేసిన రోటీలు గోధుమపిండి చపాతీతో పోల్చితే కాస్త గట్టిగా, మందంగా వస్తాయి. ఇలా ఇష్టపడని వారు గోధుమ పిండి, సజ్జ పిండి సమపాళ్లలో కలుపుకొని కూడా చపాతీలు తయారుచేసుకోవచ్చు.

**జొన్న పిండి..** జొన్న రొట్టె మనకు తెలిసిన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే జొన్నల్లో క్యాలరీలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇందులోని విటమిన్ 'బి' కణజాల వృద్ధికి తోడ్పడుతుంది. ఇక ప్రొటీన్లు, క్యాల్షియం, కాపర్, జింక్, పొటాషియం.. వంటి పోషకాలు అధికంగా ఉండే జొన్నలు.. రక్తంలో చక్కెర స్థాయుల్నీ అదుపు చేస్తాయం టున్నారు నిపుణులు. అందుకే బరువు తగ్గాలనుకునే వారు, మధుమేహులు జొన్న పిండితో చేసిన రొట్టెను రోజూ ఒక పూట తీసుకోవాలంటున్నారు. రొట్టెల్ని ఎక్కువగా తినే మరాఠీయులు.. గోధుమ రొట్టెల కంటే జొన్న పిండితో, చేసిన రొట్టెలకే ప్రాధాన్యమిస్తారట!

# జ్ఞానభక్తి, ప్రేమభక్తి

**ముగ్గురు స్నేహితులు అడవి లో నడుస్తున్నారు.** హఠాత్తుగా పెద్దపులి ఎదురు పడింది. మొదటి వ్యక్తి భయపడి పోతూ 'మిత్రులారా? మనకు కాలం తీరిపోయింది. ఇక బతికి బట్టకట్టటం అసాధ్యం' అని నీరుగారి పోయాడు. రెండో వ్యక్తి భయపడాల్సిన పనిలేదు, భగవంతుడున్నాడు. ఆయన్ని ప్రార్థిస్తే తప్పకుండా మనల్ని రక్షిస్తాడు అని భరోసా ఇచ్చాడు. మూడో వ్యక్తి జోక్యం చేసుకుని ఇంత చిన్న విషయానికి భగవంతుణ్ణి ఎందుకు ఇబ్బంది పెట్టాలి? ఇదిగో ఈ చెట్టునెక్కి ప్రాణాలు కాపాడు కుందాం! అన్నాడు. గృహస్థభక్తులకు ఈ కథను చెప్పిన రామకృష్ణ పరమహంస కాలం తీరిపోయింది. అని ప్రాణాలపై ఆశలు వదులుకున్న వ్యక్తి నాస్తికుడు. అతడికి భగవంతుడి ఉనికే తెలియదు. ప్రార్థించి రక్షణ కోరదామన్న వ్యక్తి జ్ఞానభక్తి భగవంతుడు ఉన్నాడని, సర్వవ్యాపి అయిన ఆయనే మనల్ని కాపాడతాడని తెలిసినవాడతను. పరమాత్మను ప్రేమిస్తూ, తనను రక్షిస్తాడన్న నమ్మకం ఉన్నప్పటికీ, ఆయన్ను కష్టపెట్టకూడదన్న భావనతో స్వప్రయత్నానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేవాడిది ప్రేమభక్తి అంటూ వివరించారు. సాధారణ భక్తుల్లో చాలామంది జ్ఞానభక్తుల విభాగంలోకి, బృందావన గోపికల వంటివారు ప్రేమభక్తుల వర్గంలోకి వస్తారని ప్రవచించారు. జ్ఞాన భక్తులు పరమాత్మ రాజ ప్రాసాదం వరకు వెళ్లగలరు. కానీ ప్రేమభక్తి ఉన్నవాళ్లు ఆయన అంతఃపురంలోకి కూడా ప్రవేశించగలరని పరమహంస స్పష్టం చేశారు.



ఆధ్యాత్మికం

# హాల్వాసన్

**కావలసినవి.** చిక్కటిపాలు అరలీటరు, పంచదార అరకప్పు, గోధుమ రవ్వ, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున, గోండ్ (ఇడిబుల్‌గం) రెండు టీస్పూన్లు, మీగడ టీస్పూన్, యాలకుల పొడి పావు టీస్పూన్, జాజికాయ పొడి చిటికెడు, బాదం తురుము రెండు టేబుల్ స్పూన్లు,

**తయారీ:** వెడల్పు గిన్నెలో పాలుపోసి తక్కువ మంట మీద మరిగించాలి. మరో పాత్రలో నెయ్యి వేడిచేసి.. గోండ్ వేయించి దాన్ని పాలల్లో కలపాలి. అదే కడాయిలోని మిగిలిన నెయ్యిలో గోధుమరవ్వను వేయించి పాలల్లో కలపాలి. తర్వాత మీగడ జతచేయాలి. కడాయిలో పంచదార వేడి చేసి పాకం వచ్చిన తర్వాత పాలల్లో వేసి.. ఉండలు కట్టకుండా కలపాలి. ఇప్పుడు యాలకులు, జాజికాయ పొడులను జతచేసి.. మిశ్ర మం గట్టిపడే వరకూ గరిటెతో తిప్పు తుండాలి. చివరగా బాదం తురుము వేసి నెయ్యి రాసిన ప్లేటు లోకి మిశ్ర మాన్ని తీసుకోవాలి. అర చేతులకు నెయ్యి రాసుకుని ఉండి మధ్యలో చిన్న గుంట పడేలా ఉంది. బాదం పలుకులు వేసుకుంటే హాల్వాసన్ సిద్ధం. పండగలు, విందు భోజ నాల్లో ఈ స్వీటును ఎంతో ఇష్టంగా అరగిస్తారట గుజరాతీయులు.



# కొత్తిమీర తిందాం..

**కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు.** ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎందులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికీ మంచిదే. కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని 'ఎ' విటమిన్ కళ్లకు మేలుచేస్తే, 'సి'విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. 'ఇ' విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఓస్టియో పొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది, ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్ల జబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు, కాలేయానికి, ఊపిరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరపును రానివ్వదు. క్యాన్సర్‌ని సైతం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తిందాం, ఆరోగ్యంగా ఉందాం.

అండర్ -19 వరల్డ్ కప్

# అజేయంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా




**ఢిల్లీ:** మహిళల అండర్-19, టి20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అజేయంగా లీగ్ దశను ముగించాయి. గ్రూప్ డిలో భాగంగా కౌలాలంపూర్‌లో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 83 పరుగుల తేడాతో నేపాల్ జట్టుపై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. బ్రయ్ (34 బంతుల్లో 45 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్సులు), లారోసా (31), హస్రత్ గిల్ (30) రాణించారు. అనంతరం ఛేదనలో నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 56 పరుగులకే పరిమితమైంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన ఆస్ట్రేలియా 6 పాయింట్లతో గ్రూప్ డిలో టాపర్‌గా నిలిచింది. గ్రూప్ సిలో భాగంగా నైజీరియాతో జరిగిన మరో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 41 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆడిన అన్నీ మ్యాచ్‌లోనూ గెలిచిన దక్షిణాఫ్రికా జట్టు 6 పాయింట్లతో గ్రూప్ సిలో టాపర్‌గా నిలిచింది. అదే రోజు జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ జట్టు 17 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పైన, ఇంగ్లండ్ 8 వికెట్ల తేడా తో అమెరికా జట్టుపైన, న్యూజిలాండ్ జట్టు 67 పరుగుల తేడాతో సమోవాపై, ఐర్లాండ్ డక్వర్త్ లూయిస్ పద్ధతిలో 13 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై గెలిచాయి.

# సూపర్ సిక్స్‌లోకి భారత్

## 60 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తు

**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ ఏలో భాగంగా శ్రీలంకతో గురువారం జరిగిన చివరి గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో భారత్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏ టాపర్‌గా నిలిచి సూపర్ సిక్సుకు అర్హత సాధించింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 118పరుగులు చేసింది. ఓపెనర్ గొంగడి త్రిష (44 బంతుల్లో 49; 5 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గౌరవప్రదప్రమైన స్కోర్ సాధించేలా చేసింది. త్రిషతో పాటు భారత్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ నికీ ప్రసాద్(11), మిథిలా వినోద్(16), వీజేజోషిత(14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.జి కమలిని5, సినికఛత్రే 0,భవిక అహిరే 7,ఆయుషి శుక్లా 5, పరునిక సిసోడియా ఒక్క పరుగు చేసి ఔటయ్యారు. షబ్నమ్ షకీల్ (2), వైష్ణవి శర్మ (1) అజేయంగా నిలిచారు. లంక బౌలర్లలో ప్రముది మెత్సర, లిమాంస తిలకరత్న, అసెని తలగుణే తలో 2 వికెట్లు పడగొట్టగా, రష్మిక సేవండి, చమోది ప్రభో ప్రద, కెప్టెన్ మనుడి ననయక్కార తలో వికెట్ దక్కించుకున్నారు. 119 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. వైష్ణవి శర్మ (4-1-3-1), షబ్నమ్ షకీల్ (4-1-9-2), పరునిక సిసోడియ (4-0-7-2), విజే జోషిత (3-0-17-2), అయుషి శుక్లా (4-0-13-1) ధాటికి శ్రీలంక నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి కేవలం 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. వైష్ణవి శర్మ సంధించిన బంతులను ఎదుర్కోలేక లంక బ్యాటర్లు నానా అవస్థలు పడ్డారు. లంక ఇన్నింగ్స్‌లో ఒకే ఒక్కరు (రష్మిక (15)) రెండంకెల స్కోర్ చేశారు. మిగతా 10 మంది ఆటగాళ్లు సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. కాగా, ఈ టోర్నీలో భారత్, వెస్టిండీస్, మలేసియా, శ్రీలంక జట్లపై ఘన విజయాలు సాధించి సూపర్-6లోకి ప్రవేశించింది. గ్రూప్ ఏలో భారత్, శ్రీలంక, వెస్టిండీస్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మిగతా గ్రూప్‌ల విషయానికొస్తే, గ్రూప్ బిలో ఇంగ్లండ్, యూఎస్‌ఏ, ఐర్లాండ్. గ్రూప్ సిలో సౌతాఫ్రికా, నైజీరియా, న్యూజిలాండ్.. గ్రూప్ డిలో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.




# డోపింగ్ టెస్ట్‌లో భారత్ స్టార్లు

## బుమ్రా, సూర్య, సంజు మరో 8 మంది

## మహిళల్లో షఫాలీ, దీప్తి, రేణుక

**ఢిల్లీ:** జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా)లో కొత్తగా 14 మంది క్రికెటర్ల పేర్లు చేర్చారు. భారత్ పురుషుల క్రికెట్ టీమ్ నుండి 11 మంది మహిళల జట్టు నుండి ప్లేయర్లు ఉన్నారు. డోపింగ్ పరీక్షలు (మత్తు పదార్థాలు తీసుకోసం) నిర్వహించేందుకు వీలుగా తయారు చేసిన రిజిస్టర్ టెస్టింగ్ పూల్ (ఆర్‌టీపీ)-2025 జాబితాలో వీరిని కొత్తగా చేర్చారు. భారత్ టీ20 కెప్టెన్




సూర్యకుమార్‌యాదవ్, టాప్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు, మరో 9 మందిలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్టు క్రికెటర్లు శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, అర్షదీప్ సింగ్, సంజు శాంసన్, తిలక్ వర్మ పేరు కూడా డోపింగ్ జాబితాలో చేరాయి. అలాగే భారత్ మహిళా క్రికెట్ జట్టుకు సంబంధించి ముగ్గురు క్రికెటర్లలో షఫాలీవర్మ, దీప్తిశర్మ, రేణుకాసింగ్ పేర్లను కూడా డోపింగ్ టెస్టు జాబితాలో చేర్చారు. డోపింగ్ నిరోధక పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా వీరిని అందుబాటులో ఉండాలని ఆదేశించింది. అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ నిబంధనల ప్రకారం ఈ ఏడాదిలో ఏ సమయంలో నైనా వీరి శాంపిల్సును అధికారులు సేకరిస్తారు. ఇందుకు అనుగుణంగా డోపింగ్ పరీక్షలకు అందుబాటులో వీరు ఉండాల్సి ఉంటుంది. కాగా డోపింగ్ పరీక్షలకు హాజరు కాకపోతే దానికి సదరు ఆటగాడే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏడాది కాలంలో ఏదైనా కారణంతో మూడు సార్లు డోపింగ్ పరీక్షలకు హాజు కాకుండా ఉన్నట్లయితే డోపింగ్ నిబంధనల ఉల్లంఘన కింద జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వారిపై చర్యలు తీసుకుంటుంది. కాగా 2019 నుంచే నాడా పరిధిలోకిక్రికెటర్లు రాగా.. ఓవరాల్గా అన్ని క్రీడాంశాల్లో కలిపిప్రస్తు ప్రస్తుతం 227 మందిభారత ప్లేయర్లు ఈ జాబితాలో ఉన్నారు. తాము ఎప్పుడు, ఎక్కడ ఉంటామో చెబుతూ అధికారుల కోసం ఆటగాళ్ల అందుబాటులో ఉండాలి. తమ చిరునామా, ప్రాక్టీస్, ప్రయా ప్రణాలు, మ్యాచ్‌ల షెడ్యూల్ వంటి వివరాలు కూడా వారు అందజేయాల్సి ఉంటుంది.



# వారి పైనే ఆశలు

## ఐపిఎల్ తొలి ట్రోఫీ గెలవడమే లక్ష్యం

## వ్యూహాత్మకంగా రాయల్ ఛాలెంజర్ బెంగళూరు

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. ఈ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ట్రోఫీ గెలిచే అవకాశం పై ఆశలు పెట్టుకుంది. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రాణించిన రాయల్ ఛాలెంజర్స్ ఆటగాళ్లు ఈ సీజన్‌లో తమ ఫామ్‌తో ప్రత్యేకంగా నిలిచారు. మిగతా జట్లపై పైచేయి సాధించడంలో కీలక పాత్ర పోషించగల ముగ్గురు ఆటగాళ్లపై బెంగుళూరు ఫ్రాంచైజీ దృష్టి సారించింది. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రజత్ పాటిదార్, కృనాల్ పాండ్యా, దేవదత్ పడిక్కల్ అద్భుత ప్రదర్శన చేశారు. పాటిదార్ తన స్థిరత్వంతో, కృనాల్ తన ఆల్‌రౌండ్ ప్రతిభతో, పడిక్కల్ తన స్ట్రాంగ్ ఆరంభాలతో ఆకట్టుకున్నారు. దీంతో ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ ఐపీఎల్ 2025లో ఈ ముగ్గురు ఆటగాళ్ల ప్రదర్శనతో తమ జట్టు విజయాలపై ఆశలు పెట్టుకుంది. గత ఐపీఎల్ సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున నిలకడగా రాణించిన రజత్ పాటిదార్, ఈ సారి విజయ్ హజారే ట్రోఫీలో మరో అద్భుత ప్రదర్శన చేశాడు. మధ్యప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, 6 ఇన్నింగ్స్‌లలో 56.50 సగటుతో 226 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఇందులో 132 పరుగుల అద్భుత ఇన్నింగ్స్, అతని స్థిరత్వం, దూకుడును రుజువు చేసింది. ఇక బరోడాకు ప్రాతినిధ్యం వహించిన కృనాల్ పాండ్యా, బ్యాట్‌తో పాటు, బాల్‌తో కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. 7 ఇన్నింగ్స్‌లలో 256 పరుగులు సాధించి, రెండు అర్ధశతకాలు నమోదు చేశాడు. బౌలింగ్‌లో 11 వికెట్లు తీసి తన ఆల్‌రౌండ్ ప్రతిభను చూపించాడు. రాయల్ ఛాలెంజర్స్‌లో కృనాల్ పాత్ర కీలకంగా ఉంటుంది. ఇక ఎడమచేతి ఓపెనర్ దేవదత్ పడిక్కల్ విజయ్ హజారే ట్రోఫీలో మంచి ప్రదర్శన చేశాడు. 3 ఇన్నింగ్స్‌లలో 196 పరుగులు సాధించి, ఒక శతకం, ఒక అర్ధశతకం నమోదు చేసుకున్నాడు. 84.55 స్ట్రైక్ రేట్, 65.33 సగటు అతని స్థిరత్వాన్ని చూపించాయి. ఆరంభంలో పటిష్ట భాగస్వామ్యాలు అందించడంలో పడిక్కల్ కీలకంగా ఉంటాడు. పాటిదార్ స్థిరత్వం, కృనాల్ ఆల్‌రౌండ్ ప్రతిభ, పడిక్కల్ స్థిరమైన ఆరంభాలు జట్టుకు విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించనుండటంతో ఈ సీజన్‌లో వీరి ప్రదర్శన ఐపీఎల్ ట్రోఫీగెలవడానికి ముఖ్యమైన పాత్రగా నిలుస్తుందని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ భావిస్తోంది.

## ఆరంభంలోనే ఓటమిపాలైన

# సింధు, ఆకర్షి, అనుపమ

**ఢిల్లీ:** ఇండోనేసియా మాస్టర్స్-500 టోర్నీలో భారత్ మహిళా స్టార్‌లు తీవ్ర నిరాశ పరిచారు. పివి సింధు, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత శ్రీ, తాన్యా హేమంత్‌లు ఆరంభంలోనే ఓటమి పాలయ్యారు. ఈ ఏడాది బరిలోకి దిగిన రెండో టోర్నమెంట్‌లోనూ భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించిన సింధు ఇండోనేసియా మాస్టర్స్-500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టింది. జకార్తాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 32వ ర్యాంకర్ వియత్నాంకు చెందిన థుయి లిన్ నుయెన్ 22-20, 21-12తో సింధుపై సంచలన విజయం సాధించింది. చేజేతులా తొలి గేమ్‌ను చేజార్చుకున్న సింధు రెండో గేమ్‌లోనూ తడబడింది. ఆరంభంలోనే 1-6తో వెనుకబడిన సింధు, ఆ తర్వాత కోలుకో లేకపోయింది. ఇక మహిళల సింగిల్స్‌లో పోటీపడ్డ ఇతర భారత క్రీడాకారిణులు ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత శ్రీ, తాన్యా హేమంత్ కూడా తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. ఆకర్షి 10-21, 13-21తో ప్రపంచ మాజీ ఛాంపియన్ జపాన్‌కు చెందిన నోజోమి ఒకుహారా చేతిలోను, అనుపమ 12-21, 5-21తో పారిస్



ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఇండోనేసియాకు చెందిన గ్రెగోరియా మరిస్కా టున్ జుంగ్ చేతిలో, తాన్యా 14-21, 11-21తో ప్రపంచ మాజీ చాంపియన్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ చేతిలో, రక్షిత శ్రీ 17-21, 19-21తో జపాన్‌కు చెందిన టొమోక మియకాజి చేతిలో పరాజయం పాలయ్యారు. కాగా మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప (భారత్) ద్వయం 21-6, 21- 14తో థాయ్‌లాండ్‌కు చెందిన ఒర్నిచా-సుకిత్త జోడీపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. ఇక మిక్స్డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ జోడీ 9-21, 13-21తో ఇంగ్లండ్‌కు చెందిన గ్రెగొరీ మేర్స్-జెన్నీ మేర్స్ జంట చేతిలో ఓడిపోగా, భారత్‌కు చెందిన ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయం 21-18, 21-14తో ఇండోనేసియాకు చెందిన అద్నాన్ మోలానా-ఇందా చాయసారి జోడీపై గెలిచింది.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 25:** దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆటో, ఐటి కంపెనీల షేర్ల మద్దతుతో రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 76,414.52 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ప్రారంభంలోనే కాస్త ఒత్తిడికి లోనైన సూచి ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. ఐటి, ఆటో రంగ షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగగా, ఇంట్రాడేలో 76,743.54 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 115 పాయింట్లు లాభపడి 76,520.38 పాయింట్ల వద్ద ముగిసిందఇ. నిఫ్టీ 50 పాయింట్ల లాభంతో 23,205.35 పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, జొమాటో, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రాబ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, హిందు స్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# ట్రంప్ వార్నింగ్‌కు బడ్జెట్‌తో నిర్మలమ్మ రియాక్షన్!

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి మీ అందరికి తెలిసిందే. అయితే అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తొలిరోజే తన ప్రసంగంతో ప్రపంచం దృష్టిని తన వైపు తిప్పుకున్నారు. దిగుమతులపై అదనపు సుంకాలు, పనామా కెనాల్ పునరుద్ధరణ, అక్రమ వలస దారుల బహిష్కరణపై ఆయన తన ప్రసంగంతో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ముఖ్యంగా విదేశాలు పన్నులు వేస్తే వాటిపై కూడా పన్ను వేస్తామంటూ, డాలర్ వినియోగాన్ని తగ్గించే బాటలో పయనించే ఏ దేశంతోనైనా అమెరికా వాణిజ్య యుద్ధానికి సిద్ధమనే ధీమాను వ్యక్తం చేశారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ట్రాంప్ చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టించింది. అమెరికాకు భరత్ మంచి మిత్రదేశమే అయినప్పటికీ ట్రంప్ తొలి టర్మ్ నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇప్పుడు పన్నులు విధిస్తే మేం కూడా పన్నులు వేస్తామంటూ భారత్‌ను ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ టారిఫ్ బెదిరింపులను పక్కన పెడితే, భవిష్యత్తులో ఎదురయ్యే



వాణిజ్య సవాళ్లను పరిష్కరించడంలో రాబోయే కేంద్ర బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వం యునైటెడ్ స్టేట్స్‌తో సహా అంతర్జాతీయ భాగస్వాములతో వాణిజ్య ఒప్పందాలను భారత్ తిరిగి చర్చించవచ్చు. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు ఆత్మనిర్భార్ భారత్‌లో మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో సహాయపడతాయి. అయితే అమెరికా సహా చైనాకాకుండా ఇతర మిత్రదేశాలతో భారతదేశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం మన వాణిజ్య పరిధులను విస్తరించడంలో సహాయపడుతుంది. ఇండియాకి చెందిన సట్రా మాట్లాడుతూ, దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యాలకు అనుగుణంగా వాణిజ్య విధానాలను నిర్ధారించడానికి ఇప్పటికే ఉన్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం సమీక్షించవచ్చు. ఈ ఫ్రీ ట్రేడ్ ఒప్పందాల కింద ప్రిఫరెన్షియల్ దిగుమతి సుంకాల హేతుబద్ధీకరణ చౌక దిగుమతుల ప్రవాహాన్ని తగ్గించడానికి ఇంకా దేశీయ పరిశ్రమలకు మద్దతునిస్తుందని ఆయన అన్నారు. విభజన దిశగా సాగుతున్న ప్రపంచంలో అనుకూల మైన బడ్జెట్ విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా ఒకే అభిప్రాయాలు కలిగిన విదేశీ భాగస్వాములతో కలిసి పనిచేయడం భారతదేశానికి సహాయం చేస్తుంది. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, కస్టమ్స్ సుంకాలను సింప్లిఫై చేయడానికి ఇంకా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను విస్తరించడానికి చర్యలు తీసుకోవాలి.


# ఉబెర్, ఓలాకు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 23:** యాప్ ఆధారంగా క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ఉబెర్ సంస్థలపై ఇటీవల ఫిర్యాదులు ఎక్కువ కావడంతో కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ స్పందించింది. ఆ రెండు సంస్థలకు నోటీసులు జారీచేసింది. ఈ తరహా యాప్‌లు ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నాయంటూ ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ఆండ్రాయిడ్, ఐఒఎస్ అనే తేడా మాత్రమే కాకుండా ఫోన్ రేటును బట్టి కూడా ధరల్లో తేడా ఉంటోందని పలువురు వినియోగదారులు సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఉబెర్, ఓలా సంస్థలను వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. మరోవైపు ఒకే సర్వీసుకు ఈరెండు సంస్థలు వేర్వేరుఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపైనా కేంద్ర వినియోగ దారుల రక్షణ సంస్థ చర్యలకు ఉపక్రమించింది. ఒకేసర్వీసుకు రెండు వేర్వేరు ధరలు ఎలా నిర్ణయిస్తున్నారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ధరల్లో వ్యత్యాసం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని సిసిపిఎ పేర్కొంది. ఛార్జీల విషయంలో నిజాయితీ, పారదర్శకత తీసుకొచ్చేందుకు సరైన వివరణతో రావాలని పేర్కొంది.



# విప్రోలో 5వేల కొత్త ఉద్యోగాలు

**ముంబై, జనవరి 23:** ప్రపంచవ్యాప్తంగా టెక్, బ్యాంకింగ్, ఎన్బీఎఫ్సీ కంపెనీలకు ప్రస్తుతం బెస్ట్ డెస్టినేషన్ కింద భారతదేశంలోని హైదరాబాద్ కొనసాగుతోంది. అనేక జీసీసీలు కూడా తమ కెపాసిటీ సెంటర్లను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణను ఉత్తమ ఎంపికల్లో ఒకటిగా ఇప్పటికే కొనసాగిస్తున్నాయి. ఈ సమయంలో భారతీయ టాప్ టెక్ కంపెనీలు కూడా దీనిని లెవరేజ్ చేసుకునేందుకు విస్తరణ బాట పడుతున్నాయి. అవును రెండు రోజుల కింద టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న హెచ్సీఎల్ టెక్నాలజీస్ ప్రతినిధులు దావోస్ వేదికగా హైదరాబాదులో తమ కార్యకలాపాలను రానున్న నెలలో విస్తరించటం ద్వారా కొత్తగా 5000 ఉద్యోగాల కల్పన జరగనుందని ప్రకటించారు. దీనిని మరచిపోకమునుపే తాజాగా విప్రో కూడా శుభవార్త చెప్పింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని టెక్కీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే టాప్5 భారతీయ ఐటీ సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో తన హైదరాబాదు క్యాంపస్ విస్తరించాలనున్నట్లు ప్రకటించింది. దీనిలో భాగంగానే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. కొత్తగా ఏర్పాటు చేసే ఈ సెంటర్ ద్వారా దాదాపు 5000 మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలుస్తోంది. వాస్తవానికి దావోస్ వేదికగా జరుగుతున్న వ్యాపార చర్చల్లో పాల్గొన్న విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో చర్చల తర్వాత దీనిని ప్రకటించారు. దేశీయ ఐటీ కంపెనీలు విస్తరణకు హైదరాబాదును అనుకూలమైన నగరంగా ఎంపిక చేయటంతో సాంకేతిక రంగంలో తెలంగాణ వేగంగా వృద్ధిని సాధించటంతో పాటు స్థానిక యువత కు మెరుగైవ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విప్రో ప్రకటించిన కొత్త సెంటర్ నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావటానికి కనీసం 23 ఏళ్ల సమయం పడుతుందని తెలుస్తోంది. ప్రేమ్‌జీ ప్రకటనపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో విస్తరణపై స్పందిస్తూ కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందని విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ పేర్కొన్నారు.




# ఆపిల్‌కు కేంద్రం హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 23:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్‌కు చుక్కెదురైంది. ఐఫోన్‌లలో ఐఒఎస్ 18ప్లస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లోని లోపాలకు సంబంధించిన ఫిర్యాదులపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సిసిపిఎ) తాజాగా నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి గురువారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఇటీవల తమ ఐఫోన్‌లలో ఐఒఎస్ 18 ప్లస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసిన తర్వాత సమస్యలు వస్తున్నట్లు యూజర్లు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సిసిపిఎ రంగంలోకి దిగింది. వారి ఫిర్యాదుల మేరకు కేంద్ర వినియోగ దారుల రక్షణ సంస్థ ద్వారా నోటీసు లు పంపించామని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. వచ్చిన వినతులు పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ తర్వాత తలెత్తిన సాంకేతిక సమస్యలపై ఆపిల్ వివరణ ఇవ్వనుంది.



# వాణిజ్యం

## ట్రంప్ మద్దతుతో 'స్టార్‌గేట్' ఎఐ ప్రాజెక్ట్..

**వాషింగ్టన్, జనవరి 23:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ ఆధిపత్యం కోసం ముగ్గురు టెక్ దిగ్గజాలను ఏకం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేశారు. ఓపెన్‌ఎఐ, ఒరాకిల్, సాఫ్ట్‌బ్యాంక్‌లతో కూడిన జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్‌అయిన దీనికి స్టార్‌గేట్ అని పేరు పెట్టారు. వైట్‌హౌస్‌లో జరిగిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. అయితే ఈ మెగా ప్రాజెక్టుపై టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐ సీఈఓ ఎలాన్ మస్క్ సందేహం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించే బృందంలో చాట్‌జీపీటీ మేకర్, ఓపెన్‌ఏఐ వ్యవస్థాపకుడు సామ్ ఆల్ట్‌మాన్, ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్, సాఫ్ట్‌బ్యాంక్ సీఈఓ మసయోషి సన్ ఉన్నారు. స్టార్‌గేట్



ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి మూడు సంస్థల సీఈఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, ఇది చరిత్రలో అతిపెద్ద ఏఐ మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో మొత్తం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడిని కలిగి ఉంటుందని తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడతలో 100 బిలియన్ డాలర్లు తక్షణమే కేటాయించబడతాయన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ అమెరికాలో 1,00,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని చెప్పారు. స్టార్‌గేట్‌పై మస్క్ విమర్శ డొనాల్డ్‌ట్రంప్ అతిపెద్దమద్దతుదారులలో ఒకరైన ఎలాన్ మస్క్ ఈ భాగస్వామ్యానికి దూరంగా ఉన్నారు. ఇటీవల ఓపెన్‌ఏఐ, దాని నాయకత్వంపై విమర్శలు చేసిన మస్క్, స్టార్‌గేట్ సాధ్యాసాధ్యాలపై సందేహాన్ని వ్యక్తం చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో మస్క్ ఓపెన్‌ఏఐ ప్రకటనపై స్పందించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.